
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 310, పేజీలు : 10+4 వెల : 6.50

ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ 5లో
ప్రధాని విదేశపర్యటనల ఖర్చు రూ. 239 కోట్లు 7లో

# ఎర్రకోటపై గులాబి జెండా!

## ఆవిష్కరిస్తామన్న సిఎం కెసిఆర్

**అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో ముందుకు.. బిఆర్ఎస్ పతాకావిష్కరణ**

**కర్ణాటకతోనే జాతీయ రాజకీయ ప్రస్థానం**

**అతిథులుగా హాజరైన కుమారస్వామి, ప్రకాశ్‌రాజ్**

### తెలంగాణ భవన్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్9:** దేశ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఏర్పాటైంది. తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పేరు భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్పు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావానికి సంబంధించి ఈసీ పంపిన లేఖపై కెసిఆర్ సంతకం చేశారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో తొలుత కెసిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఈసీ పంపిన లేఖకు అంగీకారం మధ్యాహ్నం ఒంటి గంట 20 నిమిషాల దివ్య ముహూర్త సమయంలో పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సంతకం చేశారు. దీంతో భారత్ రాష్ట్ర సమితి అమల్లోకి ≫2



శుక్రవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో కుమారస్వామి

**100 ఎంపి సీట్లు లక్ష్యంగా**

## సిఎం కెసిఆర్ అడుగులు

**తెలుగువారు ఉన్న చోట పోటీ, స్థానిక పార్టీలతో పొత్తులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్9:** బిఆర్ఎస్‌ను జాతీయ స్థాయి పార్టీగా మార్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎలాంటి వ్యూహాలను అనుసరించనున్నారనేది ఆసక్తికరంగా మారింది. భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు ఆయన జెడీఎస్ చీఫ్,మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామిని ఆహ్వానించారు. అంతేగాక కర్ణాటకలో జెడీఎస్‌తో కలిసి పోరాడతామని కెసిఆర్ ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి,ఏప్రిల్ నెలలో కర్ణాటకలో ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జెడీఎస్, బిఆర్ఎస్ ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనేది త్వరలోనే నిర్ణయించుకోనున్నాయి. బిఆర్ఎస్ జాతీయ పార్టీగా మారేందుకు గల అవకాశాలన్నింటినీ కెసిఆర్ పరిశీలిస్తున్నారు. దక్షిణ భారత దేశంలో అనేక రాష్ట్రాల్లో ఆయా అధికార పార్టీల అధినేతలతో కెసిఆర్‌కు సన్నిహితసంబంధాలు ఉన్నాయి. ≫7




**1392 జూ.లెక్చరర్**

## పోస్టులు భర్తీ

**16 నుంచి దరఖాస్తులు**

**నోటిఫికేషన్‌ను జారీ చేసిన టిఎస్‌పిఎస్‌సి**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరో శుభవార్త. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) మరో నోటిఫికేషన్‌ను జారీ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 22/2022ను టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం జారీ చేసింది. అభ్యర్థుల నుంచి ఈ నెల 16 నుంచి దరఖాస్తులను ≫2



**9వ తరగతి విద్యార్థులకు**

## ఒకేషనల్ కోర్సులు

**42 జిల్లా పరిషత్ స్కూల్స్‌లో అమలు**

**వచ్చే యేడాది నుంచి 10వ తరగతి వారికి కూడా**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్ విద్యార్థులకు కూడా ఒకేషనల్ కోర్సులను అందించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 42 జిల్లాన పరిషత్ స్కూల్స్‌లోని 9వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల ఒకేషనల్ కోర్సులను అందించనున్నారు. ఇందుకు సంబంధించి సమగ్రశిక్ష విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఒకేషనల్ ట్రెయినింగ్ పార్టనం "(వీటీపీ)లు ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నాయి.ఈ ఏడాది 9వ తరగతి ≫2

# మెట్రో-2కు శ్రీకారం

**రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు దాకా..**

**31 కి.మీ. దూరం విస్తరణ**

**త్వరలో ఎయిర్ పోర్టుకు రెండో రన్‌వే**

**మెట్రో ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన సిఎం కెసిఆర్**


శుక్రవారం మెట్రో-2కు శంకుస్థాపన చేసిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్9:** భాగ్యనగరంలో మరో భారీ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విశ్వనగరంగా మారిన హైదరాబాద్ భవిష్యత్ అవసరాల దృష్ట్యా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మెట్రో రెండో దశకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. నాగోల్-రాయదుర్గం కారిడార్-3కు కొనసాగింపుగా రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించే ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ మెట్రోకు మైండ్ స్పేస్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వరకు 31 కిలోమీటర్ల దూరం మెట్రోను వందకు వంద శాతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుంది. ఆ తర్వాత అప్పాకూడలిలోని పోలీసు అకాడమీ మైదానంలో బహిరంగ సభలో సిఎం కెసిఆర్ ప్రసంగించారు. ప్రపంచమే అబ్బురపడేలాగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దేశంలోని ఇతర నగరాలకంటే హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఒక సందర్భంలో దేశ రాజధాని ఢిల్లీ కంటే కూడా వైశాల్యంలో,జనాభాలో పెద్దదిగా ఉన్న నగరం హైదరాబాద్ అన్నారు. ఇప్పుడు ఒక్క క్షణం కూడా కరెంట్ పోకుండా నగరాన్ని పవర్ ఐలాండ్‌గా మార్చామని తెలిపారు. న్యూయార్క్, లండన్, ప్యారిస్‌లో కరెంట్ పోవచ్చునేమోగానీ, హైదరాబాద్‌లో మాత్రం కరెంట్ పోదన్నారు. దీంతో నేడు హైదరాబాద్‌కు 500 గొప్ప గొప్ప పరిశ్రమలు వచ్చాయని, వేలాది మందికి ఉపాధి కూడా దొరికిందన్నారు. ఎస్సార్డీపీ పనుల్లో ఫ్లయి ఓవర్లు,అండర్ పాసులు నిర్మించుకున్నామని, నేడు ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మారుతున్నదన్నారు. చరిత్రలో సుప్రసిద్ధ నగరం హైదరాబాద్ అని, 1912లోనే హైదరాబాద్‌కు కరెంట్ వస్తే,మద్రాసుకు 1927లో కరెంటు వచ్చిందని తెలిపారు. హైదరాబాద్ అన్ని వర్గాలు, కులాలు, మతాలు,ప్రాంతాలు,జాతులను అక్కున చేర్చుకుని విశ్వనగరంగా అవతరించిందన్నారు. చరిత్రలోనే కాదు, వర్తమానంలోనూ హైదరాబాద్ చాలా గొప్పదని,దేశంలో ఏ నగరంలోనూ లేని అద్భుతమైన సమశీతోష్ణ ≫7


మెట్‌పల్లిలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న బండి సంజయ్

## లిక్కర్ మాఫియాలో చిక్కిన కెసిఆర్ కుటుంబం

**మృతిచెందిన రైతులకు బీమా చెక్కులు ఇవ్వలేదు**

**రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ప్రజా సంగ్రామయాత్ర: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర 12వరోజు ద్విగ్విజయంగా మెట్‌పల్లి పట్టణంలోని హరిజన వాడలో శుక్రవారం కొనసాగింది. జ్యోతిరావుపూలే విగ్రహానికి సంజయ్ పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన హరిజన బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బూటకపు వాగ్దానాలతో మోసపోయామని ఏదైనా మా హక్కుల కోసం పోరాటం చేయాలని హరిజనులు ఈ సందర్భంగా బండి సంజయ్‌ని కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ హరిజనుల హక్కుల కోసం తప్పకుండా పోరాటం చేస్తానని బిజెపి అధికారంలోకి వచ్చాన అందరికి న్యాయం చేస్తానని తెలిపారు. అనంతరం పాతబస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడుతూ ఎప్పుడు సంవత్సరం గడుస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారాని కెసిఆర్ కుటుంబంలో లిక్కర్ నుంచి స్కాం వరకు అన్ని అక్రమ ≫2



**ఫాం హౌస్ కేసు నిందితుడు**

## రామచంద్ర భారతి విడుదల

**హైదరాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు మరో రెండు చీటింగ్ కేసుల్లో నిందితుడుగా వున్న రామచంద్ర భారతి శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. వాస్తవనికి ఇతను గురువారం నాడు ఫాం హౌస్ కుట్ర కేసులో విడుదల కాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో వున్న చీటింగ్ కేసుల్లో వెనువెంటనే స్థానిక పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులకు సంబంధించి రామచంద్ర భారతికి నాంపల్లి కోర్టు గురువారమే బెయిలు మం జూరు చేసినా బెయిలు పత్రలను జైలుఅధికారులకు అందజేసేసరిగి సాయం త్రం ఏడు గంటలు దాటింది. దీంతో అతను గురువారం విడుదల కాలేదు. శుక్రవారం ఉదయం ఏడు ≫2

# నడిరోడ్డుపై నిరసన

**షర్మిల టాంక్‌బండ్ వద్ద దీక్ష చేయడంతో అరెస్టు చేసి తరలించిన పోలీసులు**

**మళ్లీ లోటస్‌పాండ్ వద్ద దీక్ష**

**పాదయాత్రకు అనుమతి నిరాకరణ**


టాంక్‌బండ్ వద్ద షర్మిల నిరసన

**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రకు పోలీసులు నిరాకరించారు. పాదయాత్రకు పోలీసులు నిరకరించడంతో ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ షర్మిల నిరసన దీక్షకు దిగారు. దీంతో ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి పోలీసులు ఆమెను లోటస్‌పాండ్‌కు తరలించారు. లోటస్ పాండ్ పరిసరాల్లోకి కార్యకర్తలను ఎవరిని రాన్విలేదు. రోడ్డుపైనే షర్మిల భైఠాయించారు పార్టీ కార్యాలయంలోకి వస్తున్న కార్యకర్తలను అరెస్టు చేయడంపై మండిపడ్డారు. అంతకుముందు ప్రజాప్రస్థానం పాదయాత్రకు పోలీసులు అనుమతివ్వకపోవడాన్ని నిరసిస్తూ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రజస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, బేడిలు వేడిస్తున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిది పోయి ఇలా అణగొక్కడం భావ్యమేనా? అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం పాదయాత్ర ప్రజా సమస్యలను ఎత్తి చూపడానికి చేస్తున్న యజ్ఞం అన్నారు. మేం అడుగడుగునా శాంతియుతంగా పాదయాత్ర చేశామన్నారు. ఎక్కడా కూడా ఇబ్బంది కలిగించలేదన్నారు. 3500 కిలోమీటర్లు దాటిన తరువాత టిఆర్ఎస్ గుండాలే మాపై దాడి చేశారన్నారు. మా పార్టీ వల్ల కెసిఆర్ పాలనకు ప్రమాదం అని తెలిసి పాదయాత్రకు ఆపడానికి కుట్రపన్నారు. దాడిచేసిన వారిని ≫2


దాడిలో ధ్వంసమైన ఇల్లు


ఘటనను వివరిస్తున్న బాధితులు

# యువతి కిడ్నాప్.. సుఖాంతం

**హైదరాబాద్ శివారులోని మన్నెగూడలో సినీఫక్కీలో ఇంటిపై దాడి**

**కొన్ని గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు**

**పరారీలో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డి**

**కిడ్నాపైన యువతిని రక్షించాం: అదనపు సిపి సుధీర్‌బాబు**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త):** సంచలనం సృష్టించిన ఆదిభట్లలో యువతి కిడ్నాప్ కేసులో పోలీసులు పకడ్బందీ వ్యూహంతో వ్యవహరించి నిందితులను పట్టుకోవడమే కాకుండా యువతిని సురక్షితంగా ఆమె తల్లిదండ్రుల వద్దకు చేర్చగలిగారు. అయితే కిడ్నాప్ వ్యవహారంలో కీలక సూత్రధారి నవీన్‌రెడ్డి మాత్రం పరారీలో ఉన్నట్లు అదనపు సీపీ సుధీర్‌బాబు చెప్పారు. శుక్రవారం రాత్రి ఆయన ఆదిభట్ల పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. డాక్టర్ వృత్తిలో ఉన్న యువతిని, ఆమె కుటుంబ సభ్యులను బెదిరించేందుకు కిడ్నాప్ చేశారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 8 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు. కీలక నిందితుడు నవీన్‌రెడ్డితో పాటు మరికొందరు పరారీలో ఉన్నారని వారి కోసం గాలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామని చెప్పారు. యువతి ఆచూకీని కేవలం ఆరు ≫2



బిఆర్ఎస్ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు హరీష్, కెటిఆర్, తలసాని తదితరులు



తెలంగాణ భవన్‌లో శుక్రవారం తెలంగాణ తల్లికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం కెసిఆర్



కుమారస్వామిని ఆహ్వానిస్తున్న సిఎం కెసిఆర్

# గులాబి జెండా!

≫ వచ్చినట్లయింది. కెసిఆర్ సంతకం చేసిన లేఖను అధికారికంగా ఈసీకి పంపనున్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిఎం కెసిఆర్‌కు జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి,ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్,రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు తొలి పలుకులతో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు మాట్లాడారు.
ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.బాణ సంచా కాలుస్తూ ఆ పార్టీ కార్యకర్తలు,నేతలు సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఎగురవేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆనాడు పిడికెడు మందిమి వేల్లై,లక్షలై ఉప్పెనలా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న,ఊహించని రీతిలో దేశానికే మార్గదర్శనం చేస్తున్నం అని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్లు భారత ప్రజలు అవకాశమిస్తే రెండేండ్లలో బిఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం 24 గంటల పాటు కరెంట్ అదించగలదన్నారు. సంవత్సరానికి 25లక్షల కటుంబాలకు దళితబంధు అందించగలమన్నారు. దేశాన్ని నూతన ఆలోచన దిశగా వినూత్న ప్రగతి ఒరవడిని సృష్టించడానికి బిఆర్ఎస్ నడుం కడుతుందన్నారు. రాజకీయాల్లో ప్రజలే గెలవాలనే పద్ధతికి బిఆర్ఎస్ ద్వారా శ్రీకారం చుట్టబడాలని, దేశానికి దేశమే సమాన హక్కులతో పరిఢవిల్లబడాలని తెలిపారు. పాలనలో నియంతృత్వ ధోరణి పోవాలె, ఫెడరల్ స్పూర్తి కొనసాగాలె,స్వయం పాలన విధానం అమలు కావాలన్నారు.
దేశ సౌభాగ్యం కోసం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న దేశ రైతాంగం కోసం,ఉత్పత్తి కులాల,సబ్బండ వర్గాల సౌభాగ్యం కోసం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. రాబోయే కర్ణాటక ఎన్నికల్లో మనం జెడిఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిస్తూ ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు.
కర్ణాటక ఎన్నికల్లో ఎంపీలు,ఎమ్మెల్యేలు పాల్గొని జెడీఎస్ పార్టీని గెలిపించి కుమారస్వామిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.బిఆర్ఎస్ జాతీయ రాజకీయ ప్రస్థానం కర్ణాటకతోనే ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించుకుందామని, అదే రోజు బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పార్టీ ముఖ్యులంతా 13వ తేదీ సాయంత్రానికి ఢిల్లీ చేరుకోవాలని ఆదేశించారు. మరో రెండు,మూడు నెలల్లో సొంత బిఆర్ఎస్ భవనం పూర్తవుతుందని, అక్కడి నుంచే పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించుకోవచ్చునన్నారు. దేశ పరివర్తన కోసమే బిఆర్ఎస్ ఏర్పడుతుందని, ఢిల్లీ ఎర్రకోటపై ఎగిరేది గులాబీ జెండానేనని నినదించారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యుల సంఖ్య 60లక్షలు, ఎమ్మెల్యేలుగా,ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా,మంత్రులుగా,చైర్మన్లుగా,సర్పంచులుగా లక్షలాది మంది నాయకత్వం తయారైందన్నారు. వెనుకబడిన ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రాంతాన్నే ఇంత గొప్పగా అభివృద్ధి చేసుకున్నప్పుడు రత్నగర్భ అయిన భారత దేశాన్ని ఇంకెంత గొప్పగా అభివృద్ధి చేసుకోగలమన్నారు.
అద్భుతమైన జల వనరులు,సాగు భూమి,సమ శీతోష్ణ వాతావరణం ఈ ప్రపంచంలో మరే దేశానికీ లేదు. మనకున్న వసతులకు ప్రపంచంలోనే అతిపెద్ద ఫుడ్ చైన్ దేశంగా ఇండియా మారాల్సి ఉండిందని చెప్పారు. మానవ వనరులను వాడుకోలేకపోతున్నామని, అద్భుతమైన యువ సంపత్తి నిర్వీర్యమైపోతున్నదన్నారు. యువతను మతోన్మాదులుగా మార్చే కుట్రలు జరుగుతున్నాయని, దీన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇది బిఆర్ఎస్ నుంచే ప్రారంభం కావాలని, ఈమేరకు దేశంలో భావజాల వ్యాప్తిని,దేశ ప్రజలను చైతన్యం చేయాల్సి ఉందని పేర్కొన్నారు.ఉత్తమమైన,గుణాత్మకమైన మార్పు కోసం ఉన్నత స్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతి కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తదని, ఇన్నాళ్లూ మనం కొనసాగిస్తూ వచ్చిన అదే అంకితభావంతో ముందుకు పోదామని పార్టీ శ్రేణులకు పిలుపినిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా, నూతన విధానాలను అమల్లోకి తెద్దామన్నారు. 40వేల కోట్ల ఎకరాల సాగు భూమి ఉండి, 70వేల టిఎంసీల నీటి వనరులుండి,రైతులు ధర్నాలు ఇంకెంత కాలం? ఆకలి ఇండెక్స్‌లో మనం ఎందుకు ముందు వరుసలో ఉన్నాం? ఎన్నో ఉద్యమాలు వచ్చినా ఈ దేశంలో పరిస్థితి ఎందుకు మారడం లేదు? అని ప్రశ్నించారు.
రాజకీయాలంటే ఒక పార్టీ ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం కాదు, ఎన్నికల్లో ప్రజలు గెలవాలె,ప్రజాప్రతినిధులు గెలవాలె. సరిగ్గా ఇదే పరివర్తన కోసం ఏర్పాటైందే బిఆర్ఎస్ పార్టీ,
ఎన్నో విమర్శలను అధిగమించి ఇంతదూరం వచ్చినం, ఎవరో చైతన్య దీపం వెలిగించకపోతే ఈ దేశంలో కారు చీకట్లు కొనసాగుతునే ఉంటయి, ఈ చీకట్లో వెలిగించిన చిరుదీపమే బిఆర్ఎస్ పార్టీ. నూతన రాజకీయ విధానాలు అవసరమని తెలిపారు. దేశానికి నూతన వ్యవసాయ విధానం, నూతన జలవనరుల పాలసీ, నూతన విద్యుత్ పాలసీ,నూతన ఆర్థిక విధానం,నూతన పర్యావరణ పాలసీ తేవాల్సి ఉందనానరు. దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నూతన విధానం, మహిళా సాధికారత విధానం తేవాల్సి ఉందన్నారు. ఈ విధి విధానాల రూపకల్పన కోసం మాజీ జడ్జీలు,ప్రముఖ ఆర్థిక,సామాజిక వేత్తలతో,మేధావులతో కసరత్తు కొనసాగుతున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ పూజా కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో సిఎం కెసిఆర్ కొబ్బరి కాయ కొట్టించారు.

# మేం ఎల్లప్పుడూ కెసిఆర్‌తోనే ఉంటాం

## మాజీ సిఎం కుమారస్వామి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్9:** కెసిఆర్ నాయకత్వంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) జాతీయ పార్టీగా అవతరణ చరిత్రాత్మక ఘట్టమని జనతాదళ్(సెక్యులర్) కీలక నేత,కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి అన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం భారత రాజకీయాల్లో అద్భుత మైలు రాయి అని పేర్కొన్నారు. రైతులు,కార్మికులు,అణగారిన వర్గాల గొంతుకగా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లో సరికొత్త సమీకరణకు నాంది పలుకుతుందని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించాలి, కెసిఆర్,ఆశయాలు,కలలు నెరవేరాలి, మేం ఎల్లప్పుడూ కెసిఆర్‌తోనే ఉంటాం, జెడీఎస్‌కు పూర్తి సహకరిస్తామన్న కెసిఆర్‌కు ధన్యవాదాలు అని కుమారస్వామి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# లిక్కర్ మాఫియాలో.. కెసిఆర్ కుటుంబం

≫ వ్యాపారాలు చేస్తున్న వారేనని కెసిఆర్ కుటుంబం స్కాంలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, తెలంగాణాలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ఈ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. బిజెపి ఆధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క నరే ంద్ర మోడీని అడ్డుకోవడానికి అందరూ తుక్షగాళ్ళు ఏకమవుతున్నారాని, ప్రధాన మంత్రి అవాస యోజన కింద ఎంత మందికి ఇచ్చావో తెలపాలని, ఎంత మంది దళితులకు 3ఎకరాల స్థలం ఇచ్చారో తెలపాలని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిన కెసిఆర్ ఏం చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పి కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి వెళ్ళాలని అడిగారు. మెట్‌పల్లిలో మృతి చెందిన రైతులకు చెక్కులు ఎందుకు ఇవ్వలేదని, పంజాబ్‌లో రైతు కుటుంబాలకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని, మెట్‌పల్లి ఎమ్మెల్యేగా బిజెపి నాయకుడు విద్యాసాగర్‌రావు ఉన్నప్పుడు మెట్‌పల్లికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తిపు ఉండేదని, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని నడపనోడు రాష్ట్రాన్ని ఏం పాలిస్తాడాని ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రాంతం వారు గల్ఫ్ దేశాలకు చాలా మంది వెళ్తున్నారాని గల్ఫ్ దేశాల నుండి తమ్ముళ్ళు డబ్బులు పంపితే వాటిని వాడుకుని వాళ్ళ గురించి మరిచిపోయిన కెసిఆర్ గల్ఫ్‌లో ఎవరైనా మృతి చెందితే వాళ్ళను ఆదుకోవడానికి ఎలాంటి ప్యాకేజిలు ప్రవేశపెట్టలేదని బిజెపి ఆధికారంలోకి రాగానే గల్ఫ్ సోదరులకు ప్రత్యేక ప్యాకేజి ప్రకటిస్తామని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాకే ఉచిత విద్య, వైద్యంతో పాటు పక్కా ఇళ్ళు కట్టిస్తామని హామీ ఇచ్చారు. 250 కోట్లతో నువ్వు షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తావా లేక పోతే అర్వింద్‌తో చెప్పి కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పిస్తామని తెలిపారు. లండన్, ఆమెరికా, బ్రిటన్‌ల కంటే మంచిగా 24గం.ల కరెంట్ అందిస్తామంటున్నారు ఎక్కడైనా వస్తుందా 24గం.ల కరెంట్ సరఫరా అని ప్రశి ్నంచారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారాని విమర్శించారు. కాగా బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక జగ్గాసాగర్ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యువతి కిడ్నాప్.. సుఖాంతం

≫ గంటల వ్యవధిలోనే గుర్తించి ఆమెను కిడ్నాపర్ల నుంచి రక్షించి తీసుకురాగలిగామని ఆయన అన్నారు. అయితే ఈ ఘటనతో మానసిక వత్తిడికి గురైన యువతి ప్రస్తుతం మాట్లాడే స్థితిలో లేదని ఆయన అన్నారు. నగర శివారు ప్రాంతంలోని టౌన్‌షిప్‌లో ఓ ఇంటిపై 100 మంది దాడి చేసి ఒక డాక్టర్ యువతిని కిడ్నాప్ చేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. అందరు చూస్తుండగానే సినీ ఫక్కిలో మాదిరిగా ఎంట్రి ఇచ్చిన కిడ్నాప్ గ్యాంగ్ ఆ ఇంటిపై దాడి చేసి భీభత్సం సృష్టించి ఇంట్లో ఉన్న తల్లిదండ్రులపై విచక్షణ రహితంగా దాడి చేసి అడ్డు వచ్చిన కుటుంబ సభ్యులను స్థానిక బస్తీవాసులతో పాటు పలువురిపై కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడే ఉన్న అమ్మాయిని కిడ్నాప్ చేసిన సంఘటన రంగారెడ్డిజిల్లాలో సంచలనంగా మారింది. ఈ సంఘటన పూర్వ పరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జిల్లాలోని మోసంపల్లి గ్రామ నివాసి ముచ్చర్ల దామోదర్‌రెడ్డి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపల్ మన్నెగూడ ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా సిరియ టౌన్‌షిప్‌లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. యువతికి పెళ్లి చూపుల కోసం శుక్రవారం బంధువులు వస్తున్న విషయం తెలుసుకున్న మూసం నవీన్‌రెడ్డి అతని అనుచరులు డీసీఎం, ఇతర కార్లల్లో సుమారు 100కు పైగా రౌడీ ముకలు దామోదర్‌రెడ్డి ఇంటిపై 12 గంటల సమయంలో విచక్షణ రహితంగా కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి దిగారు. ఒక పక్క దామోదర్‌రెడ్డి ఇంట్లోకి బారీగా చొరబడిన రౌడీ ముకలు ఇంట్లోని సీసీ కెమెరాలతో పాటు ఫర్నిచర్, అద్దాలు, రేలింగ్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పూర్తిగా ధ్వంసం చేశారు. సీసీ కెమెరాల హార్డ్‌డిస్క్‌ను కూడా ధ్వంసం చేసి ఎత్తుకెళ్లారు. అక్కడే స్థానికంగా ఉన్న కొన్ని కుటుంబాల వారు వీరి దాడులను అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని సహితం కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేసి భీభత్సం సృష్టించారు.

**ఈ దాడులకు కారణం... ప్రేమ వ్యవహారమా... వ్యక్తిగత కక్షలా...?**

శుక్రవారం మధ్యాహ్నం జరిగిన 12 గంటల సమయంలో తుర్కయాంజల్ మన్నెగూడ సిరియ టౌన్‌షిప్‌లో దామోదర్‌రెడ్డి ఇంటిపై ఇంత మంది రౌడీ ముకలు దాడులు జరిపి భీభత్సం సృష్టించడానికి గల కారణాలపై విభిన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో డాక్టర్ యువతి, టీ షాపు యాజమాని మూసం నవీన్‌రెడ్డి మధ్యన పెళ్లి సంబంధం కుదిరిందని ఇద్దరు వివాహం చేసుకోవడానికి నిర్ణయించారని అభిప్రాయాలు వ్యక్తమవుతుండగా కొంత కాలంగా నవీన్ రెడ్డిని ఆమె తల్లిదండ్రులు దూరం పెడుతూ తమ కూతురిని ఇవ్వడానికి నిరాకరించారు. దీంతో ఇరువురి మధ్యన విబేదాలు తలెత్తడంతో పాటు కక్షలు పెంచుకొని ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకొని కోర్టు వరకు వెల్లడం జరిగింది. నవీన్‌రెడ్డి డాక్టర్ యువతి తనకు దూరం అవుతుందన్న కక్షతో కోర్టు వరకు వెళ్లి ఆమెకు నోటీసులు కూడా పంపినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఇరు కుటుంబాల వారు స్థానిక పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు కూడా చేసుకున్నారు. ఈ సంఘటనపై పై స్థాయి పోలీస్ అధికారులకు కూడా సమాచారం ఉన్నప్పటికి ఒక పక్క విచారణ జరుగుతుండగా శుక్రవారం రోజున ఆమెకు మరో పెళ్లి చూపుల కోసం తల్లిదండ్రులు సిద్ధమవుతూ ఏర్పాట్లు చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. ఈ దాడులు జరగడానికి స్థానిక పోలీసుల నిర్లక్ష్యం వల్లనే తమ కుటుంబం పై దాడి జరిగిందని సకాలంలో పోలీసులు స్పందించకపోవడం వల్లనే ఈ ఘోరం జరిగిందని కుటుంబ సభ్యులు పోలీసుల వైఫల్యాన్ని తప్పు పట్టారు.
కిడ్నాప్‌కు గురైన యువతి ఆచూకిని తెలుసుకోవడానికి రాచకొండ పోలీస్‌కమీషనర్ మహేష్‌భగతవత్ ఆదేశాలమేరకు అడిషనల్ సీపీ సుధీర్‌బాబు, ఎల్‌బీనగర్ డీసీపీ సన్‌ప్రత్‌సింగ్, ఇబ్రహీం పట్నం ఏసీపీ ఉమామహేశ్వరరావు, ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డిలతో పాటు ఇబ్రహీంపట్నం ఏసీపీ పరిధిలోని కందుకూరు, యాచారం, మహేశ్వరం, పాడిషారీఫ్, బాలాపూర్, మీర్‌పేట పోలీస్‌స్టేషన్ల సీఐలు ఎస్సైలతో కూడిన పోలీసులు హుటహుటిన రంగంలోకి దిగారు.

**తాను క్షేమంగానే ఉన్నానని తండ్రికి ఫోన్ చేసిన కిడ్నాప్‌కు గురైన డాక్టర్ యువతి**

శుక్రవారం మధ్యాహ్నం కిడ్నాప్‌కు గురైన డాక్టర్ యువతిని కనిపెట్టడానికి ఒక పక్క రాచకొండ పోలీసులు గస్తీలు ముమ్మరం చేయగా రాత్రి పొద్దుపోయిన తరువాత 8 గంటల ప్రాంతంలో తాను మన్నెగూడలోనే క్షేమంగానే ఉన్నానని తండ్రికి ఫోన్ చేసింది.అయితే ఫోన్ ఆధారంగా సెల్ టావర్ లోకేషన్ తెలుసుకున్న రాచకొండ పోలీసులు ఆమే నల్గొండలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

# 1392 జూ.లెక్చరర్ పోస్టులు భర్తీ

≫ స్వీకరించనున్నారు. దరఖాస్తులను జనవరి 6 వరకు స్వీకరించనున్నట్లు కమిషన్ కార్యదర్శి అనిత రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్స్ భర్తీ పరీక్షకు సంబంధించిన రాత పరీక్షను వచ్చే ఏడాది జూన్, జులై నెలలో నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు కార్యదర్శి ప్రకటనలో తెలిపారు. మొత్తం 27 సబ్జెక్టుల్లో తెలుగు, ఉర్దూ, మరాఠీ మీడియంలో పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించనున్నారు. అత్యధికంగా గణితం-154, ఇంగ్లీష్-153, జువాలజీ-128, హిందీ-117, బోటనీ-113, కెమిస్ట్రీ-113, ఫిజిక్స్-112, ఎకనామిక్స్-81, హిస్టరీ-77 పోస్టులున్నాయి.

# ఫాం హౌస్ కేసు నిందితుడు రామచంద్ర భారతి విడుదల

≫ గంటల సమయంలో రామచంద్ర భారతి చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా ఫాం హౌస్ కేసుతో పాటు మూడు చీటింగ్ కేసుల్లో నిందితుడు గా వున్న నందకుమార్ ఇంకా చంచల్‌గూడ జైల్లోనే రిమాండు ఖైదీగా వున్నాడు. ఇతను కూడా గురువారం విడుదల కాగా వెంటనే బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసుల్లో విచారించేందుకు అరెస్టు చేసి సాయంత్రం కోర్టులో హాజరు పరిచి జైలుకు రిమాండుకు తరలించారు. నందకుమార్‌పై వున్న మూడు చీటింగ్ కేసుల్లో ఒకదానికి సంబంధించి బెయిలు రాగా మిగతా రెండింటిలో బెయిలు రాకపోవడంతో జైల్లో వుండాల్సి వచ్చింది. ఇతని తరపు న్యాయవాదులు మిగతా కేసుల్లో కూడా బెయిలు పొ ందేందుకు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## వారం - వర్జ్యం

10-12-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
విదియ ఉ.11-04; ఆరుద్ర మ.03-54
వర్జ్యం తె.05-10 ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది. గృహ యోగం.

**వృషభం:** వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులు.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**కన్య:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు యథాతథంగా వుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మీనం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి పోటీ ఉంటుంది. దేవాలయం సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



షర్మిలను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

# నిరసన

≫ వదిలిపెట్టి, మమ్మల్ని అరెస్టు చేశారన్నారు. పాదయాత్రను అడ్డుకున్నారు. పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చినా పాదయాత్ర చేసుకోనివ్వడం లేదన్నారు. కెసిఆర్ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అగౌరవపరుస్తున్నారన్నారు. మే పాదయాత్ర చేస్తే కెసిఆర్‌కు వచ్చిన సమస్య ఏమిటని ప్రశ్నించారు. అడుగడుగునా మమ్మల్ని ప్రశ్నించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అంటే కెసిఆర్‌కు భయం అని అర్థమవుతుందన్నారు.
మీరు హామి ఇచ్చిన రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదా అన్నారు. భారతదేశంలో ఒక రాజ్యాంగం అమలవుతుంటే తెలంగాణలో కెసిఆర్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. బాధితులు మేమైతే, మమ్మల్నే అరెస్టు చేశారు. దీనికి కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే అవిరెచ్చగొట్టే వ్యాఖ్యలా? అంటూ ప్రశ్నించారు. కెసిఆర్‌కు దమ్ముంటే పబ్లిక్ ఫోరం పెట్టాలన్నారు.
ఒక మహిళా వచ్చి ప్రశ్నిస్తుంటే తట్టుకోలేకపోతున్నారనేది వాస్తవం. ఒక్క రోజు మాతో పాదయాత్ర చేయండని ఎన్నోసార్లు ఛాలెంజ్ చేశామన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఎంటో చూపండి,ప్రజలకు సమస్యలు లేకపోతే ముక్కు నేలకురాసి ఇంటికి వెళ్లిపోతానన్నారు. ఒక్క రోజు మాతో పాదయాత్ర చేయండని ఎన్నో సార్లు ఛాలెంజ్ చేశామన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఎంటో చూపండి, ప్రజలకు సమస్యలు లేకపోతే ముక్కు నేలకు రాసి ఇంటికి వెళ్లిపోతానన్నారు.

# ఒకేషనల్ కోర్సులు

≫ విద్యార్థులకు అమలు చేసి.. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులకు అందించనున్నారు. ఒకేషనల్ విద్యను ప్రోత్సహించడమే దీని ప్రధాన ఉద్దేశమని ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇప్పటికే అందిస్తున్న తరగతి సిలబస్‌తోపాటు ఒకేషనల్ కోర్సులను ఐచ్ఛికంగా నేర్చుకోవచ్చని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఇంటి ఫర్నిషింగ్, డొమెస్టిక్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కుట్టు మిషన్ ఆపరేషన్, డైరీ వర్కర్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, అసిస్టెంట్ ప్లంబర్, ఆటో సర్వీసెస్ టెక్నీషియన్ వంటి పలు రకాల ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉండనున్నాయి.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:09/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 149445
2nd Prize Rs.7000/- 26954
3rd Prize Rs.3500/-
08078 10952 30218 43744 51690
61937 62677 66212 67946 73151
4th Prize Rs.200/-
0209 0617 1344 3968 5784 6477 7365
8359 8761 9565
5th Prize Rs.100/-
0094 0128 2231 3491 3518 3663 5049
5873 6164 6937
6th Prize Rs.50/-
0126 1452 2929 4440 6238 7773 8683
0192 1500 2942 4555 6323 7806 8797
0378 1570 3029 4558 6378 7868 8977
0421 1626 3062 4591 6398 7881 9490
0462 1753 3271 4988 6410 7921 9559
0469 2056 3278 5109 6465 8117 9621
0615 2110 3345 5170 6543 8196 9635
0746 2186 3476 5204 6691 8281 9674
0751 2367 3544 5257 7175 8361 9745
0878 2386 3625 5278 7399 8436 9967
0959 2478 3815 5373 7405 8518
0965 2579 4049 5725 7492 8522
1016 2605 4139 5793 7549 8553
1223 2870 4315 5799 7652 8619
1301 2899 4434 6161 7717 8653

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 353576
2nd Prize Rs.7000/- 96769
3rd Prize Rs.3500/-
35652 54763 58094 59554 60557
72180 73840 77508 83018 86067
4th Prize Rs.200/-
1463 2117 2271 4165 4338 5150 5696
6492 7875 9872
5th Prize Rs.100/-
0264 1676 4898 6224 6618 6979 7412
7448 8317 9603
6th Prize Rs.50/-
0017 1296 3356 4648 5842 7013 9043
0310 1400 3389 4702 5879 7350 9058
0387 1518 3556 4747 5934 7369 9134
0411 1544 3565 4800 6133 7431 9414
0445 1749 3713 4900 6207 7554 9447
0461 1853 3727 4974 6414 7945 9492
0466 1935 3905 5085 6560 7955 9833
0577 1995 3933 5199 6578 8171 9865
0641 2104 4088 5216 6663 8547 9909
0779 2393 4148 5281 6672 8618 9913
0821 2760 4152 5377 6746 8774
0844 2788 4259 5386 6772 8781
0856 2816 4282 5392 6791 8837
1008 3025 4325 5645 6833 8983
1142 3352 4383 5711 6915 8994

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:09/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 281693
2nd Prize Rs.7000/- 46643
3rd Prize Rs.3500/-
08812 15542 27293 41488 43067
48370 56207 74639 95198 99572
4th Prize Rs.200/-
0400 1393 2580 2581 8933 8947 9016
9043 9598 9794
5th Prize Rs.100/-
0742 2996 3647 3823 4003 4029 4172
5267 5369 8237
6th Prize Rs.50/-
0066 1731 3494 4798 6515 7948 9522
0151 1992 3499 4959 6628 8005 9586
0317 2048 3563 5009 6649 8007 9603
0401 2198 3607 5068 6916 8016 9670
0442 2253 3644 5125 7007 8272 9743
0527 2459 3732 5209 7044 8407 9805
0701 2524 3804 5471 7074 8414 9824
0786 2587 3812 5593 7116 8709 9868
0817 2639 3919 5629 7214 9066 9896
1115 2654 3966 5787 7255 9145 9943
1286 2675 4060 6185 7350 9266
1323 2792 4416 6243 7354 9275
1407 2802 4478 6363 7356 9306
1442 2939 4519 6369 7695 9339
1449 2950 4791 6498 7831 9394

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 592834
2nd Prize Rs.7000/- 48958
3rd Prize Rs.3500/-
01650 13465 19940 22464 39206
51717 51817 58802 74384 99412
4th Prize Rs.200/-
1458 3616 5520 5578 6302 7524 8167
8572 9239 9493
5th Prize Rs.100/-
2158 2870 3466 4976 5584 5765 7033
9467 9506 9755
6th Prize Rs.50/-
0166 2035 3210 4567 5489 7011 8693
0427 2047 3229 4731 5616 7062 8700
0476 2129 3248 4755 5707 7183 8746
0687 2235 3318 4760 5946 7299 8838
0781 2308 3416 4887 5994 7449 9261
0858 2385 3457 4903 6000 7611 9283
0924 2472 3515 4938 6052 7622 9568
1202 2735 3603 4953 6084 7637 9789
1287 2836 3609 5144 6289 7811 9914
1288 2981 3631 5229 6334 7829 9968
1310 2987 3706 5278 6472 7944
1438 3036 3732 5317 6759 8112
1450 3049 3945 5430 6775 8449
1726 3052 3993 5457 6818 8472
1891 3128 4192 5473 6994 8550

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 456369
2nd Prize Rs.7000/- 93648
3rd Prize Rs.3500/-
02246 06477 34706 38775 40926
45598 57288 79358 81511 95559
4th Prize Rs.200/-
0747 1952 4020 4565 5227 6312 6835
6980 8734 8746
5th Prize Rs.100/-
2818 6822 6873 7185 7254 7360 8752
9107 9883 9991
6th Prize Rs.50/-
0065 1107 3056 5065 6506 7664 8910
0124 1134 3262 5117 6529 7784 9185
0129 1268 3294 5197 6564 7814 9304
0142 1468 3297 5219 6581 7816 9376
0476 1746 3300 5535 6621 7831 9546
0595 1937 3374 5601 6681 7925 9667
0596 1958 3480 5727 6748 7948 9809
0639 2134 3548 5735 6815 8014 9882
0725 2326 3566 5746 6874 8107 9900
0890 2489 3760 5761 7109 8158 9978
0905 2502 3785 5917 7322 8268
0908 2683 4283 6083 7343 8358
0973 2778 4547 6136 7371 8495
0979 2836 4863 6213 7530 8549
1006 2888 4957 6279 7633 8579

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 875482
2nd Prize Rs.7000/- 53607
3rd Prize Rs.3500/-
02734 08854 09332 39879 56308
59650 84719 89304 91791 94349
4th Prize Rs.200/-
0352 1872 2489 4091 4698 5763 6641
7075 8576 9205
5th Prize Rs.100/-
1183 2438 4291 5061 5690 6167 6452
7621 8629 9313
6th Prize Rs.50/-
0047 1409 2695 5177 6564 7378 8725
0225 1441 2757 5287 6567 7400 8887
0275 1532 2803 5601 6570 7624 9036
0426 1581 2889 5633 6587 7643 9052
0495 1823 2907 5675 6689 7669 9274
0506 1835 3009 5768 6702 7718 9567
0520 1907 3033 5943 6842 7803 9586
0529 1982 3219 6138 6850 7821 9631
0568 2079 3247 6193 7003 7859 9767
0822 2127 3606 6238 7015 7936 9796
1109 2166 3789 6321 7038 8132
1146 2208 4318 6391 7088 8151
1302 2404 4442 6413 7149 8260
1327 2416 4561 6449 7247 8341
1373 2553 4850 6523 7322 8550

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 519219
2nd Prize Rs.7000/- 96058
3rd Prize Rs.3500/-
13423 15940 16558 31542 45320
50743 82979 85121 88278 94917
4th Prize Rs.200/-
0730 1340 3461 3854 4695 5027 5641
6373 6588 6953
5th Prize Rs.100/-
0384 0639 1986 2674 4768 4992 6064
7365 8742 9718
6th Prize Rs.50/-
0038 1082 2127 4565 6118 7716 8755
0160 1201 2212 4580 6194 7754 8870
0183 1247 2421 4586 6338 7792 9036
0212 1292 2432 4611 6491 7810 9114
0380 1327 2688 4657 6714 7876 9209
0394 1402 2690 4685 6865 7918 9480
0399 1499 2785 4986 6867 8076 9511
0411 1816 2968 5088 6923 8185 9671
0428 1824 3344 5118 7116 8199 9733
0452 1854 3460 5146 7165 8328 9990
0675 1934 3493 5389 7202 8336
0683 1972 3598 5397 7238 8340
0701 1991 3784 5600 7337 8437
0790 2075 4180 5930 7487 8565
1009 2081 4260 5951 7613 8699

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 679565
2nd Prize Rs.7000/- 81466
3rd Prize Rs.3500/-
13901 21332 33076 40345 49249
49951 64620 76754 86851 90044
4th Prize Rs.200/-
0024 0229 0425 2609 4607 5309 6478
9266 9734 9908
5th Prize Rs.100/-
0076 0949 3380 3798 4108 6839 7304
7562 7623 8838
6th Prize Rs.50/-
0469 1720 3023 4645 5862 7607 9187
0474 1839 3059 4807 5965 7611 9319
0497 1978 3111 4866 6191 7657 9338
0571 2026 3231 5096 6449 7828 9668
0641 2118 3233 5106 6608 7954 9781
0663 2153 3314 5111 6687 8050 9849
0791 2173 3511 5121 6714 8132 9897
0872 2249 3623 5123 6745 8260 9903
0905 2380 3720 5194 7204 8318 9922
1121 2515 3725 5343 7346 8556 9942
1267 2616 3777 5404 7369 8772
1431 2647 3788 5458 7423 8778
1501 2775 3903 5761 7451 8824
1560 2847 4089 5793 7546 8839
1611 3012 4399 5846 7575 9084

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 744721
2nd Prize Rs.7000/- 36876
3rd Prize Rs.3500/-
26823 56672 57942 59700 66321
70324 80903 87211 97517 98632
4th Prize Rs.200/-
0628 1321 4004 4499 4653 5611 5625
6403 7419 8232
5th Prize Rs.100/-
1057 2502 2974 3490 4436 8732 8793
9371 9632 9915
6th Prize Rs.50/-
0022 2115 3715 4850 5818 7304 8297
0115 2249 3842 4856 5938 7350 8379
0130 2270 3880 4911 6014 7423 8572
0292 2317 3987 4983 6029 7489 9036
0415 2366 4230 5028 6033 7567 9375
0740 2404 4327 5074 6101 7611 9410
0806 2419 4382 5135 6408 7621 9419
0874 2565 4438 5189 6444 7682 9457
0980 2602 4485 5314 6463 7851 9804
1178 2874 4612 5322 6682 7897 9819
1465 3299 4620 5462 6753 7900
1550 3310 4747 5592 6775 7907
1583 3376 4814 5626 6931 7993
1621 3430 4825 5690 6941 8018
2002 3699 4826 5707 7237 8100

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 536652
2nd Prize Rs.7000/- 48242
3rd Prize Rs.3500/-
00342 00807 07416 15790 23265
24203 31383 36735 64687 66368
4th Prize Rs.200/-
0762 0856 2260 3672 4683 6628 6875
7243 8601 9879
5th Prize Rs.100/-
1237 1437 2026 2066 3167 4157 5846
7099 8683 9844
6th Prize Rs.50/-
0067 1650 2507 4292 5802 7272 9104
0068 1664 2517 4385 5859 7391 9171
0296 1709 2719 4434 5924 7655 9173
0386 1793 3039 4444 6125 7946 9195
0908 1874 3089 4850 6129 8022 9198
0971 1889 3146 4881 6319 8280 9242
0976 1921 3194 4908 6416 8295 9335
1089 1931 3207 5060 6420 8324 9660
1201 1973 3308 5118 6624 8406 9663
1235 1977 3355 5134 6626 8506 9701
1339 1991 3404 5151 6712 8642
1390 2199 3429 5603 6766 8656
1455 2284 3736 5642 6865 8803
1472 2347 3749 5651 6897 8934
1611 2435 3856 5800 7073 9053

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:09/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 742708
2nd Prize Rs.7000/- 86546
3rd Prize Rs.3500/-
18819 29354 29982 31487 31904
53239 53737 64773 75121 97307
4th Prize Rs.200/-
0482 1834 2302 4626 5066 6674 7217
8492 9677 9991
5th Prize Rs.100/-
0403 0542 0713 0937 1483 1547 6454
8801 8888 9445
6th Prize Rs.50/-
0192 1387 3223 4805 6110 7764 8969
0193 1404 3287 5043 6118 7973 9047
0198 1574 3325 5073 6142 7984 9113
0378 1971 3343 5325 6188 8086 9176
0416 1986 3636 5351 6514 8093 9293
0438 2044 3778 5415 6607 8241 9423
0463 2259 3888 5418 6866 8274 9486
0539 2392 3901 5455 6924 8304 9575
0641 2662 3955 5634 7099 8315 9694
0740 2733 3980 5653 7184 8510 9990
0779 2928 4054 5668 7366 8730
0888 2964 4183 5676 7463 8735
1139 3002 4267 5829 7467 8813
1220 3027 4548 5915 7493 8871
1346 3129 4716 5993 7672 8918

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 241726
2nd Prize Rs.7000/- 52918
3rd Prize Rs.3500/-
17794 28167 39941 41247 52266
63332 74711 85604 96112 96522
4th Prize Rs.200/-
0620 1290 1557 4200 4544 5225 5704
7356 7667 9694
5th Prize Rs.100/-
0203 0250 2719 4157 4667 6634 7992
8316 9267 9748
6th Prize Rs.50/-
0012 1017 2159 3375 5205 7306 8553
0123 1072 2216 3476 5441 7331 8607
0248 1078 2242 3490 5585 7486 8700
0255 1089 2454 3772 5694 7559 9036
0474 1281 2496 3779 6007 7600 9201
0683 1760 2726 4048 6023 7646 9551
0717 1778 2977 4119 6058 7955 9653
0757 1830 2990 4180 6318 8093 9732
0770 1840 3005 4403 6641 8109 9744
0817 1846 3012 4422 6646 8143 9980
0891 1855 3015 4700 6747 8326
0895 1887 3028 4849 6762 8368
0939 1933 3081 4912 6848 8402
0978 2040 3101 4922 6911 8496
1013 2129 3153 5168 7006 8507



## సిలిండరు పేలి పెళ్లిలో ఐదుగురు మృతి

### 50 మందికిపైగా తీవ్ర గాయాలు

**జైపూర్, డిసెంబరు 9:** రాష్ట్రంలోని జోధ్‌పూర్‌లో ఘోరప్రమాదం సంభవించింది. పెళ్లి వేడుకల్లో సిలిండర్లుపేలి ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. సుమారుగా 50 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. జోధ్‌పూర్‌లోని భంగ్రా గ్రామంలో ముందురోజురాత్రి ఓ ఇంట్లో పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. అతిథులకు వంటలు సిద్ధంచేస్తుండగా వంటగదిలో ఉన్న ఐదు సిలిండర్లుపేలాయి. దీనితో భారీగా మంటలు చెలరేగాయి. పేలుడు తీవ్రతకు ఇల్లుకొంతభాగం కూలిపోయింది. ఈ ఘటనలోఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మరో 49 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రెస్క్యూసిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో 12 మందికి తీవ్రంగా కాలిన గాయాలు రావడంతో వారిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## నీరూస్ వింటర్ వెడ్డింగ్ కలెక్షన్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నీరూస్ వింటర్ వెడ్డింగ్ కలెక్షన్ కింద ఫ్యాషన్ షో నిర్వహించారు. ప్రముఖ పెర్కషనిస్ట్ షేక్ ఫైసన్ హుస్సేన్ వాయించిన మెలోడీకి నటి చిత్రాంగదసింగ్ ర్యాంప్ వాక్ అలరించింది. వింటర్ వెడ్డింగ్ షో కోసం ఎంబ్రాయిడరీలు, విభిన్న బట్టలు, రంగుల ప్యాలెట్‌లతో వస్తోందని ఒక ప్రకటనలో నీరూస్ నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన నాలుగు విభిన్న సేకరణలుగా విభజించబడిందని వెల్లడించారు. ముందుగా ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌లతో



విభిన్నమైన చీరలతో కూడిన కాక్‌టెయిల్ లుక్, నలుపు, మిడ్‌నైట్ బ్లూ, చెర్రీరెడ్, వైన్ రంగులు ఈవెనింగ్ లుక్‌ని అందించాయని పేర్కొన్నారు. రెండో థీమ్ రంగు లిలిక్ ఈ సీజనులో కొత్త హాట్ కలర్‌గా ఉందని చెప్పారు. అందుకే నీరస్ వింటర్ కలెక్షన్ కోసం ర్యాంప్‌పైకి వెళ్లాల్సి వచ్చిందని వెల్లడించారు. మూడవది వన్ పీస్ ఫ్యూజన్ గౌన్లు, జార్జెట్, నెట్‌లలో ఖచ్చితమైన భారతీయ, పాశ్చాత్య రూపాన్ని అందించే కొత్త రకాలుగా తెలియచేశారు. చివరిది లెహెంగాస్. లెహంగాల ఎంపిక లేకుండా భారతీయ దుస్తులసేకరణ లేదని స్పష్టం చేశారు. వేల మంది గుంపులో ప్రత్యేకంగా నిలబడాలనుకునే వారికి మరింత నైపుణ్యం కోసం మిరిన్నింటిని అందుబాటులోకి తెచ్చిందని వివరించారు, కాగా నీరూస్ లైటరింగ్, ఎంబ్రాయిడరీతో ఉన్నత, క్లిష్టమైన డిజైన్‌లతో సొంతం చేసుకుంది. ఫ్యాషన్ నిధిగా నీరూస్‌ను పేర్కొన్నారు. బ్రాండ్ సున్నితమైన పెళ్లి సొగసుల దుస్తులను ప్రదర్శిస్తుందని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా నీరూస్ మహిళలకు ప్రత్యేక అలంకారాలుగా ఆకర్షణీయమ మైన దుస్తులను సృష్టిస్తోందని తెలిపారు.

# ఇకపై ప్రతిభ ఆధారంగా గ్రీన్‌కార్డులు!

- శ్వేతసౌధం పరిశీలనలో కొత్తబిల్లు
- వీసా అపాయింట్‌మెంట్ వెయిటింగ్ తగ్గించాలి
- అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రెసిడెన్షియల్‌కమిషన్ సిఫారసు

**వాషింగ్టన్, డిసెంబరు 9:** దేశాలవారీగా గ్రీన్‌కార్డుకోటా విధానాన్ని రద్దుచేసి పుట్టిన దేశం ప్రాతిపదికపై కాకుండా ప్రతిభ ఆధారంగా సిబ్బందిని నియమించుకోడానికి అవకాశమిచ్చే ఈగిల్‌చట్టానికి అమెరికా అధ్యక్షభవనం శ్వేతసౌధం మద్దతు ఇచ్చింది. చట్టబద్ధ ఉపాధికి సమాన అవకాశా లకల్పన బిల్లును ఈగిల్ చట్టంగా హెచ్‌ఆర్ 3648గా వ్యవహరిస్తారు. దీనిపై అమెరికా కాంగ్రెస్ దిగువసభ అయిన ప్రతినిధులసభలో ఈ వారం ఓటింగ్‌కు వస్తోంది. ఆమోదం పొంది చట్టరూపం ధరిస్తే అమెరికాలో లక్షలాది వలసదారులకు ముఖ్యంగా భారతీయ అమెరికన్లకు ఎంతోమేలుజరుగుతుంది. గ్రీన్‌కార్డు ఉంటే శాశ్వతంగా నివాసం ఉండటానికి అనుమతించే అధికారపత్రం ప్రస్తుతం ఒక్కోదేశానికి నిర్ణీత సంఖ్యలో గ్రీన్‌కార్డులను జారీచేసే విధానం ఉంటుంది. చిన్నచిన్నదేశాలనుంచి ఈకోటాకు తగిన సంఖ్యలో సిబ్బంది అమెరికాకు రావడంలేదు. దీనితో ఆదేశాల గ్రీన్‌కార్డుకోటాలు మురిగిపోతున్నాయి. కాగా భారత దేశంనుంచి అత్యధికసంఖ్యలో సాంకేతిక నిపుణులు అమెరికా వెళుతున్నా కోటా విదానం వల్ల వారికి పరిమితంగానే గ్రీన్‌కార్డులు లభిస్తున్నాయి. ఇకనుంచి కంపెనీల అవసరాల మేరకు వలస సిబ్బందిని నియమించుకోడానికి వీలుగా దేశాలవారీగా కోటాను తొమ్మిదేళ్ల వ్యవధిలో ఎత్తివేయాలని ఈగిల్ బిల్లు ప్రతిపాదిస్తోంది. సదరు సమయంలో ఏదేశానికీ గ్రీన్‌కార్డులను నిరాకరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్దేశిస్తోంది. ఈ తొమ్మిదేళ్లకాలంలో అమెరికాకు వలసవచ్చే నర్సులు, వైద్యచికిత్స సిబ్బందికి కొన్ని వీసాలను ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఉపాధికోసం అమెరికాకు వలసవచ్చిన నిపుణులతోపాటు వారివారిదేశాల్లోనే ఉండిపోయిన కుటుంబసభ్యులకూ వీసాలిస్తారు.

ఇదిలా ఉంటే వీసా అపాయింట్‌మెంట్‌కు వేచి ఉండే సమయాన్ని అధిక సంఖ్యలో బ్యాక్‌లాగ్‌లు ఉన్న భారత్ వంటి దేశాలకు గరిష్టంగా నాలుగువారాలకు తగ్గించేలా విదేశీ వ్యవహారాలశాఖకు మెమోజారీచేసే అంశాలను పరిశీలించాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రెసిడెన్షియల్ కమిషన్ సిఫారసుచేసింది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్,నేపాల్‌సహా పసిఫిక్ ద్వీపాలు, కొన్ని ప్రత్యేక ఆసియా దేశాల రాయబార కార్యాలయాల్లో వలసేతర వీసా, సందర్శక వీసా బివన్, బిటూ తాత్కాలిక వర్కర్‌వీసా, హెచ్, ఎల్, వో, పి,క్యూ వంటి వీసాల అపాయింట్‌మెంట్లకు సంబంధించి అసాధారణస్థాయిలో సుదీర్ఘ బ్యాక్‌లాగ్‌లున్నాయి. ఒక్కభారత్‌నే పరిశీలిస్తే వెయ్యిరోజులను దాటిపోయింది. ఈపరిస్థితి అమెరికాలో ఉన్న విదేశాల్లోని




ఆసియన్, అమెరికన్; పసిఫిక్ ఐలాండర్లకు ఇబ్బందిగా మారుతోంది. వారితోపాటు విద్యార్థులు వ్యాపారవేత్తలు, సందర్శకులకు కూడా చిక్కులు వస్తున్నాయి. 2020 మార్చినుంచి కరోనా ఆంక్షలుసిబ్బందిపై కోత వంటివి ప్రకటించారు. నేటివ్ హవాయియన్లు, ఏసియన్ అమెరికన్లు, పసిఫిక్ ఐలాండర్ల పరంగా అద్యక్షుడి సలహా మండలి భారత్‌పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్ ఇతర దేశాలు సహా ప్రపంచ వ్యాప్తంగా అమెరికా రాయబార కార్యాలయాల్లో వీసా అపాయింట్‌మెంట్ సమయాల్లో జాప్యాన్ని తగ్గించాలని శ్వేతసౌధానికి సిఫారసులుచేసింది.



# ఆ మీటింగ్ వివరాలివ్వకూడదు

- పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో జరుగుతున్న రచ్చ శుక్రవారం మరో మలుపు తిరిగింది. దేశంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకం కోసం కొలీజియం 2018లో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. దీని ఆధారంగా పలువురు న్యాయమూర్తుల్ని బదిలీలు చేసింది. ఆ మీటింగ్ వివరాలు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టేసింది. న్యాయమూర్తుల నియామకంపై తమ అత్యున్నత ప్యానెల్ అయిన కొలీజియం 2018లో నిర్వహించిన సమావేశం వివరాలను తెలియచేయాలన్న పిటిషన్‌ను కొట్టేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ప్రకటించింది. ఈ చర్చలను ప్రజలకు వెల్లడించలేమని ప్రకటించింది. ఏదైనా చర్చకు వచ్చినా అది ప్రజా బాహుళ్యంలో ఉండకూడదని తెలిపింది. తుది నిర్ణయాన్ని మాత్రం అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరు న్యాయమూర్తుల నియామకంపై డిసెంబరు 12, 2018న జరిగిన కొలీజియం సమావేశ వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. పిటిషనర్ అయిన సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్, సమాచార హక్కు చట్టం కింద వివరాలను కోరారు. దీన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ సమావేశానికి హాజరైన న్యాయమూర్తులలో ఒకరు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఆధారంగా పిటిషనర్ ఈ పిటిషన్ దాఖలు చేసినట్లయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

అసలే దేశంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు అనుసరిస్తున్న కొలీజియం వ్యవస్థ స్థానంలో జాతీయ న్యాయ నియామకాల కమిషన్ అవసరమని కేంద్రం వాదిస్తోంది. ఇదే క్రమంలో న్యాయమూర్తుల నియామకం కోసం తాజాగా సుప్రీంకోర్టు పంపిన జాబితాను కూండా కేంద్రం ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టింది. దీనిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్జీఎసిని సుప్రీం కోర్టు వ్యతిరేకించడంపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌కర్‌తో పాటు పలువురు కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేయ డంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యం తరం తెలిపింది. దీనిపై వారితో మాట్లాడాలని తాజాగా అటార్నీ జనరల్ వెంకటరమణికి కూడా సుప్రీంకోర్టు సూచించింది.


తెలంగాణ ప్రభుత్వం
ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ
సనత్‌నగర్, నాచారం వద్ద-500076
ఫోన్ నెం.040-27153348 & 27172790

ఇ-టెండరు ప్రకటన నెం.1546/ESI/HL/SNR/స్టోర్స్/2022, తేది: 08.12.2022, ESI ఆసుపత్రి కోసం పని వారితోసహా (2) టన్నుల సామర్థ్యం గల సరుకుల రవాణా వాహనాన్ని ఏర్పాటు చేయుటకు సమోదిత మరియు అనుభవం గల లైసెన్సు కలిగిన రవాణా ఏజెన్సీల నుండి ఈ కార్యాలయము రెండు బిడ్‌ల పద్ధతిన ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఇ-టెండరును ఆహ్వానించుచున్నది. నియమ నిబంధనలను https://tender.telangana.gov.in పై 14.12.2022న ఉ.11.00 గం.ల నుండి మరియు సమర్పణకు చివరి తేది 02.01.2023న సా.4.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును, ప్రీ-బిడ్ సమావేశం 17.12.2022న మ.12.00 గం.ల వరకు, మెడికల్ సూపరింటెండెంట్ వారి ఛాంబరులో నిర్వహించబడును.

సం/- మెడికల్ సూపరింటెండెంట్

DIPR.No.9962-PP/CL/Advt/1/2022-23, తేది: 09.12.2022


## సినిమాలపై ప్రొడ్యూసర్ కౌన్సిల్ నిర్ణయం కరెక్ట్ కాదు: బాలీవుడ్ నిర్మాత కల్యాణ్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** చిన్న సినిమాలు, చిన్న నిర్మాతల వల్లే సినిమా పరిశ్రమ బతికుందని టాలీవుడ్ నిర్మాత సి కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొన్ని నెలల క్రితం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో సమస్యలు ఉన్నాయంటూ, సినిమా మేకింగ్ కాస్ట్ పెరిగిపోయిందంటూ, ఖర్చులు తగ్గించుకోవడానికి, సమస్యలను పరిష్కరించుకోవడానికి కొన్ని రోజులు సినిమా షూటింగ్స్ ఆపి సినీ పెద్దలు మరీ చర్చలు జరిపారని హైదరాబాద్‌లో మీడియాతో అన్నారు. అయితే ఆ చర్చల వల్ల ఎవరికి ఎంత లాభం చేకూరిందో వారికే తెలియాలని చెప్పారు. షూటింగ్స్ బంద్‌పై వ్యాఖ్యానిస్తూ అదొక అట్టర్ ఫ్లాప్ షో అని వ్యాఖ్యానించారు. ఇటీవల సినిమా షూటింగ్స్‌ను నిలిపివేశారని, చిన్న సినిమాల సమస్యలు వీటివల్ల పరిష్కారం అవుతాయోమో అని తాను దీనికి మద్దతు ఇచ్చానని పేర్కొన్నారు. కానీ ఈ షూటింగ్స్ బంద్ నిర్ణయం వల్ల ఏమి జరగలేదని, ఎవరికీ లాభం లేదని నాలుగు మీటింగ్‌లలోనే అర్థమైందన్నారు. మరోపక్క సంక్రాంతి సినిమాల విషయంలో ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని థియేటర్లలో తెలుగు సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరే డబ్బింగ్ సినిమాలకు అవకాశం ఇవ్వాలని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ లేఖ రాయడం సమంజం కాదన్నారు. వాళ్లు చేసేది తప్పని తేల్చిచెప్పారు.


ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, న్యూఢిల్లీ
ప్రకటన నం.ICMR/DIR/NIV/2022/3-Pers.
ఉద్యోగ ఖాళీ సర్క్యులర్

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 31.12.2022

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, హెల్త్ రీసెర్చి విభాగం క్రింద స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి (ICMR) పూణె, ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ వద్ద పే మెట్రిక్స్ యొక్క లెవెల్ 14 (రూ.1,44,200-2,18,200) (7వ CPC స్కేల్) మరియు ICMR ఉద్యోగులకు వర్తించే సాధారణ అలవెన్స్‌ల డైరెక్టర్ యొక్క ఉద్యోగానికి, 31వ డిసెంబర్, 2022 సా.5.30 గం.వరకు దరఖాస్తు(లు) ఆహ్వానిస్తోంది.

సవివరమైన ప్రకటన నిమిత్తం www.icmr.nic.in వద్ద ICMR వెబ్‌సైట్ లేదా https://recruit.icmr.org.in దయచేసి దర్శించండి.

సం/- అసిస్టెంట్ డైరెక్టర్-జనరల్ (అడ్మినిస్ట్రేషన్)

CBC.17152/12/0024/2223


## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 16

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 16 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,182 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5526మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,64,893మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,005మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 11 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 66కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో8 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.






# గుజరాత్ సిఎం భూపేంద్రపటేల్ రాజీనామా



**గాంధీనగర్, డిసెంబరు 9:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి అఖండ విజయం సాధించి మరోసారి అధికారం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఆయన మంత్రివర్గం శుక్రవారం రాజీనామా చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌కు చేరుకుని రాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాజీనామా పత్రాలను సమర్పించారు. సిఎం భూపేంద్ర పటేల్‌తో పాటు గుజరాత్ బిజెపి చీఫ్ సిఆర్ పాటిల్, పార్టీ చీఫ్ విప్ పంకజ్ దేశాయ్‌లు హాజరయ్యారు. గురువారం వెలువడిన ఫలితాల్లో 182 స్థానాలకుగానూ బిజెపి 156 సీట్లు గెలుపొంది రికార్డులు తిరగరాసింది. భూపేందర్ పటేల్ మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపడతారని ఎన్నికలకు ముందే ప్రకటించింది బిజెపి. ఫలితాలు వెలువడిన క్రమంలో గురువారం బిజెపి రాష్ట్ర చీఫ్ కూడా అదే విషయాన్ని వెల్లడించారు. ఈ క్రమంలో ఫార్మాలిటీ కోసం రాజీనామాలు చేశారు. మరోమారు ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. డిసెంబరు 12న ప్రమాణ స్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఆయన మంత్రివర్గం రాజీనామాలు గవర్నర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు పటేల్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. గాంధీనగర్‌లోని కమలం పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమవుతారు. మధ్యాహ్నానికి పార్టీ శాసనసభాపక్ష నేత ఎన్నికపై గవర్నర్‌కు తెలియచేస్తాం. గవర్నర్ సూచనల మేరకు సిఎం, కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుంది అని తెలిపారు పార్టీ చీఫ్ విప్ పంకజ్ దేశాయ్. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం గాంధీనగర్‌లోని హెలిపాడ్ గ్రౌండ్‌లో సోమవారం ఉంటుందని పార్టీ చీఫ్ సిఆర్ పాటిల్ ప్రకటించారు. సిఎం ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు హాజరవుతారని చెప్పారు.

# రోడ్ కాంట్రాక్టర్లకు భారీ ఊరట!

### కేంద్రమంత్రి గడ్కరీ ఆఫర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** మౌలిక రంగానికి నిధుల లభ్యతను పెంచే క్రమంలో దేశీయంగా తొలిసారి ష్యూరిటీ బాండ్ల బీమా పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. డిసెంబరు 19న దీన్ని ఆవిష్కరించనున్నట్లు పరిశ్రమల సమాఖ్య సిఐఐ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు. ఈ పథకంతో కాంట్రాక్టర్లకు భారీగా ఊరట లభించగలదన్నారు. ప్రాజెక్టు కాంట్రాక్టు ఇచ్చిన సంస్థకు, కాంట్రాక్టరు తరపున బీమా కంపెనీ ఈ ష్యూరిటీ బాండును జారీచేస్తుంది. ప్రాజెక్టు పనితీరుకు లేదా సకాలంలో పూర్తి చేయడానికి సంబంధించి ఇది హామీగా పనిచేస్తుంది. ఒకవేళ కాంట్రాక్టరు గానీ హామీ నిలబెట్టుకోలేకపోతే ప్రాజెక్టు ఇచ్చిన సంస్థ ఈ బాండు ద్వారా పరిహారాన్ని రాబట్టుకోవడానికి వీలవుతుంది. ఫైనాన్షియల్ గ్యారంటీలో ఆర్థికపరమైన అంశాలు ఇమిడి ఉండగా, ష్యూరిటీ బాండ్లలో పనితీరు సంబంధిత అంశాలు ఉంటాయి. ప్రస్తుతం కాంట్రాక్టర్లు భారీ మొత్తాలను ఫైనాన్షియల్ గ్యారంటీ చూపించేందుకు కేటాయించాల్సి వస్తోందని, ష్యూరిటీ బాండ్లను ప్రవేశపెడితే వారికి ఆయా నిధులు అందుబాటులోకి రాగలవని గడ్కరీ చెప్పారు. ఈ నిధులను వారు వ్యాపార వృద్ధికి ఉపయోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. తద్వారా మౌలిక రంగంలో నిధుల లభ్యతను పెంచుకునేందుకు కూడా ఇవి ఉపయోగపడగలవని మంత్రి చెప్పారు. ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులులో పెట్టుబడి పెట్టడం ద్వారా దేశ మౌలిక సదుపాయాల నిర్మాణంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాలుపంచుకోవచ్చని గడ్కరీ తెలిపారు. ఇన్విట్స్ ద్వారా దాదాపు ఎనిమిది శాతం రాబడులు కూడా అందుకోవచ్చన్నారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా పూర్తి స్వదేశీ, చౌక నిర్మాణ విధానాలను ఆవిష్కరించాల్సి అవసరం ఉందని మంత్రి చెప్పారు.



వార్త


గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.

-సిసిరో

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద వేళ్లమీద లెక్కపెట్టు కోగలిగినా గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందని ఏనాటి నుంచో అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నది. గతంలో అమెరికాకు చెందిన ఆక్స్‌ఫోమ్ వెల్లడించిన నివేదికలో స్పష్టమయ్యాయి. భారతదేశంలో కేవలం ఎనభైనాలుగు మంది మిలియనీర్ల చేతుల్లో 16.6 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు ఆనాడే వెల్లడయింది. దేశజనాభాలో 70శాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంత సంపద చిక్కుకుపోయింది. ఆర్థిక అసమానతలు సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా చూసినా సంపన్నుల సంపద మరింత పెరుగుతుండగా పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. మొన్న కరోనా కాలంలో కోట్లాది మంది జీవనోపాధి కోల్పోయి, ఆదాయంలేక, ఉన్న ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కోట్లాది మంది వలస కార్మికులు సొంత గ్రామాల బాట పట్టారు. పనిలేక, జీవనోపాధి లేక నేటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మొత్తం మీద భారతదేశంలో కానీ, ప్రపంచవ్యాప్తంగా చూసినా పేదల ఆదాయం కరోనా కాలంలో గణనీయంగా పడిపోయింది. అర్థాకలితో అల్లాడేవారి సంఖ్య కోట్ల సంఖ్యలో పెరిగింది. ఇప్పటికీ కరోనా సృష్టించిన ఆర్థికసంక్షోభం నుండి కొన్నికోట్ల కుటుంబాలు బయటపడలేకపోతున్నాయి. అదే సమయంలో కొందరు లక్ష్మీపుత్రుల ఆదాయంకరోనా కాలంలో కూడా ఊహించని రీతిలో పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయి. నిర్దిష్టమైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నాయి. పేదరికాన్ని 2030 నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్య రాజ్యసమితి భావిస్తున్నది. దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికాదేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అధికంగా దక్షిణాసియా, సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోల్చితే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నది. ఇక భారతదేశానికి సంబంధించి పేదరికంపై స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండిపోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ లక్షలాది కోట్ల రూపాయలు పెద్దఎత్తున వివిధరకాల పథకాలకు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ వాటి ఫలితాలు మాత్రం ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలిబాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం రూపొందించింది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికి పైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. మరొక పక్క లక్షలాది కోట్లతో గ్రామీణాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి చేపడుతున్న పథకాలు ఎంతో ఫలితాలు ఇస్తున్నాయని, దారిద్ర్యం నుండి వారిని బయటపడేసినట్లు చెప్పుకుంటున్నా పెరుగుతున్న రేషన్‌కార్డులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థచెప్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండటం లేదు. కారణాలు ఏమైనా, కారకులుఎవరైనా ప్రతి వస్తువు ధర అందుకోలేనంతగా పెరిగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం వ్యవసాయ రంగంతోపాటు అన్నిరంగాలపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఎంత భూమి సాగు చేస్తే అంత నష్టం అనే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మరొకపక్క నిరుద్యోగం తాండవిస్తున్నది. ఇంజినీరింగ్‌తోపాటు ఎందరో పట్టభద్రులు ఉద్యోగాలు దొరక్క వీధుల్లో తిరుగుతున్నారు. ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ ఉద్యోగాలు అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. ప్రైవేట్‌రంగంలో పారిశ్రామిక వృద్ధిఎంతగా మందగించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పారిశ్రామిక ప్రగతి లేకుంటే ఉపాధి కల్పన జరగదు. నిరుద్యోగం సగటు మనిషి జీవన ప్రమాణాన్ని రోజురోజుకు క్షీణింపచేస్తుంది. మధ్యతరగతి కుటుంబాలు కూడా తమ ఇంట్లో ఒకరికి అనారోగ్యం సంభవిస్తే పేదరికంలో కూరుకుపోతున్నారు. ఆస్పత్రి ఖర్చులు సగటు మనిషి భరించే స్థాయి దాటిపోయాయి. విద్యఎంత ఖరీదైన వస్తువుగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా దేశంలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెప్తున్నది. ఆర్థికాభివృద్ధితోపాటు వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య సేవల విస్తరణ, విద్య, తదితర అంశాలకు కేంద్రీకరించి పేదరిక నిర్మూలనకు నిర్మాణాత్మక, ఆచరణయోగ్యమైన విధానాలతో కృషి జరగాలి.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెట్రాండ్ రస్సెల్

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

## ప్రజావాక్కు

### అసభ్యకర పోస్టులు పెట్టడం మానండి!

నా భార్య పిల్లలపై దుర్మార్గంగా పోస్టులు పెడుతున్నారని అధికార వైకాపా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వాపోతున్నారు. ఇలాంటి పోకడలను సభ్య సమాజం హర్షించదు. అయితే ఈ పరిణామాలకు ఎవరిని నిందించాలి? చట్టసభలో ప్రతిపక్ష నేత కుటుంబ సభ్యులపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు అసభ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ముఖ్యమంత్రి, శాసనసభాపతి కూడా ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ సదరు సభ్యులకు మరింత ఊతం ఇచ్చారు. ఇవన్నీ ఒక ప్లాన్ ప్రకారం ప్రభుత్వాని న్ని నడుపుతున్న వారు చేస్తున్న తప్పుడు పనులు అని ప్రతిఒక్కరికి తెలుసు. అలాగే న్యాయస్థానం తీర్పులపైకూడా జడ్జీలపై కులంపేరు పెట్టి మరీ అసభ్యకర పోస్టులు పెడితే ఇప్పుడు వారిని రక్షించే వారు లేరు. అన్నీ రిటర్న్‌గిఫ్ట్ రూపంలో వస్తాయి. కాస్త ముందూ వెనుకా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు

ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఆరోగ్య శ్రీ పథకంలో నగదు బదలీ ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన ఆస్పత్రులోని రోగుల తక్షణ చికిత్సలకు ఆటంకంగా మారుతోంది. పేదలునగదు చెల్లించకుండా కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలుపొందాలన్న ఆరోగ్యశ్రీ ప్రకటిత లక్ష్యానికి ప్రభుత్వ నిర్ణయం విఘాతం కలిగిస్తోంది. ఇప్పటివరకు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్సలకు అయ్యే నగదు ఆస్పత్రుల యాజమాన్యాల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమచేసింది. ఇక నుండి రోగి ఖాతాలో వేసే పద్ధతి తీసుకురావాలని, రోగి ఖాతా నండి ఆస్పత్రి బిల్లుచెల్లించే విధానం ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టారు. కానీ ఈ పద్ధతి లబ్ధిదారుల వడపోతలకు, లబ్ధిలో జాప్యానికి దారితీస్తుండడంవలన ఆస్పత్రులలో తక్షణ చికిత్సలు అందించే విషయంలో ఆస్పత్రివర్గాలు అలసత్వం కనబరుస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలి.

-కె.నాగరుజు, హైదరాబాద్

### పుస్తక పఠనం అవసరం

పుస్తక పఠనం చాలామందికి అలవాటు. ప్రతీవ్యక్తి రోజుకి రెండు గంటలయినా పుస్తక పఠనం చేయాలి. పుస్తక పఠనం ద్వారా తెలియని ఎన్నో విషయాలు తెలుస్తాయి. నీవెంత చదివితే నీ అజ్ఞానం భయటపడుతుంది అని సర్వేపల్లెరాధాకృష్ణన్ మాటలు మనకి ఆదర్శం. కానీ నేటి విద్యార్థులు సినిమాలు, షికార్లు, సెల్‌ఫోన్, వగైరాలతో కాలక్షేపంచేస్తున్నారు. పాఠశాలలో గ్రంథాల యాలు ఉండాలి.

-కె.వి. శశిధర్, విశాఖపట్నం

### ఆహార భద్రతపై నిర్లక్ష్యం

ఇటీవలే భారత్ ప్రపంచంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అయితే ఆహార భద్రతాపరంగా మనకు ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి సెప్టెంబరులో విడుదల చేసిన ప్రపంచ ఆహార భద్రతా సూచీలో 113 దేశాల పట్టికలో71వస్థానంలో, ప్రపంచ ఆకలిసూచీలో 101వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటకట్టుకుంది. ఆహార భద్రతపై మన ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య, నిర్లిప్తపూరిత వైఖరికి ఈ ర్యాంకులే నిదర్శనంగా భావించవచ్చు. సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి సాధిస్తున్న మన దేశంలో ఇంకా ప్రజలందరికీ సరిపడినన్ని ఆహార ధాన్యాలు లభించడం లేదు. పైగా ఇంకా ఎన్నో ప్రాంతాలలో ఆకలిచావులు సంభవిస్తుండడం దురదృష్టకరం. ఆహారం కొనుగోలు సామర్థ్యం విషయంలో పొరుగు దేశాలపైన పాకిస్థాన్, శ్రీలంక కంటే భారత్ వెనుకబడిఉంది. మొత్తంగా ఆహార భద్రతలో ఐర్లాండ్, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సమాచార గోప్యత పాటించాలి

ఆధార్ కార్డు వినియోగంపై, డేటా గోప్యతపై తొలి నాటి నుండి ఎన్నో సందేహాలు, భయాందోళనలు వ్యక్తమవుతున్నా వాటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొట్టివేస్తూ వచ్చింది. కిందటి సంవత్సరం డేటా వివిధ సంస్థలకు చేరడంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఆధార్ సర్వర్‌లో సమాచారం, అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశమే లేదని అఫిడవిట్‌లో కూడాపేర్కొంది. దేశంలో వివిధ కోర్టులలో దాఖలైన ఇతర పిటిషన్‌లలో ఆధార్‌డేటా గోప్యతపై పలు భయాందోళనలు వ్యక్తంకావడం సర్వసాధారణమై పోయింది. ఒకపక్క ఆధార్ ఏమాత్రం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగాపేర్కొన్నా, ఆచరణలలో మాత్రం ఆధార్ కార్డు లేక, నెంబరు లేనిదే రోజు గడవని పరిస్థితిని మన ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-ఎన్.మురళీకృష్ణ, భూపాలపల్లిజిల్లా

### ఎవరైతే ఏంటి?

ఏ దేవుడి భక్తులైనా, ఏదేవుడి పేరున్న వారయినా, రంగులు పూసుకునే నటులయినా, బ్యాట్‌పట్టుకునే క్రీడాకారులైనా, ఏరంగానికి చెందిన వారైనా ఎంతటి ప్రేరు ప్రఖ్యాతులు గడించిన వారైనా రాజకీయాల్లో రాణించి పదవులు అధిష్ఠించాలంటె రాజయోగం ఉండాలి. లేకుంటే ఏమీకాలేక, ఏమీచేయలేక వెనుతిరగవలసి వస్తుంది.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎందుకీ ఉత్తభద్రయ్యలు?

**మూణ్ణాళ్ల ముచ్చట పదవుల కాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో, సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు. కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు, అరికట్టే యంత్రాంగం కూడా లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పనిచేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టిభద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి తమ అనుచరులను ఏదోఒక పదవిలో కూర్చోబెట్టే వ్యూహంలో భాగంగా పలురకాల కమిటీల పేరుతో దళారీ వ్యవస్థను పార్టీలు, ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యపాలనకు తూట్లు పొడవడంతో గత రెండు, మూడు దశాబ్దాలుగా లక్షల సంఖ్యలో నాయకులు పెరిగి, చేయడానికి పనులు, నిధులు లేక కిందిస్థాయి నుంచే అవినీతి మితిమీరిపోతున్నది. గ్రామీణ వికాసానికి సంబంధించి నిధులు, నిర్ణయాధికారం ఆయా ప్రాంతాల ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకే పరిమితమై ఉంటే స్థానిక అవసరాలను బట్టి అవి సద్వినియోగం అయ్యే అవకాశాలు ఉండేవి. అందులో కొన్ని పొరపాట్లు జరిగినా మంచి ఫలితాలు సిద్ధించడమే కాదుఅందులో నుంచి మంచి నాయకులు తయారయ్యేవారు. గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగినవారిలో నీలం సంజీవరెడ్డి, జలగం వెంగళ రావు తదితర మహామహులు ఎందరో ఉన్నారు. ఆనాటి పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థులైన నాయకులను ఎందరినో అందించింది. కానీ మూడంచెల విధానాన్ని రద్దుచేసి దానిస్థానంలో ఐదంచెల పద్ధతిని ప్రవేశపెట్టి నిధులు, విధులు చివరకు కూర్చోడానికి సీటు కూడా లేని పదవులు సృష్టించారు. దీనికితోడు ఆస్పత్రి కమిటీని, విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, మార్కెట్ కమిటీలు, దేవాలయ పాలకమండళ్లు, వనరక్షణ సమితులు అంటూ అనేక కమిటీలు నియమించడంతో పల్లకిలు ఎక్కేవారి సంఖ్య అపరిమితంగా పెరిగిపోయింది. వీధికోనాయకుడు, ఇంటికో జెండాలాగా గ్రామాల పరిస్థితి తయారైంది. అధికారం, ఆదాయం లేని కమిటీలకు ఎన్నికలు నిర్వహించడంతో ముఠాలు, ఘర్షణలు జరిగి ఆయా వ్యక్తులు చివరకు పోలీసులను ఆశ్రయించి ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో జరిగే అనేకకార్యక్రమాల్లో వ్యవస్థకు మూల స్తంభాలైన సర్పంచుల ప్రమేయం లేకుండా జరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై వేలకుపైగా సర్పంచులు, అంతేసంఖ్యలో ఉపసర్పంచులు రెండున్నర లక్షల సంఖ్యలో వార్డు మెంబర్లు దాదాపు దిష్టిబొమ్మలుగా తయారయ్యారు. ఇక మండల స్థాయిలో మండలాధ్యక్షుడు, జిల్లాపరిషత్ అధ్యక్షులకు మాత్రమే నిధులు, విధులు, కూర్చోవడానికి ఒక ఆఫీసు, కుర్చీ ఉంటుంది. జెడ్పీటీసీలు, ఎంపిటీసీలకు నిధుల సంగతి దేవుడెరుగు. విధులు ఏమిటో ఇప్పటికీ స్పష్టత లేదు. కనీసం కూర్చోవడానికి ఒక సీటే కాదు కేరాఫ్ అడ్రస్ ఉండదు. మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కలిపి ఆరులక్షల వరకు పదవులు ఉండవచ్చునని అంచనా. ఇకపోతే రాజకీయ పార్టీల్లో పదవులకు అంతే లేకుండాపోయింది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ బూత్ కమిటీలతో మొదలై గ్రామకమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు రాష్ట్రస్థాయి వరకు పరిగణనలోకి తీసుకుంటే లక్షలాది మంది నాయకులు పుట్టుకొచ్చారు. ఉదాహరణకు తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని తీసుకున్నా బూత్ కమిటీ నుంచి రాష్ట్రస్థాయి వరకు దాదాపు లక్షల సంఖ్యలో ఏదో రకమైన పదవుల్లో ఉన్నారు. అలాగే టిఆర్‌ఎస్‌లోనూ, టిడిపిలో, బిజెపిలో పార్టీ పదవుల్లో పెద్దసంఖ్యలోనే ఉన్నారు. ఆ స్థాయిలో కాకపోయినా ఉభయ కమ్యూనిస్టులతోపాటు చిన్నాచితక పార్టీలు అన్నీ కలిపితే లక్షల సంఖ్యలో నాయకులు ఉంటారు. వీరందరికి పని ఉందా? రాజకీయ పార్టీల సభలకు, ఇటీవల విస్తృతంగా జరుగుతున్న పాదయాత్రలకు, సమ్మెలకు ప్రముఖల మహోపన్యాసాలు వినడానికి జనాన్ని తరలించుకువచ్చే పనికి మాత్రం వీరు ఉపయోగపడుతున్నారు. పని, ఆదాయం లేని పదవులపైఎందుకు మొగ్గుచూపుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. గతంలో పరిస్థితి మరోలా ఉండేది. సర్పంచ్ కావాలనుకున్నా, సమితీ అధ్యక్షుడిగా పోటీ పడాలనుకున్నా, ఎమ్మెల్యే కావాలనుకున్నా కొంత వెనుకాముందు ఆలోచించేవారు. తమ అనుభవం, తమ స్థాయి మరిచి ఆశపడేందుకు జంకేవారు. మొదటిసారి సర్పంచ్ అయినవారు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్యే కావాలని మనసులో ఉన్నా ఆ కోరిక బయటపెట్టేందుకు ప్రజలు ఏమనుకుంటారోనని ముందువెనుకా ఆలోచించేవారు. పరిస్థితులు కలిసివచ్చి అలా అయిన వారుఉండవచ్చు. వారి సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చు. ఇందిరా కాంగ్రెస్ అవతరించిన తర్వాత పరిస్థితిలో మార్పు

ఒక్క మాట

వచ్చింది. ఊహించని విధంగా టిక్కెట్లు ఇవ్వడంతో సర్పంచ్‌గా నెగ్గలేనివారు కొందరు ఇందిరమ్మ గాలిలో ఎమ్మెల్యేలుగా కాదు మంత్రులుగా కూడా ఎదిగిపోయారు. దీంతో గ్రామాల్లో సర్పంచ్‌గా నెగ్గలేనివారు సైతం మంత్రిపదవులకు, కేబినెట్‌స్థాయిలో ఉండే కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు ఆశపడడం ప్రారంభమైంది. కొందరు అందులో సఫలీకృతం అయ్యారు. ఇక తెలుగుదేశం ఆవిర్భావంతో మరింత ఊపందుకుంది. ఎలాంటి రాజకీయ అనుభవం, ప్రజాసేవపట్ల అంకితభావం, అవగాహన లేనివారు సైతం నాయకులుగా ఎదిగిపోయారు. అప్పటివరకు సాధారణ జీవితం గడిపేవారు ఎందరో ఊహకు అందని విధంగా అన్నివిధాలుగా పెరిగిపోయారు. సైకిల్‌తో రాజకీయ ప్రవేశం చేసినా కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు సమకూర్చుకోగలిగారు. ఇక టిఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత ఉద్యమకారులు ఎందరో రాజకీయ ప్రవేశం చేసి నాయకులుగా ఎదగగలిగారు. తమకళ్లముందు జరిగిన, జరుగుతున్న మార్పును గమనిస్తున్నవారు ముఖ్యంగా యువత రాజకీయాలవైపు సహజంగానే ఆకర్షితులవుతున్నారు. దీంతో పోటీ పెరుగుతున్నది. నామమాత్రపు పదవులకు కూడా భారీ ఎత్తున పోటీపడుతున్నారు. ఉదాహరణకు ఉపమండల అధ్యక్ష పదవినే తీసుకుందాం. ఆ పదవి కేవలం చెప్పుకోవడానికే తప్ప ఎలాంటి నిర్ణయాధికారం లేనిది. నామమాత్రమైందని అందరికి తెలుసు. మండలాధ్యక్షుడికే చేతినిండా పనిలేదు. సర్పంచులకు, రాజ్యాంగం ప్రకారం ఇవ్వాల్సిన అధికారాలను పాలకులు నేటికీ వారికి ఇవ్వలేదు. ఇక ఉప మండల అధ్యక్షులను, ఉప సర్పంచ్‌లను ఎవరు అడుగుతారు? పనికిరాని, పనిలేని ఈ పదవులకు జరిగినపోటీలు చూస్తే ఆశ్చర్యం కలగకతప్పదు. కుట్రలు, కుతంత్రాలు లక్షలాది రూపాయలు వెచ్చించి ఓట్లకొనుగోళ్లు, కిడ్నాప్‌లు పరిశీలిస్తే ఇదంతా ప్రజాసేవకే అనుకోవడం భ్రమ మాత్రమే. అలాగే కొందరు ఈ పదవులతో తామేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్లు తమకుతామే ఊహించుకొని ఆ స్టేటస్‌ను నిలబెట్టుకోవడంకోసం రకరకాల పనులకు పాల్పడుతున్నారు. చాలావరకు పైరవీకారులుగా మారిపోతున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి వ్యవసాయం, కూలీనాలి చేసుకుంటున్న ఎంతోమంది యువకులు ఈ పదవుల మోజులో పడుతున్నారు. ఫలితంగా అటు వ్యవసాయం చేయడం, కూలిపనిచేయడం, నామూషిగా భావించడం ఈ పదవుల వల్ల అధికారికంగా ఆదాయం లేకపోవడంతో కొత్త అలవాట్లు చేసుకొంటున్నారు. ఇలా ఒకరిని చూసి ఒకరు ఆ దారి పట్టడం కొందరు అధికారులతో చేతులు కలపడంతో అవినీతి కిందిస్థాయి నుంచే మహావృక్షంగా వేళ్లానుకుపోతున్నది. నాకు తెలిసిన వ్యవసాయ కుటుంబం ఉంది. ఉన్న నాలుగుఎకరాలు సాగుచేసుకొని ఉన్నంతలోసుఖంగా ఉండేవారు. తమ వ్యవసాయం చేసుకోవడమేకాదు ఖాళీగా ఉన్నప్పుడు ఎడ్లు, నాగలితో కూలికిపోయేవారు. ఒక రాజకీయపార్టీ వారు తమ వారు ఎవరూ లేకపోవడంతో విధిలేనిపరిస్థితిలో ఆ యువరైతును విద్యాకమిటీ అధ్యక్షుడిగా చేశారు. రెండు పూలదండలు వేసి, పాఠశాలలో ఉన్నత ఆసనంపై కూర్చోబెట్టారు. పెద్దలు శుభాకాంక్షలు తెలపడం, టీచర్లు తమ ముందు కూర్చోవడం, పిల్లలు నమస్కారాలతో ముంచెత్తడంతో తానేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్టు ఆ యువ రైతు ఊహాలోకానికి వెళ్లిపోయాడు. ఇంట్లో వారు కూడా తమవాడు బాగా పెరిగిపోయాడని భావించడంతో వ్యవసాయానికి దూరమైపోయాడు. వచ్చే ఆదాయం లేకుండాపోయింది. రోజూ పొద్దునే తయారుకావడం, మండల కేంద్రానికి వెళ్లడం, ఎమ్మార్వో కార్యాలయం వద్దనో, పోలీసు స్టేషన్ వద్దనో చిన్నచిన్న పైరవీలతో కాలం గడుపుతున్నాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కుటుంబాలు ఈ రాజకీయ మాయలో పడి పతనమవుతున్నాయి. మూణ్ణాళ్ల ముచ్చట పదవులకాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో, సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు. కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు, అరికట్టే యంత్రాంగం లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పని చేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టి భద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు. ●

# మన మనుగడకే 'మానవ హక్కులు'

మిద్దె సురేష్

మానవుని మనుగడకై హక్కులు తప్పనిసరి అవసరం. వ్యక్తి పుట్టుకతోనే స్వేచ్ఛ జీవి ఇతరుల హక్కులకు ఇబ్బంది కలుగ చేయకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిం చవచ్చు. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్- యూడిహెచ్ ఆర్)ను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబరు 10న ప్రకటించింది. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా జరుపుకొంటున్నాం. ఐదేళ్లకొకసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించిన వారికి ఇచ్చే పురస్కారం, అలాగే అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్న వారిని ఈ రోజున సత్కరిస్తారు. ప్రపంచంలో అన్నిప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో, సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు అందరూకలిసి రెండు సంవత్సరాలు కృషి చేసి ఈ మానవ హక్కులు రూపొందించారు. అమెరికాకు చెందిన ఎలీనర్ రూజ్వెల్ట్ అధ్యక్షతన 18మంది సభ్యులతోకూడిన కమిటీ ముసాయిదా బిల్లును ఆమోదించింది. యావత్ దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించింది. దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను మొదటిసారిగా ప్రకటించారు. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండేహక్కు. చిత్రహింసలు, క్రూరత్వం, వెట్టి చాకిరీ, బానిసత్వం, గృహ హింస, మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కు, పూర్తి ఆధారాలు లేకుండా ఏ మానవున్ని నిర్బంధించకుండా ఉండే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో లేదా విదేశాల్లో పర్యటించే హక్కు, మానవ హక్కులు జాతి, లింగ, జాతీయత, భాష, మతం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వాభావి కమైన హక్కులు. మానవ హక్కులలో జీవించే హక్కు ముఖ్య మైనది. స్వేచ్ఛ, బానిసత్వం, హింస, అభిప్రాయం, వ్యక్తీకరణ స్వేచ్ఛ,




పని, విద్యహక్కు మొదలయినవి. ప్రతిఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఈ హక్కులను పొందవచ్చు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం మానవ హక్కులు వ్యక్తులు లేదా సమూహాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రోత్సహించడానికి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక 1976లో అమల్లోకి వచ్చింది. ఒడంబడికను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ప్రయత్నిస్తున్న మానవహక్కులు న్యాయమైన, అనుకూలమైన పరిస్థితుల్లో పనిచేసే హక్కు, సామాజిక రక్షణ హక్కు, తగిన జీవన ప్రమాణాలు, శారీరక, మానసిక శ్రేయస్సు అత్యధిక సాధిం చదగిన ప్రమాణాలకు విద్యాహక్కు, సాంస్కృతిక స్వేచ్ఛ, శాస్త్రీయ పురోగతి, ప్రయోజనాలను పొందడం పౌర రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక మొదటి ఐచ్ఛిక ప్రోటోకాల్ 1976లోఅమల్లోకి వచ్చింది. రెండవ ఐచ్ఛిక ప్రోటోకాల్ 1989లో ఆమో దించబడింది. ఒడంబడిక ఉద్యమ స్వేచ్ఛవంటి హక్కులతో వ్యవ హరిస్తుంది. భారత రాజ్యాంగం మూడవ భాగంలోని ప్రాథమిక హక్కులను ఆర్టికల్ 12నుంచి35 వరకు పొందుపర్చడంజరిగింది. మానవ హక్కుల పరిరక్షణ కోసం 1993 చట్టం తీసుకువచ్చారు. 1993 అక్టోబరు 12నాడు మానవ హక్కుల కమిషన్ ఏర్పడింది. మన దేశంలో మొదటగా మానవ జాతీయ హక్కుల కమిషన్ ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ మానవ హక్కులఉల్లంఘన జరిగినప్పుడు ఫిర్యాదు మేరకు విచారణచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రాథమిక హక్కుల ఉల్లం ఘనను మానవ హక్కుల ఉల్లంఘన అంటారు. మానవ హక్కుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు పనిచేస్తున్నాయి. మానవహక్కుల ఉల్లంఘన మనం నిత్యం మీడియాలో చూస్తుంటాం. ప్రపంచంలో మొదటిసారిగా బ్రిటన్ రాజరికవ్యవస్థకు వ్యతిరేకంగా న్యాయబద్ధపాలన ఉండాలని 1215లో ప్రపంచవ్యాప్తంగా మాగ్నాకార్టా ప్రకటించింది. మానవ హక్కుల పరిరక్షణకై జాతీయ, రాష్ట్రాల మానవ హక్కుల కమిషన్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్ప వచ్చు. రష్యా-ఉక్రెయిన్, సిరియా, ఇజ్రాయిల్, పాలస్తీనా, మయన్మార్, ఇరాన్ వంటి దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రంగా జరుగుతుంది. మానవ హక్కుల పరిరక్షణకోసం ఐక్య రాజ్య సమితి, ప్రభుత్వ సంస్థలతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా నిరంతరం పనిచేస్తున్నాయి. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడే మానవ హక్కులు విజయవంతం అవుతాయి. ●

# జంతువుల పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంవతువుల హక్కుల దినంగా చేయడం ద్వారా మనుషులు, జంతువుల ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతుసంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26నుంచి ఈ చట్టం అమలులోఉంది. భూమి మీద మనుషులతోపాటు ఎన్నోరకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నంఅవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతుజాతులు కనుమరగైపోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతుసంపదను పరిరక్షించడం వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియచేస్తుంది. భారతదేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీప్రాంతాలు రానురాను కనుమరగైపో



తున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులను నరుకుతూ మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతుజాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు, వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడుచెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతుసంపదను పరిరక్షించడానికి భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగారశిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షను 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షణకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటూ లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధిచేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతిఒక్కరిబాధ్యత. జంతువులపట్ల మానవీయంగా ప్రవర్తించడం, ఈస్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం. ●

# ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను రష్యాకు అప్పగించిన అమెరికా

## డీల్‌లో భాగంగా అమెరికా జైలు నుంచి విడుదల

## తిరుగుబాటు సంస్థలకు భారీ ఆయుధాలను విక్రయిస్తాడని బౌట్‌పై ఆరోపణలు

**మాస్కో, డిసెంబరు9:** రష్యాకు చెందిన ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను అమెరికా విడుదల చేసింది. 2008లో బౌట్‌ను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన అమెరికా గురువారం అతణ్ని రష్యాకు అప్పగించింది. ఇందుకోసం రష్యా..అమెరికాకు మధ్య ఓ ఒప్పందం జరిగింది. ఆ డీల్ ప్రకారం బౌట్‌ను విడుదల చేయాలంటే..అమెరికాకు చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారిణి బ్రిట్నీ గ్రినెర్‌ను రష్యా జైలు నుంచి విడుదల చేయాలి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మాస్కో



విమానాశ్రయంలో గ్రినెర్ వద్ద గంజాయి తైలం ఉన్నట్లు గుర్తించిన రష్యా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. డీల్‌లో భాగంగా వాషింగ్టన్ నుంచి ఓ ప్రైవేట్ విమానంలో బౌట్‌ను అబుదాబి తీసుకొచ్చారు. ఓ ప్రైవేట్ జెట్‌లో గ్రినెర్‌ను మాస్కో నుంచి తీసుకొచ్చారు. ఇద్దరు ఖైదీలను ఇరు దేశాల అధికారులు విమానాశ్రయంలోనే పరస్పరం మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగులను రష్యా మీడియా సంస్థలు విడుదల చేశాయి. ఈ రెండు దేశాల మధ్య డీల్ కుదర్చడంలో సౌదీ యువరాజు మహమ్మద్‌బిన్ సల్మాన్, యుఎఇ అధ్యక్షుడు మహమ్మద్‌బిన్ జయేద్ అల్ నహ్యాక్ మధ్యవర్తులుగా వ్యవహరించారు. అయితే, మధ్యవర్తిత్వాన్ని అమెరికా అంగీకరించలేదు. తమ అధికారులే నేరుగా రష్యాతో సంప్రదించినట్లు వైట్‌హౌజ్ పేర్కొంది. విక్టర్ బౌట్(55) గతంలో సోవియట్ సైన్యంలో అనువాదకుడిగా పని చేశాడు. 1967లో తజఃస్థాన్‌లో పుట్టిన బౌట్..సోవియట్ మిలటరీ ఇనిస్టిట్యూట్‌లో విదేశీ భాషల్ని నేర్చుకున్నాడు. సోవియట్ పతనం తర్వాత అంతర్జాతీయ రవాణా వ్యాపారిగా మారాడు. ఆ తర్వాత ఆయుధ వ్యాపారిగా మారాడు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆయుధాలను విక్రయించాడు. ఆయుధాల వ్యాపారం కోసం పలు తిరుగుబాటు సంస్థలతో పరిచయాలు పెంచుకున్నాడు. దాంతో, అతడి ఆయుధాల వ్యాపారం అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, ఇరాక్, సూడాన్, అంగోలా, కాంగో, లైబీరియా, ఫిలిప్పీన్స్, రువాండా, సియార్రో లియోన్‌కు విస్తరించింది. సోవియట్ యూనియన్ ఇంటెలిజెన్స్ సంస్థ జీఆర్‌యు సహకారంతో ఇతడు ఆయుధ వ్యాపారాలు నిర్వహించినట్లు ఆరోపణలున్నాయి. బౌట్‌కు సొంతంగా పెద్ద సంఖ్యలో విమానాలున్నాయి. తొలి మూడు విమానాలను జీఆర్‌యు సమకూర్చింది. ఆ విమానాల ద్వారానే తిరుగుబాటు సంస్థల యుద్ధ క్షేత్రాలకు ఆయుధాలను సరఫరా చేస్తాడు. అయితే, ఇతడు కొన్ని మంచి పనులు కూడా చేస్తాడని చెబుతారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాన్ని సోమాలియాకు తరలించడానికి, ఐరాస ఆహార సహాయాన్ని కాంగోకు చేర్చడానికి కూడా బౌట్ తన విమానాలను వినియోగించాడు. మరోవైపు అల్‌ఖైదా, తాలిబన్లతో ఇతడికి సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. 2008లో బౌట్‌ను పట్టుకునేందుకు అమెరికా భారీ వ్యూహమే రచించింది. అమెరికా అధికారులు తాము కొలంబియాకు చెందిన ఎఫ్‌ఎఆర్‌సి రెబల్స్‌గా బౌట్‌తో పరిచయం చేసుకున్నారు.

కొలంబియాలో అమెరికా హెలికాప్టర్లను కూల్చివేసే ఆయుధాలు కావాలంటూ బేరమాడారు. 2008 మార్చిలో అమెరికాకు చెందిన డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ థాయ్‌లాండ్‌లో బౌట్‌ను పట్టుకుంది. 2010లో అమెరికాకు తరలించింది. 2012లో అమెరికా కోర్టు బౌట్‌కు 25 ఏళ్ల జైలుశిక్ష విధించింది.

ఎఫ్‌ఎఆర్‌సి రెబల్స్‌కు వందల సంఖ్యలో సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్స్, 20 వేల ఎకె 47లను అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకున్నందుకు బౌట్‌కు ఆ శిక్ష విధించినట్లు కోర్టు తన తీర్పులో పేర్కొంది.

# ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ



## ప్రైవేటుబిల్లుగా ఎగువసభలో ప్రవేశపెట్టిన బిజెపి ఎంపి

## ఎంతమాత్రం అనుమతించవద్దంటూ విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఉమ్మడి పౌరస్మృతిపై ప్రైవేటు బిల్లును ఒక బిజెపి సభ్యుడు పార్లమెంటులోప్రవేశపెట్టడంపై విపక్షాలు తీవ్రనిరసన వ్యక్తంచేసాయి. దేశవ్యాప్తంగా ఒకే పౌరస్మృతి ఉండాలని ఈ ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. అయితే రాజ్యసభలో ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. బిజెపి సభ్యుడు కిరోడిలాల్‌మీనా వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని, సభా ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్‌ను ఈ బిల్లు ఆమోదించవద్దని అనుమతించవద్దని ఈ బిల్లు అమలుకు వస్తే దేశ లౌకిక తత్వం దెబ్బతింటుందని వాదించారు. ఈబిల్లుద్వారా జాతీయ తనిఖీ మరియు విచారణ కమిటీ ఏర్పాటుచేసి ఉమ్మడి పౌరస్మృతి రూపకల్పనకు ముసాయిదా తయారీకి నిర్దేశించింది. తద్వారా ఈ యుసిసిని దేశవ్యాప్తంగా అమలుచేసే లక్ష్యంతో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉందని వాదోపవాదనలు మిన్నంటాయి. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ ఈ బిల్లుప్రవేశపెట్టడాన్ని సమర్థించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక సూత్రాలప్రకారం ఈ బిల్లును ఏసభ్యుడైనాసరే లేవనెత్తవచ్చని ఆయన అన్నారు. సభలో ఈ బిల్లుపై చర్చను స్వాగతించాలనికోరారు. ప్రకాష్‌జవ్‌డేకర్ ఈ బిల్లుపై వివరాలిస్తారని, తర్వాత చర్చలుజరగాలని కోరారు. బిల్లుప్రవేశపెట్టే సమయంలోనే విమర్శలు మంచిది కాదని ఈబిల్లును సభలోప్రవేశపెట్టడాన్ని సమర్థిస్తున్నట్లు గోయల్ తెలిపారు. ప్రైవేటుసభ్యుల బిల్లు ప్రభుత్వ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు నిర్వహించిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 63, వ్యతిరేకంగా 23 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో లేరు. ఓటింగ్‌సమయంలో వారు సభలో లేకపోవడం సందేహాలను లేవనెత్తింది. బిల్లును వ్యతిరేకిస్తూ ఎండిఎంకెకు చెందిన వైకో అధికారపక్షంపై విమర్శలతో ధ్వజమెత్తారు. దేశభక్తి అనేది మీ గుత్తాధిపత్యం కానేకాదని అన్నారు. మీకు మెజార్టీ ఉండవచ్చు. ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను మీరు అమలుచేస్తున్నారని, వారు ఇప్పటికే కాశ్మీర్‌ను ఫినిష్‌చేసారని, ఇపుడు దేశంలో అస్థిరతకు విపత్తులకు విచ్ఛిన్నానికి పనిచేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలను ఘోరంగా అవమానించారని, ఈబిల్లును సభలో ఆమోదించకూడదని వైకో పేర్కొన్నారు. ఐయుఎంఎల్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ ఈబిల్లును ఎంతమాత్రం దేశంలో అమలుచేయడానికి వీలులేదని, ఇది ఎంతమాత్రం నేరప్రవృత్తికి సంబంధించిన స్మృతి కాదని ప్రతిచోటా అసహనం పెరిగిపోయిందని, దేశానికి మంచి జరగదని, ఈ బిల్లును వెనక్కితీసుకోవాలనికోరారు. సిపిఐనుంచి ఎలమారమ్ కరీమ్ మాట్లాడుతూ భారత్ ఒక లౌకికవాద రాజ్యమని అనేక ఇతర ప్రాథమిక సూత్రాలుకూడా ఉన్నాయని, కార్మికులకు వేతనాల స్థిరీకిరణ ముఖ్యమని, ఈ ప్రభుత్వం ఎందుకు అమలుచేయడంలేదని, హటాత్తుగా ఈ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టాలని, దేశాన్ని ఈ బిల్లు మంటల్లో దహింపచేస్తుందని కరీమ్ ఆరోపించారు. సిపిఎం సభ్యుడు బికాస్‌రంజన్ భట్టాచార్య మాట్లాడుతూ బిజెపి సభ్యుడు దేశ సమైక్యతకోరుతున్నారా లేక విచ్ఛినాన్ని కోరుతున్నారా అని ప్రశ్నించారు. ఈ బిల్లువల్ల వైవిధ్యం మొత్తం దెబ్బతింటుదన్నారు. దేశం సంక్షోభం ఎదుర్కొంటున్నదని సమైక్యతను పునరుద్ధరించాలని, ప్రజల్లో విభజన తీసుకురావడం దేశాన్ని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురాలేదని ఆయన అన్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన సిపిఎం సభ్యుడు మాట్లాడుతూ ఈబిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. కేరళ సిపిఎం సభ్యుడు వి శివదాసన్ మాట్లాడుతూ ఈబిల్లు మౌలిక స్వరూపం దేశ సమగ్రతనే దెబ్బతీస్తుందని భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాళ్లు, ఇటుకలపై భారత్ నిర్మాణంజరగలేదని, స్వాతంత్ర్యసమరయోధుల స్ఫూర్తితో నిర్మాణంజరిగిందన్నారు. సిపిఎంనుంచి జాన్‌బ్రిట్టస్ మాట్లాడుతూ 21వ లాకమిషన్ యుసిసి ఎప్పటికీ ఆమోదనీయం కాదని, ఆచరణీయం కూడా కాదని స్పష్టంచేసిందని, న్యాయశాఖమంత్రి ముందు ఆ నివేదిక గుర్తుచేసుకోవాలని హితవుచెప్పారు. సమాజ్‌వాదిపార్టీకి చెందిన రామ్‌గోపాల్‌యాదవ్‌మాట్లాడుతూ రాజ్యాంగ మౌలికసూత్రాలకు విరుద్ధంగా ఈ బిల్లు ఉందని, ముస్లింలు తొలుత సవతిసోదరిలను వివాహంచేసుకుంటారని, హిందువుల్లో అది సాధ్యం అవుతుందా ఈ బిల్లును అన్ని వర్గాలకు ఎలా అమలుచేయగరని ప్రశ్నించారు. ప్రజల్లో అపోహాలను పెంచుతుందని యాదవ్ అన్నారు. డిఎంకెనుంచి తిరుచ్చి శివ మాట్లాడుతూ ఈ బిల్లును గతంలో అనేకసార్లు ప్రవేశపెట్టారని, సభ్యుల విజ్ఞప్తిమేరకు చేయలేదని గుర్తుచేసారు. ఈ ప్రైవేటుసభ్యుల బిల్లును ఆమోదిస్తే దేశానికి అతిపెద్దప్రమాదం జరుగుతుందని అన్నారు. చర్చకు అనుమతిస్తే మెజార్టీ ఉంది కదా అని ఆమోదించుకుంటారని, మైనార్టీల భావాలను పట్టించుకోరా అని చెప్పారు. విభజనసమయంలోనే జిన్నా ముస్లింలను పాకిస్థాన్‌కు వచ్చేయాలని కోరారని, అయితే వారు మనదేశంలోనే ఉండిపోయారని, ఆర్థికవ్యవస్థకు ఎంతోచేసారని, దేశంకోసం పోరాటంచేసారని వాటిని విస్మరించలేమన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఎల్ హనుమంతయ్య మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాదం, అతివాద హిందూసిద్ధాంతాలు రెండూ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు. ఇలాంటి అతివాద భావజాలాలను భారత్‌లాంటిప్రజాస్వామ్యదేశాల్లో అనుమతించకూడదన్నారు. టిఎంసినుంచి జవహర్ సర్కార్‌మాట్లాడుతూ ఈ బిల్లు అప్రజాస్వామికమని అనైతికమని ప్రభుత్వం మద్దతుకోసమే ఈ బిల్లు పరోక్షంగాప్రైవేటు బిల్లుగా ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి జెబిమాతర్ హాషిమ్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, ప్రజోపయోగంకోసం బిల్లు ఉండాలని కేవలం ఒక పార్టీకోసం కాదని ఈ బిల్లు అమోదిస్తే దేశంలో శాంతి సామరస్యవాతావరణం దెబ్బతింటుందన్నారు. ఆర్జేడి మనోజ్‌ఝా మాట్లాడుతూ గడచిన ఆరు సందర్భాల్లో వచ్చినా ఈ బిల్లు అనుమతించలేదన్నారు. కుటుంబాలు, గ్రామాలు కూడా విచ్ఛిన్నం అవుతాయన్నారు. ఇది దేశశ్రేయస్సుకోసం నిర్దేశించిన బిల్లుకాదన్నారు. ఎన్‌సిపి ఫౌజియా ఖాన్‌మాట్లాడుతూ కేవలం హిందూముస్లింలమధ్య వివాదాలకోసమే ఈ బిల్లును తెస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన ఇమ్రాన్‌ప్రతాప్‌గర్హి మాట్లాడుతూ రెండు మతాల విభజనకు నిర్దేశించిన బిల్లుగా ఉందని, దేశవిభజనసమయంలో లేని బిల్లు ఇపుడు ప్రవేశపెట్టి అమలుచేయాలనుకోవడం పొరపాటు అని తేల్చిచెప్పారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 243

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,439

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 243 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,439 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,558 మంది కోలుకోగా 4228 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,653కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,107కి చేరగా, 79,87,447 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,959కి చేరింది. అందులో 67,53,953 మంది కోలుకున్నారు. 71,520మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,493కి చేరింది.



# 76వ వసంతంలోకి సోనియా

## ప్రధాని మోడీ, ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలియన్స్ (యుపిఎ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ శుక్రవారం 76వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు ప్రముఖులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు మంచి ఆరోగ్యంతో కూడిన సుదీర్ఘ జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో పాటు పలువురు నేతలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.‘ పుట్టిన రోజు సందర్భంగా యుపిఎ ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు. ఆమెకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా’ అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షిద్ ట్వీట్ చేశారు. యూత్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ బివి కూడా ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. భారత్ జోడో యాత్ర రాజస్థాన్‌లో కొనసాగుతున్న క్రమంలో గురువారం జైపూర్‌కు చేరుకున్నారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. రెండు రోజుల పాటు రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. గురువారం జైపూర్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో సవాయ్ మాధాపుర్‌కు చేరుకున్నారు. షేర్ బాఘ్ హోటల్‌లో శుక్రవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# తరన్, తరన్ బాంబుపేలుడు కేసులో ప్రధాన సూత్రధారి బిక్రమ్ జిత్‌సింగ్ అరెస్టు : ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పంజాబ్‌లో తరన్ తరన్ బాంబు పేలుడు కేసులో సంబంధం ఉన్న ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గురువారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. నేరస్తుల అప్పగింత ఒప్పందం మేరకు ఆస్ట్రేలియాలోని వియన్నా నుంచి బిక్రమ్‌జిత్‌సింగ్‌ను భారత్‌కు అప్పగించిన నేపథ్యంలో అతడిని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఆస్ట్రేలియాలోని లింజ్‌కు చెందిన సంబంధిత అధికారయంత్రాంగం ఇంటర్‌పోల్‌తో సమన్వయం చేసుకుని సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను అప్పగించడంతో, అతడిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించారు. కాగా, ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని పంజాబ్‌లో ఉగ్రదాడులు నిర్వహించాడని ఎన్ఐఎ పేర్కొన్నది. అతడిపై 2019లో ఉగ్రదాడులకు సంబంధించి కేసు నమోదు అయిన తర్వాత దేశం విడిచి పారిపోయాడు. కాగా, అతడిని కస్టడీలోకి తీసుకునేందుకుగాను ఎన్ఐఎ దర్యాప్తు బృందాన్ని ఆస్ట్రేలియాకు పంపింది. బిక్రమ్‌జిత్‌సింగ్‌కు మొహాలి ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయగా ఆ తర్వాత ఇండియన్ రెడ్‌నోటీసు జారీ అయింది. అప్పటి నుంచి పరారీలో ఉన్న సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గత యేడాది మార్చి 22న లింజ్‌లో అదుపులోకి తీసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత అతడి అప్పగింతకు సంబంధిత కోర్టు అనుమతించింది. ఎన్ఐఎ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ అతడి ముఠా సభ్యులు, ఇతరులను ఉగ్ర వాద చర్యలకు ప్రేరేపించడమే కాకుండా వారికి మెరుగైన పేలుడు పదార్థాలను తయారుచేయడం, వాటిని ఉపయోగించడంలో శిక్షణ కూడా ఇచ్చాడు. వివిధ ఊరేగింపులు, నిరసన ఆందోళనల సందర్భంగా అతడు బాంబు దాడులకు పాల్పడడమే కాకుండా, ప్రజల్లో భయోత్పాతాన్ని కల్పించేందుకు ప్రభుత్వ సంస్థలపై కూడా దాడులకు ఇతరులను కూడా ప్రేరేపించేవాడు. డేదా మురద్‌పుర టార్గెట్‌కు కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఇతడేనని ఎన్ఐఎ పేర్కొన్నది.



# కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జంతర్‌మంతర్‌వద్ద ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అఃలభారత కిసాన్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో వందలాదిమంది రైతులు నగరంలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల ఆందోళనలో చనిపోయిన కుటుంబాల రైతు పిల్లలకు పరిహారం చెల్లించాలంటూ వారు డిమాండ్‌చేసారు. వేలాదిగా పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతులు దేశరాజధానికి చేరుకుని జంతర్‌మంతర్‌వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతు చట్టాలు రద్దుచేయాలని కోరిన నిరవధిక ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాల పిల్లలకు పరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి అనుబంధంగా ఉన్న కిసాన్‌కాంగ్రెస్ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడింది. రైతులకు సహాయనిరాకరణ చేస్తోందని రైతు ఉద్యమంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఏడాదిపాటు ఢిల్లీసరిహద్దుల్లో జరిగిన ఆందోళనను నిర్లక్ష్యంచేసిందని దుయ్యబట్టారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సూర్జేవాలా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను పెండింగ్‌లో ఉంచిందని రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. రైతు వ్యతిరేకప్రభుత్వం కావడంవల్లనే కనీసమద్దతుధరను చట్టబద్ధం చేయ లేకపోతోందని ఆయన విమర్శించారు. జంతర్ మంతర్‌కే ఈ ఆందోళనపరిమితం కాదని దేశవ్యాప్తం చేస్తామని ఆయన హెచ్చరించారు. పార్టీనేత అల్కాలాంబా మాట్లాడుతూ రైతులకిచ్చిన ఎంఎస్‌పి చట్టబద్ధత హామీనివిస్మరించిందని పేర్కొన్నారు. ఎఐకెసి జాయింట్ కోఆర్డినేటర్ హర్‌గోవింద్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతమాత్రం సహకరించకపోగా రైతు సమస్యలను అసలు పట్టించుకోవడంలేదన్నారు. కేంద్రం వెంటనే రైతు కుటుంబాలకు పరిహారం విడుదలచేయాలని డిమాండ్ చేసారు. పంజాబ్‌నుంచి వచ్చిన దిలీప్‌సింగ్ మాట్లాడుతూ రైతులు తమకు న్యాయబద్ధంగా చెందాల్సిన హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తారని హెచ్చరించారు.

# హిమాచల్ సిఎం ఎంపిక హైకమాండ్‌కు సవాలే

## పరిశీలకుల ముందు అభ్యర్థుల బలప్రదర్శన

**సిమ్లా, డిసెంబరు 9:** హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారం చేపట్టేందుకు అవసరమైన మెజార్టీస్థానాలు సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించడమే సవాలుగా మారింది. రేసులోనలుగురు అభ్యర్థులు కనిపిస్తున్నారు. 30 ఏళ్లపాటు హిమాచల్‌ను ఏకచ్ఛత్రాధిపత్యంతోపాలించిన వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్‌తోపాటు ఆమెకుమారుడు విక్రమాదిత్యసింగ్‌లతోపాటు సుఖ్వీందర్‌సింగ్‌సుకు, ముఖేష్ అగ్నిహోత్రిలు కూడా రేసులో



ఉన్నారు. ఇక హర్షవర్ధన్‌చౌహాన్‌వంటి వారుకూడా రేసులో నలుచున్నారు. ఇపుడు మూడు వర్గాలకుమ్ములాటగా అంతర్గతంగా హిమాచల్‌కాంగ్రెస్‌లో నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రచీఫ్‌ప్రతిభాదేవిసింగ్‌కు మద్దతుగా పరిశీలకులు బసచేసిన హోటల్‌ముందు బలప్రదర్శన నిర్వహించారు. వారంతాకూడా ప్రతిభాదేవికే మద్దతుపలుకుతూప నినాదాలుచేసారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో చర్చలుజరిపిన తర్వాత ముఖ్యమంత్రిని నిర్ణయించనున్నట్లు సీనియర్‌నేత రాజీవ్‌శుక్లా మీడియాకు తెలిపారు. సిమ్లాలోని ఒబరాయ్ ససిల్‌లో బసచేసిన పరిశీలకులకు తమ బలప్రదర్శనతో ప్రతిభాదేవినే నియమించాలంటూ పట్టుబట్టారు. ఛత్తీస్‌ఘర్‌సిఎం భూపేష్ భాగెల్ ఇతర సీనియర్లు పరిశీలకులుగా వచ్చారు. భాగెల్‌కారును చుట్టుముట్టి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. మరోపక్క సుఖ్వీందర్‌మద్దతుదారులు కూడా హోటల్ బయట గుమికూడారు. సుఖ్వీదర్‌సుఖు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలోకూడా ముఖ్యమంత్రి అభ్యర్థిగా పరిశీలనకు వచ్చారు. తనభర్త వీరభద్రసింగ్‌ప్రతిష్టతో గెలిచిన ఎన్నికలని మరిచిపోవద్దంటూ మరోపక్కప్రతిభాదేవి హెచ్చరిస్తున్నారు. సోనియాజీ అవకాశం ఇస్తే తాను రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించగలనని ఆమెచెప్పారు. సీఎంగా పగ్గాలుచేపట్టాలని వారు ఆదేశించాలని, తనబాధ్యతలను ఎంతో హుందాగాను, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ నిరంతర కృషిచేస్తానిచెప్పారు. వీరభద్రసింగ్‌కుటుంబాన్ని పక్కనపెడతారని భావించలేమని, ఆయనప్రతిష్టతోనే రాష్ట్రంలో 40 స్థానాలు గెలుచుకోగలిగామని ఆమె ఉద్వేగంగా చెప్పారు. వీరిలో సుఖు న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు. ఎన్‌ఎస్‌యుఐనుంచి అంచలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్‌లో ముఠాతత్వంలేదని, వీరభద్రసింగ్ మృతితోనే అది తెరమరుగయిందని ఇటీవలే ఒక ఇంటర్వ్యూలోకూడా స్పష్టంచేసారు. పరోక్షంగా సుఖు ప్రతిభాదేవిని ప్రస్తావించినట్లయింది. రాయల్‌కుటుంబనుంచి వచ్చిన వీరభద్రసింగ్ వైఖరితో ఎప్పుడూ సుఖు విభేదిస్తూనే వచ్చారు. హిమాచల్‌ప్రదేశ్‌యూనివర్సిటీ విద్యార్థిగా ఎన్‌ఎస్‌యుఐను నడిపించారు. రాష్ట్ర యువజనకాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. అయితే మూడుపర్యాయాలు ఎంపిగా పనిచేసిన ప్రతిభాదేవిసింగ్‌కంటే ఆయన వెనుక వరుసలోనే ఉన్నట్లు అంచనా. రాంపూర్‌బుషర్ రాయల్‌కుటుంబానికి చెందినప్రతినిధిగా ప్రతిభాదేవీసింగ్‌కు భారీ మద్దతు ఉన్న మాట కూడా నిజమే. ఆమెభర్త వీరభద్రసింగ్ ఆరుసార్లు సిఎంగాపనిచేసారు. మరో అభ్యర్థి ముఖేష్ అగ్నిహోత్రి కూడా విపక్షనేతగా ఉన్నారు. ఐదోసారి ఎన్నికయిన ముఖేస్‌కూడా సీఎంరేసులో పోటీ ఇస్తున్నారు.

# 65.24కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.55 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,డిసెంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింత పెరుగుతోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 65.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.55 లక్షలమంది చనిపోయారు. మరో 37,439 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.75 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సల్లోనే మగ్గుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.66 లక్షలమంది చనిపోయారు. మరో 7776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది,. రికవరీలు 23.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.68 లక్షలమందిచనిపోయారు. మరో 8929 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.82 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.11కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9547 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.13కోట్లకుపైగా నమోదుకాగామరో 83.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమంది చనిపోయారు. మరో 10,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 8.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.32 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,596 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదయ్యాయి.




## స్వలింగ, కులాంతర వివాహాలకు

# అమెరికా చట్టబద్ధత

## సెనెట్, ప్రతినిధుల సభల్లో ఆమోదం

**వాషింగ్టన్,డిసెంబరు 9:** స్వలింగ వివాహాలతోపాటు కులాంతర వివాహాలకు సైతం రక్షణ కల్పించే బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. సెనేట్‌లో గతనెల ఈ బిల్లు ఆమోదం పొందితే గురువారం ప్రతినిధులసభలోప్రవేశపెట్టారు. స్వలింగ వివాహాలకు సమాఖ్య రక్షణ కల్పించేబిల్లుకు అనుకూలంగా రిపబ్లికన్ చట్టసభ సభ్యులు కొందరు ఓటువేసారు. ఈ చట్టం ఆమోదించినపుడు సభలో సభ్యులు హర్షం ప్రకటించారు. ఈ బిల్లు 1996 వివాహ పరిరక్షణ చట్టాన్ని రద్దుచేస్తోంది. ఈ బిల్లును చట్టంగా మారేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంకోసం పంపించినట్లు సభ ప్రతినిధి వెల్లడించారు. అంతకుముందు సెనేట్‌లో ఈ బిల్లును ఆమోదించారు. ప్రతినిధులసభలో ఈ బిల్లు 258:169ఓట్లతో మెజార్టీ ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు 39 మంది రిపబ్లికన్‌ప్రతినిధులు ఈ బిల్లుకు అనుకూలంగ ఆ ఓటేసారు. ఆ పార్టీకి చెందిన 169 మంది మాత్రం వ్యతిరేకించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారుతోంది. ఆయన ఆమోదం కోసం బిల్లును పంపించినట్లు ప్రతినిధులు ఆయన ఆమోదించినట్లుగానే చట్టంగా మారుతుంది. ఈ బిల్లును గతనెలలోనే సెనెట్ ఆమోదించింది. స్వలింగ, వర్ణాంతర వివాహాలు సమాఖ్య చట్టంలో పొందుపరిచినట్లు బిల్లునిర్ధారిస్తుంది. గతనెలలో సెనేట్ ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించాక వివాహచట్టంకోసంఓ టింగ్ నిర్వహించారు. సెనేట్ డెమొక్రాట్లు, 12 మంది రిపబ్లికన్లు బిల్లుకు సానుకూలం ప్రకటించారు. స్పీకర్ నాన్సీ పెలోసీ మాట్లాడుతూ ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వాన్ని కాపాడేందుకు డెమొక్రాట్ల పోరాటంలో చరిత్రాత్మక ముందడుగు వేస్తున్న వివాహచట్టానికి మద్దతుగా నిలిచానన్నారు.

'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్'తో

## జై కిసాన్ నినాదం సంపూర్ణంగా సాకారం

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయం జీవనాధారంగా 70శాతం రైతులు జీవిస్తున్న రైతుల కన్నీళ్లు తుడిచేందుకు అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ఎస్ ఆవిర్భవించిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో జై కిసాన్ నినాదం సంపూర్ణ సాకారం కానుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల రైతన్నట్లు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని, తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తంగా కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. అదేవిధంగా హరితహారం లాంటి కార్యక్రమాల వల్ల పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ మిగితా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ తరహాలో దేశ వ్యాప్తంగా నూతన పర్యావరణ పాలసీ తేవాల్సిన అవసరం ఉందని కెసిఆర్ ప్రకటించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, పునర్నిర్మాణం, ధ్యేయంగా 21 ఏళ్ల క్రితం కెసిఆర్ నేతృత్వంలో ఏర్పాటైన టిఆర్ఎస్ ఇప్పుడు బిఆర్ఎస్‌గా మారి జాతీయ రాజకీయాల్లో నూతన శకారంభానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ద్వారా దేశ రాజకీయ యవనికపై నూతన అధ్యాయం, ఆవిష్కృతం కావడం ఖాయమని స్పష్టమన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు బిఆర్ఎస్‌యే ప్రత్యామ్నాయమని, బిఆర్ఎస్ వల్లే దేశంలో గుణాత్మక మార్పు సాధ్యమన్నారు.

# దేశంలోనే తెలంగాణది గొప్ప చరిత్ర

- విద్యారంగ పరిరక్షణకు మహాఉద్యమం
- ఎబివిపి జాతీయ ప్రధానకార్యదర్శి యాజ్ఞవల్క్య శుక్ల
- అట్టహాసంగా ప్రారంభమైన ఎబివిపి రాష్ట్ర మహాసభలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణకు గొప్ప చరిత్ర ఉన్నదని, రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు మహాఉద్యమాన్ని నిర్మించాలని ఎబివిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క్యశుక్ల అన్నారు. 41వ రాష్ట్ర మహాసభలు జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాల రామన్న గోపన్న ప్రాం గణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎబివిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.శంకర్, ప్రవీణ్‌రెడ్డిలు, ఏబీవీపి పతాకాన్ని ఆవిష్కరించి సభ లను ప్రారంభించారు. ఈ మహాసభ లకు ముఖ్య అతిథిగా ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల, మను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పద్మభూషణ్ శ్రీయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీ య ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. విదేశీ సిద్ధాం తంతో ప్రభావితమై తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామనే భ్రమతో ఎంతోమంది విద్యార్థుల, యువ కుల జీవితాలను నాశనం చేసిన నక్సలైట్లను ఈ గడ్డ నుండి తరిమివేసిన చరిత్ర తెలంగాణ యువతదని అన్నారు. జగిత్యాల ప్రాంతంలో జాతీయవాద సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించిన రామన్న, గోపన్న, జితేందర్ అన్న, మధుసూదన్‌గౌడ్ లాంటివారు పుట్టిన ఈ గడ్డ ఏబీవీపీ పవిత్ర తీర్థస్థలం లాంటిదని అన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను నిర్వహిం చుకోవడం గర్వకారణమన్నారు.



అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎబివిపి జాతీయ ప్రధానకార్యదర్శి యజ్ఞవాల్క శుక్ల తదితరులు

స్వాతంత్ర్య అనంతరం జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన ఏకైక వ్యక్తి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సామ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమ న్నారు. 50 లక్షలకుపైగా సభ్యులతో అన్ని యూనివర్సిటీల్లో కార్యకలాపాలు నిర్వహి స్తున్న ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని అన్నారు. ఏబివిపి ఉద్యమాల ఫలితంగా విద్యారంగంలో, సామాజిక రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించబడతాయని, నిరుద్యోగం ఉండదని భావిస్తే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియంతృత్వ పాలనతో రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడన్నారు. ఒక్క పోలీస్ ఉద్యోగాలు తప్ప ఏ ఉద్యోగ నియామకాన్ని కూడా చేపట్టలేదన్నారు. భారతీయ విలువలతో కూడిన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తే తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు.

తెలంగాణలో విద్యారంగ సమస్యల పరిష్కారం, ఉద్యోగ నియామకాలు, జాతీయ విద్యా విధానం అమలు కోసం రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ కార్యాచరణను రూపొందించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న పిఎఫ్ఐ లాంటి మతోన్మాద ఉగ్రవాద సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భారత్‌ను శక్తివంతంగా తీర్చిదిద్ది విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలబెట్టడంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీయం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని, అతి పురాతనమైన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1100 మంది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డా.శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, స్వాగత సమితి అధ్యక్షులు వాసం శివప్రసాద్, కార్యదర్శి మ్యాన మహేష్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాలకు విద్యను దూరం చేస్తోన్న కేంద్రం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దేశంలోని బడుగు, బలహీన వర్గాల వారికి విద్యను దూరం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. పాఠశాల విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకారవేతనాలను రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేంద్రం ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని కూనంనేని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా 8వ తరగతి లోపు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను కేంద్రం రద్దు చేయడం సరికాదన్నారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వం నిర్బంధ ఉచిత విద్యను అందిస్తున్నది కాబట్టి స్కాలర్‌షిప్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్న వాదన అర్థరహితమని కూనంనేని మండిపడ్డారు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్‌షిప్స్‌ను రద్దు చేయడం వలన పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్స్ రద్దు చేస్తే డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రను కేంద్రం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లగా కొనసాగుతున్న పథకాన్ని ఇప్పుడు ఆపేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. వెంటనే 8వ తరగతి లోపు విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ ముందుకెళుతోందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికతతో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుంటే తెలంగాణ అభివృద్ధి చెంది ఉండేది కాదని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన అగ్రి సమ్మిట్‌లో మాట్లాడుతూ వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సదుపాయల కల్పనపై దృష్టి సారించారన్నారు. రుణ మాఫీ, రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల కరెంటు, సాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. 2.10 కోట్ల ఎకరాలకు సాగు చేరిందని, ఈ వానాకాలంలో వరి 68 లక్షల ఎకరాలకు చేరుకోవడం రికార్డ్ అని పేర్కొన్నారు. గతంలో ఎకరా భూమి 30 వేల రూపాయల వరకూ ఉండేదని, ఇప్పుడు 20 లక్షల రూపాయలకు తక్కువ లేదన్నారు.

## పడిపోతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో రాష్టలో పత్తి ధరలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. వ్యాపారులు రింగ్ అయి ధరలు తగ్గించి వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అతిపెద్ద మార్కెట్ వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధర 8 వేల రూపాయలకు పడిపోయింది. మూడు రోజుల క్రితం క్వింటా పత్తి ధర 8,300 రూపాయలు ఉండగా, గురువారం 8,100 రూపాయలకు తగ్గిపోయింది. శుక్రవారం మరింత తగ్గి 8,025కు చేరడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యాపారులంతా ఏకమై తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని పలువురు రైతులు వాపోతున్నారు.

## సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజక్ట్ డైరక్టర్ కార్యాలయంలో.. అలాగే జిల్లా ప్రాజక్ట్ డైరక్టర్ కార్యాలయాల్లో కోఆర్డినేటర్స్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్స్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్య డైరక్టర్ నోటిఫికేషన్ నంబర్ 4136/ఎస్ఎస్/టీ1/2022ను జారీ చేశారు. అర్హులైన గెజిటెడ్ ప్రాధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్ దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌ను సూచించారు. దరాఖాస్తులను ఈ నెల 10 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనవరి మొదటి వారంలో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని.. అలాగే జనవరి మొదటి వారంలోనే ఆన్‌లైన్ పరీక్షను సైతం నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్‌ను పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్ పోస్టులకు గెజిటెడ్ హెడ్మాష్టర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హు లుగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇక జిల్లాల్లోని జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్‌తోపాటు అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా స్థాయిలో అయితే గెజిటెడ్ హెడ్మాష్టర్స్‌తోపాటు.. స్కూల్ అసిస్టెంట్స్ కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్కూల్ అసిస్టెంట్స్ ఐదేళ్ల అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అలాగే ఇప్పటికే పనిచేసిన వారు కూడా అర్హులే కాబట్టి వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాల్లో కొత్త జిల్లాల వారీగా పోస్టులున్నాయని.. అలా కొత్తజిల్లాల్లోనే పనిచేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టంచేశారు. దరఖాస్తు రుసుం రూ.600గా నిర్ణయించారు.

## కనుమరుగైన నేతలకు పునరావాస కేంద్రంగా బిఆర్ఎస్

బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశ రాజకీయాలంటూ కెసిఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు పట్టించుకోరని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. తెలగాణలోనే ఏమీ చేయని వ్యక్తి ఒక జాతీయ రాజకీయాల్లో ఏంచేస్తాడంటూ ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్‌ను ఎప్పుడైతే బిఆర్ఎస్‌గా ప్రకటించారో అప్పుడే టిఆర్ఎస్ అస్తిత్వం చచ్చిపోయిందన్నారు. ఆ పార్టీ ఎక్కడ ఉన్నా దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగమేమి ఉండదని పేర్కొన్నారు. కేవలం తన కొడుకు కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి బిఆర్ఎస్ పార్టీ అంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీ, దేశంలోని ఔట్‌డేటెడ్ పార్టీలు, కనుమరుగైన రాజకీయ నేతలకుపునరావస కేంద్రంగా మారుతుందే తప్ప, ఆ పార్టీ చేసేదేమి లేదన్నారు. ఎంతసేపు ప్రధాని నరేంద్రమోడిని, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్న కెసిఆర్ అండ్ బ్యాచ్‌కు గుజరాత్ మోడల్ అంటే ఏమిటో ఇప్పటికైనా అర్థమై ఉంటుంది, ఇప్పటికీ అర్థం కాకుంటే టిఆర్ఎస్ నేతలు, కళ్లుండి చూడలేని కబోదులుగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు. గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు కెసిఆర్ సహా ప్రత్యర్థులు డబ్బు సంచులను పంపినా, రికార్డ్ విక్టరితో అక్కడి ప్రజలు బిజెపిని గెలిపించి చెంప చెల్లు మనిపించారన్నారు. ఇప్పటికైనా ఈ దొంగల ముఠాకు బచ్చి వచ్చి, తెలంగాణ అభివృద్ధి సారించాలన్నారు. దేశంకోసం, ధర్మం కోసం 18గంటలు పనిచేస్తున్న ప్రధాని మోడిమేనియా ముందు, మీ పప్పులు ఉడకవన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ చేసుకున్న ఏ మీ చేసుకున్న విఆర్‌కు తప్పదన్నారు. లిక్కర్ స్కాంలో అవినీతి కేసులలో మీరు జైలుకుపోక తప్పదన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సిమెంట్ లారీ

తాత, మనువరాలు మృతి

**నర్సంపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామశివారులో 365 జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాధం జరిగింది. ఈ ప్రమాదంలో మూడు సంవత్సరాల పాప పూర్ణిమ అక్కడికక్కడే మృతిచెందగా తాత దారావత్ పాట్యాను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందారు. కాగా అతని భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చేర్పించారు. వివరాల్లోకి వెళితే ఆకుల తండాకు చెందిన దారావత్ పాట్యా తన భార్య లక్ష్మి మనుమరాలు పూర్ణిమలకు జ్వరం రావడంతో ఇటుకాలపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యుని వద్దకు టూవిలర్‌పై తీసుకెళ్లి చికిత్స చేయించిన అనంతరం తిరిగి ఇంటికి వస్తుండగా మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఎంహెచ్34పీజీ 3699 నెంబర్ గల లారీ సిమెంట్ లోడ్‌తో వస్తూ వెనుకవైపు నుంచి ఢీకొట్టింది. దీంతో టూవిలర్‌పై వెళుతున్న వారు అటుపక్కనే ఎగిరిపడ్డారు. ఇది గమణించిన స్థానికులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన వారిని పరిశీలించగా చిన్నపాప అక్కడికక్కడే మృతిచెందగా పాట్య లక్ష్మిలను ఆసుపత్రికి తరలిస్తుండగా పాట్యమార్గ మధ్యలోనే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందడంతో ఆకులతండాలో విషాదచాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి నర్సంపేట సీఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు చేరుకొని శవపంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణకు 58 మంది ఎపి ఎక్సైజ్ ఉద్యోగుల ఆప్షన్లు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణకు వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 58 మంది ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఆసక్తి చూపుతున్నారు. వీరంతా ఇప్పటికే తెలంగాణకు వచ్చేందుకు ఆప్షన్లు ఇచ్చారు. ఈ ఆప్షన్ల జాబితాను ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి పంపించింది. ఇందులో జాయింట్ కమిషనర్ నుండి అసిస్టెంట్ కమిషనర్, సూపరింటెండెంట్‌లు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు. కమిషనరేట్‌లో పనిచేస్తున్న వారిలోనూ దాదాపు 20 మంది తెలంగాణకు ఆప్షన్లు పెట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యోగాల్లో చేరేందుకు వీరంతా సిద్ధమ వుతున్నారు.

## ఫార్ములా ఇ-రేస్ నిర్వాహకులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల 11వ తేదీన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాక్‌పై జరగనున్న ఫార్ము లా ఈ రేస్ పురస్కరించుకుని సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ నిర్వాహకులతో శుక్రవారం నాడు భేటీ అయ్యారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ రూంలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వ హిస్తున్న ఫార్ములా ఈ రేస్ లో ఎక్కడా ఎలాంటి అపశృతి దొర్లకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేబట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. పోలీసు శాఖ తరపున భద్రతకు స ంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తామని, 30 నుంచి 35 వేల మంది వరకు సందర్శకులు ఈ రేస్‌ను వీక్షించేందుకు వచ్చే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో పోలీసు శాఖ కు అనుభవం వుందని, నగరంలో అనేక పండగలు, ఊరేగింపుల సమయంలో ఇటువంటివి తమకు అనుభ వమేనని ఆయన వెల్లడించారు. రేస్ కోసం ఏర్పాటు చేసిన 2.8 కిలోమీటర్ల ట్రాక్ చుట్టూ సిసి కెమెరాలను అమర్చామని, ఇదే సమయంలో నిర్వాహకుల తరపున అంబులెన్స్‌లు, అగ్ని మాపక యంత్రా లు, వైద్య బృందాలను సిద్దంగా వుంచాలని కమిషనర్ కోరారు. టికెట్ల విక్రయంలో సరైన వ్యవస్థ వుండేలా చూడాలని, ఎక్కడా గోల్‌మాల్‌కు తావులే కుండా జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, క్రైం అండ్ సిట్ ఉప కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్ శా ంతి భద్రతల డిసిపిలు, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.



ఫార్ములా ఇ-రేస్ నిర్వాహకులతో భేటీ అయిన సిటీ కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రంసింగ్ మాన్, క్రైం అండ్ సిట్‌తోపాటు ట్రాఫిక్ ఇంఛార్జి ఉపకొత్వాల్ ఎఆర్ శ్రీనివాస్ తదితరులున్నారు

## 18న నేషనల్ మీన్స్-కం- మెరిట్ స్కాలర్‌షిప్

ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్(ఎన్ఎంఎంఎస్) పరీక్షను ఈ నెల 18న నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి దరఖాస్తు చేసుకున్న వారు శుక్రవారం నుంచి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ నెల 18న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులు. రాష్ట్రంలో మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 32,899 మంది దరఖాస్తు చేసుకున్నాట్టు కృష్ణారావు తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి సంవత్సరానికి రూ. 12వేల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు స్కాలర్‌షిప్ రూపంలో ఆర్థికసాయం అందుతుంది. గత ఏడాది ఈ పరీక్షకు రాష్ట్రంలో 21,132 మంది రాయగా.. వారిలో 2441 మంది అర్హత సాధించి స్కాలర్‌షిప్‌ను పొందుతున్నారు.

## ఆంధ్రాను మళ్లీ మద్రాస్‌లో కలపండి

బిజెపి ఎంపి అరవింద్ ఎద్దేవా

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రెండు రాష్ట్రాలను కలపాలని ఏపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ స్పందించారు. ఒకప్పుడు ఆంధ్రా, మద్రాస్ నుంచి విడిపోయిందన్నారు. ఏపిని మళ్లీ మద్రాసులో కలపాలన్నారు. సజ్జన రామకృష్ణ ఏమన్న ఎమ్మెల్యేనా, సిఎం జగన్ సలహాదారుని మార్చుకోవాలన్నారు. ఇలాంటి వాళ్లను సలహాదారురుడుగా జగన్ పెట్టుకుంటాడా? మా తెలంగాణపై ఎందుకు పడతారు అంటూ ప్రశ్నించారు. సజ్జల లాంటి సలహాదారుడుని జగన్ ఎలా సలహాదారుడిగా పెట్టుకుంటారంటూ మండిపడ్డారు. తెలంగాణ జోలికి రావోద్దంటూ మండిపడ్డారు.

## జూనియర్ లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు

తెలంగాణ ఇంటర్ విద్య జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫి కేషన్ జారీ చేయించిన ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావుకు తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ కృతజ్ఞతలు తెలిపింది. రాష్ట్రంలో మొదటిసారిగా 1392 జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం శుక్రవారం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్ 22-2022ను జారీ చేసిన నేపథ్యంలో ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పి మధుసూదన్‌రెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం లో 2008లో 1100 జూనియర్ లెక్చరర్ పోస్టు లకు ఉమ్మడి రాష్ట్రంలో నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు మొదటి సారిగా జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారని గుర్తు చేశారు. నోటిఫికేషన్ మూలంగా యూని వర్సిటీలో ఉండేటటువంటి విద్యార్థులకు ఉపయోగపడనుంద న్నారు. ఈ నోటిఫి కేషన్ నిరుద్యోగులకు ఎంతో ముఖ్యమైందన్నారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ సాయం రూ.8 వేలకు పెంపు?

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రైతులకు పంపిణీ చేస్తున్న వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని కేంద్రం ప్రభుత్వం పెంచనుంది. ప్రస్తుతం ఏడాదికి 6 వేల రూపాయలను ఇస్తుండగా, దాన్ని 8 వేల రూపాయలకు పెంచనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించనుంది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ఇప్పటి వరకూ కేంద్రం 12 విడతలుగా నిధులను రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. ఏడాదికి ఇచ్చే 6 వేల రూపాయలను 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తోంది.

## పోలీస్ అభ్యర్థులు మార్కులు కలపాలని ఆదేశాలు ఇవ్వడం హార్షణీయం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమ్స్‌లో తప్పుడు ప్రశ్నలకు ఏడుమార్కులు కలపాల్సిందిగా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆదేశాలు ఇవ్వడం హార్షణీయమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో పలువురు అభ్యర్థులు ప్రారంభం నుంచి నాయకత్వం వహించి తమకు మద్దతుగా పోరాడినందుకు ఆయన్ను కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా అభ్యర్థులకు ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించిన బోర్డు తప్పుడు ప్రశ్నలు ఇవ్వడమే కాకుండా వాటిని తప్పిపుచ్చుకొని అభ్యర్థులు మార్కులు కలపకుండా అన్యాయం చేసిందని దాని 17మంది అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. నిరుద్యోగుల ఆవేదన చూడలేక బిసిసంఘాల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు నిర్వహించి ఏఒక్క నిరుద్యోగి కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని పిలుపునిచ్చాచమని అలాగే దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఆవేదన విన్న కోర్టు మార్కులు కలపాలని ఆదేశాలు ఇవ్వడం అభ్యర్థులకు కొంతమేర న్యాయం జరిగిందని భావిస్తున్నామన్నాని కృష్ణయ్య అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ అభ్యర్థులు చందన, రోజా, సునీత, దివ్య, మల్లేష్, రాజు, శివ, కళ్యాణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# సంక్రాంతి రాకముందే మొదలైన చైనా మాంజా విక్రయాలు

- టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన మాంజా అమ్మకందారు



పాతబస్తీల పతంగుల దుకాణంలో పట్టుబడ్డ చైనా మాంజాను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు.

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సమయంలో పతంగులకు వున్న డిమాండ్ తెలిసిందే. అయితే పతంగులను ఎగురవేసే సందర్భంలో పక్షుల కు హాని కలిగించే చైనా మాంజాను వాడడంపై నిషేధం వుండడం విదితమే. అయితే వీటి విక్రయాలు ప్రతీఏడాది చాటుమాటున సాగుతూనే వుంటు న్నాయి. ఈ ఏడా ది ఇంకా సంక్రాంతి పండగ సంబరాలు ఇంకా మొదలు కాకముందే నగరంలో చైనా మాంజా విక్రయాలు మొదలయ్యాయి. పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ వద్ద బజాజ్ కై ట్స్ పేరిట గల పతంగుల దుకాణంలో చైనా మాంజా విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంపై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీ సు బృందంతో పాటు రైన్‌బజార్ పోలీసులు శుక్రవారం నాడు దాడిచేశారు. ఈ సందర్భంగా దుకాణం యజమాని భగవాన్‌దాస్ బజాజ్ (45)ను విచారించగా ఢిల్లీకి చెం దిన మల్లిరాం అనే వ్యక్తి ద్వారా తాను తక్కువ ధరకు లభించే చైనా మాంజాను కొని విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ సందర్భంగా ఇతని దుకాణంలో 12 లక్షల రూపాయల విలువచేసే చైనా మాంజాను పట్టుకున్నారు. అరెస్టయిన భగవాన్‌దాస్ బజాజ్ పతంగులు, మంజాల తయారీలో పేరుపొందిన వ్యాపారి. రాష్ట్ర వ్యాప్తంగా ఇతనికి వ్యాపార లావాదేవీలున్నాయి. అయితే ప్రమాదకరైన సింథటిక్ నైలాన్ దారంతో తయారవుతున్న చైనా మాంజాను ఇతను కొంటూ తక్కువ ధరకు అమ్మసాగాడు. దీనివల్ల పక్షులకు ప్రాణంతకంగా మారుతోంది. అనేకసార్లు చైనా మాంజాకు చిక్కి పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయి. కాగా పట్టుబడ్డ నిందితుడిని, చైనా మాంజాను త దుపరి విచారణ నిమిత్తం రైన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

## అయిదేళ్లలో ప్రధాని మోడీ విదేశ పర్యటనల

# ఖర్చు రూ.239 కోట్లు

### కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ గత అయిదేళ్ల కాలంలో వివిధ దేశాలలో పర్యటన కోసం ప్రభుత్వం రూ.239 కోట్లు ఖర్చు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ వెల్లడించారు. గడిచిన అయిదేళ్లలో మోడీ విదేశీ ప్రయాణాలు, వాటికైన ఖర్చులకు సంబంధించిన వివరాలను తెలపాలని సభ్యులు అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో ఆయన లిఃతపూర్వక సమాధానమిచ్చారు. అయిదేళ్లలో ప్రధాని మొత్తం 36 విదేశీ పర్యటనలు చేశారు. అందులో 31 పర్యటనలకు బడ్జెట్ నుంచి ఖర్చు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నవంబర్ 2017లో ప్రధాని మోడీ తొలుత ఫిలిప్పీన్స్‌లో పర్యటించారు. 2021లో బంగ్లాదేశ్, అమెరికా, బ్రిటన్, ఇటలీ పర్యటనలు చేశారు. 2019 సెప్టెంబరు 21 నుంచి 28 తేదీల్లో మోడీ చేసిన అమెరికా పర్యటన కోసం అత్యధికంగా రూ.23 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం తెలిపింది. ఇక ఈ యేడాది సెప్టెంబర్ 26,28వ తేదీల్లో జపాన్ పర్యటనకు అత్యల్పంగా రూ.23 లక్షలు ఖర్చయినట్లు పేర్కొంది. కాగా, వివిధ దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు స్థానిక, అంతర్జాతీయ స్థాయిలో భారత కార్యకలాపాలను విస్తరించడమే ప్రధాని విదేశీ పర్యటనల లక్ష్యం అని విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ చెప్పారు. దేశ ప్రయోజనాలతోపాటు విదేశాంగ విధాన లక్ష్యాలను చేరుకునేందుకు ఇటువంటి పర్యటనలు ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

## కోర్టు ఉత్తర్వులు అంటే అధికారులకు చులకనా?

### మున్సిపల్ ముఖ్యకార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్దరణలో జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారంనాడు హైకోర్టులో హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్దరణకు సంబంధించి విచారణ జరిగింది. విచారణకు ఆర్థిక,పర్యాటక శాఖ కార్యదర్శులు, జిహెచ్ఎంసీ కమిషనర్ హాజరయ్యారు. విచారణకు హాజరుకాని మున్సిపల్ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులు అంటే అధికారులకు చులనకగా ఉందా అని హైకోర్టు ప్రశ్నించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి జైలుకు పంపిస్తామని ఆగ్రహించింది. జీతాలు, సౌకర్యాలు నిలిపివేస్తే కదలిక అదే వస్తుందని వ్యాఖ్యానించింది. తదుపరి విచాణకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శితో పాటు సిఎస్ కూడా హాజరుకావాలని ఆదేశించింది. అయితే హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్దరణపై విచారణను ఈనెల 23కి వాయిదా వేసింది.

## మూడు వారాల్లో 500 పాస్‌పోర్టు మేళాలు

### విదేశాంగశాఖ సహాయమంత్రి మురళీధరన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్రంలో 2014లో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి పాస్‌పోర్టు సేవల్లో దాదాపు 500 శాతం పెరుగుదల నమోదైందని విదేశాంగశాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. పాస్‌పోర్టుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడానికి విదేశాంగశాఖ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో పాస్‌పోర్టు మేళాలపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు 234 పాస్‌పోర్టు మేళాలు నిర్వహించామని, రానున్న మూడు వారాల్లో 500 మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దాదాపు 3 కోట్ల 20 లక్షలమంది భారతీయులు లేదా భారత సంతతివారు విదేశాల్లో నివసిస్తున్నారని ఆయన తెలిపారు. విదేశాంగశాఖ తరఫున వారందరికీ సేవలు అందుతున్నాయన్నారు. గత 8 ఏళ్లలో పాస్‌పోర్టు సేవలు 500 శాతంమేర మెరుగుపడ్డాయన్నారు. 2014కు ముందు పాస్‌పోర్టులు జారీచేసే కార్యాలయాల సంఖ్య 110 ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 550కి చేరుకుందని తెలిపారు. పాస్‌పోర్టుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్పెషల్ డ్రైవ్‌లు, వారాంతాల్లో మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# భారత్ కేవలం ఓ మిత్ర దేశం మాత్రమే కాదు

### ● స్వతంత్ర వ్యూహం ఉన్న మహాశక్తి : అమెరికా ప్రశంస

**వాషింగ్టన్, డిసెంబరు 9 :** భారత్ అమెరికాకు కేవలం ఓ మిత్ర దేశం మాత్రమేకాదు..మరో మహాశక్తివంతమైన దేశమని వైట్‌హౌజ్ ఆసియా సమన్వయకర్త కర్ట్ క్యాంప్‌బెల్ కొనియాడారు. గత 20 ఏళ్లలో అమెరికా..భారత్ మధ్య సంబంధాలు బలపడినస్థాయిలో మరే దేశంతోనూ ద్వైపాక్షిక సంబంధం బలపడలేదని ఆయన స్పష్టం చేశారు. తన దృష్టిలో 21వ శతాబ్దంలో అమెరికాకు అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక బంధం భారత్‌తోనే ఉంటుందన్నారు. ఆస్పెన్ సెక్యూర్టీ ఫోరమ్ సమావేశంలో ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా స్పందించారు.

ఇరు దేశాల ప్రజల మధ్య బంధం బలపడేలా సాంకేతికత, ఇతర అంశాల్లో భారత్‌లో అమెరికా మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సి ఉందని ఆయన సూచించారు. భారత్‌కు భిన్నమైన వ్యూహాత్మక లక్షణం ఉంది. అది కేవలం అమెరికా మిత్ర దేశంగా మాత్రమే ఉండబోదు, మరో గొప్పశక్తిగా స్వతంత్రంగా ఉండాలన్న ఆకాంక్షతో ఉన్నదని మన విదేశాంగ విధానాన్ని క్యాంప్‌బెల్ విశ్లేషించారు. వివిధ అంశాల్లో ఇరు దేశాల బంధం బలపడటానికి చాలా కారణాలున్నాయి. అయితే, ఒక లక్ష్యంతో పని చేయాల్సిన బంధమని తాను నమ్ముతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖగోళ విజ్ఞానం, విద్య, పర్యావరణం, సాంకేతిక రంగాలు ఏవైనా..ఇరు దేశాలు కలిసి కృషి చేయాల్సి ఉన్నదని ఆయన సూచించారు.

గత 20 ఏళ్లలో ఇరు దేశాల బంధంలో చాలా అడ్డంకులను తొలగించుకున్నాం. అందుకోసం ఇరువైపులా లోతుగా కృషి చేశామని ఆయన వ్యాఖ్యానించారు. ఇరు దేశాల సమాజాల మధ్య ఉన్న సమ్మేళనాలను లోతుగా విశ్లేషించుకుంటే ఇది అర్థమవుతుందన్నారు. భారత్, అమెరికాల బంధం చైనాను ఆందోళనకు గురి చేయడానికి కాదని క్యాంప్‌బెల్ స్పష్టం చేశారు. ఇది సమిష్టి కృషి ప్రాముఖ్యాన్ని రెండు దేశాలు లోతుగా అర్థం చేసుకోవడం వల్ల ఏర్పడిందని ఆయన తెలిపారు. క్వాడ్ విషయంలో తాను సానుకూలంగా ఉన్నానని ఆయన తెలిపారు. అది అనధికార వేదికగా



మారినా..తమ నాలుగు ప్రజాస్వామిక దేశాల మధ్య బంధం బలపడటానికి ఇంకా చాలా మార్గాలున్నాయన్నారు. క్వాడ్(క్వాడ్రీలేటరల్ సెక్యూర్టీ డయలాగ్) అనేది అమెరికా, ఆస్ట్రేలియా, భారత్, జపాన్ దేశాల కూటమి.

## పార్లమెంటులో ప్రవేశపెట్టిన కీలక బిల్లులు

### ఇంధన సంరక్షణ బిల్లు, ఎస్టీ జాబితా సవరణ బిల్లుల ప్రతిపాదన

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పార్లమెంటులో ఇంధన సంరక్షణ సవరణ బిల్లును గురువారం రాజ్యసభలోప్రవేశపెట్టారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ శాఖమంత్రి ఆర్‌కెసింగ్ బిల్లును ప్రనవేశపెట్టారు. శిలాజ ఇంధన సామర్థ్యం 42శాతంగా ఉందని మొత్తం ఇంధన ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేదన్నారు. పెట్రోలియం శుద్ధితో హైడ్రోజెన్‌ను సహజవాయువునుంచి తీస్తున్నామని ప్రస్తుత బిల్లుద్వారా సహజవాయువును స్వచ్ఛత పెంచడం, కర్బనుద్గారాలను తగ్గించే లక్ష్యంతో తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్లు అమలుకువస్తే ఇకపై హైడ్రోజెన్ గ్యాస్‌ను వినియోగించు కోవచ్చున్నారు. సహజవాయువు నుంచి అమ్మోనియాను ఉత్పత్తిచేసుకోగలుగుతామని, ప్రస్తుతం అమ్మోనియా, సహజవాయువు రెండింటినీ దిగుమతిచేసుకుంటున్నామని, వీటిని తగ్గించి స్వయం సమృద్ధిసాధనకోసం గ్రీన్‌హైడ్రోజెన్ వినియగం పెంచాలని నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. అందువల్లనే సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకున్నతర్వాతనే బిల్లును ఆమోదించడంజరుగుతుందని ఆర్‌కెసింగ్ తెలిపారు.



అదేవిధంగా తమిళనాడు, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాల సవరణకు ఆమోదం తెలుపుతూ బిల్లును ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని ఎస్టీ ఉత్తర్వులు 1950 ప్రకారం ఈ సవరణలు తెచ్చినట్లు గిరిజన శాఖమంత్రి అర్జున్‌ముండా తెలిపారు. ఈబిల్లులను మంత్రి స్వయంగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కొండప్రాంతాల్లో నివసించే నరికోరవన్, కురువిక్కరన్ తెగలను కూడా ఎస్టీజాబితాల్లోచేర్చాలన్న ప్రతిపాదనలతో బిల్లును ప్రవేశపెట్టారు. 1965నుంచి వీరిని ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్ ఉందని, లోకూర్‌కమిటీ కూడా సిఫారసులుచేసిన అంశాన్ని కేంద్ర మంత్రి లోక్‌సభలో వివరించారు.

## యుద్ధాన్ని ఆపాలా? వద్దా? నిర్ణయం జెలెన్‌స్కీదే : రష్యా

**మాస్కో, డిసెంబరు 9 :** యుద్ధాన్ని ఆపాలా..? వద్దా..? అనేది నిర్ణయించుకోవాల్సింది ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీయేనని రష్యా స్పష్టం చేసింది. ఆయన కావాలనుకుంటే రేపే యుద్ధం ముగుస్తుందని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. అమెరికాకు చెందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి బ్రిట్నీ గ్రైనర్‌ను రష్యా విడుదల చేసింది. ఖైదీల మార్పిడి ఒప్పందంలో భాగంగా రష్యాకు చెందిన ఆయుధాల వ్యాపారి విక్టర్ బౌట్‌ను అమెరికా విడుదల చేయడంతో గ్రైనర్‌ను ఆమె స్వదేశానికి రష్యా పంపింది. ఈ సందర్భంగా డిమిత్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా షరతులను ఉక్రెయిన్ అంగీకరిస్తే యుద్ధం ఆపేస్తామని ఎప్పటినుంచో చెబుతున్నారు. అందుకు జెలెన్‌స్కీ ఒప్పుకోనందున యుద్ధం కొనసాగుతోంది. రష్యా షరతుల్లో ఒకటి..క్రిమియాను రష్యాలో అంతర్భాగంగా ఉక్రెయిన్ గర్తించాలి. అందుకు జెలెన్‌స్కీ అంగీకరించలేదు. రష్యా షరతులు అంగీకరించకపోగా, రష్యాకే జెలెన్‌స్కీ షరతులు పెడుతున్నారు. రష్యా ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి తమకు అప్పగించాలని, అప్పుడే యుద్ధం ముగుస్తుందని జెలెన్‌స్కీ అంటున్నారు. దాంతో, ఈ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఈ యుద్ధం సుదీర్ఘంగా సాగుతుందని ఇప్పటికే వ్యాఖ్యానించారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 93 వేలమంది రష్యా సైనికుల్ని చంపేశామని ఉక్రెయిన్ సైన్యం చెబుతోంది. తాజాగా 24 గంటల్లో 340మంది రష్యా సైనికుల్ని చంపేశామని తెలిపింది.

## రాంపూర్‌లో రీపోలింగ్ నిర్వహించాలి

### సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ డిమాండ్

**లక్నో, డిసెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి రీపోలింగ్ నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత అఃలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ఎన్నిక పోలింగ్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. దాంతో, తిరిగి ఎన్నిక నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను అఃలేష్ కోరారు. ఎస్పీకి చాలా ఏళ్ల నుంచి కంచుకోట లాంటి రాంపూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచింది. ద్వేషపూరితప్రసంగం కేసులో ఎస్పీ అగ్రనేత ఆజంఖాన్‌పై అనర్హత వేటు పడటంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నికల అనివార్యం అయింది. ఇక తాజా ఎన్నికలో బిజెపి అభ్యర్థి అకాష్ సక్సేనా 33 వేల ఓట్ల మెజారిటీతో ఎస్పీ అభ్యర్థి అసిమ్ రాజాపై గెలుపొందారు. ఈ సెగ్మెంట్‌లో బిజెపి విజయం సాధించడం ఇదే తొలిసారి. 1980 నుంచి ఆజంఖాన్, కుటుంబసభ్యులే ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కానీ, ఈ సారి మాత్రం ఫలితం తలకిందులైంది. అయితే ఈ ఉప ఎన్నిక సక్రమంగా జరగలేదని అఃలేష్ ఆరోపించారు. పోలింగ్ సమయంలో తాము రాష్ట్ర ఎన్నికల సంఘానికి పదేపదే ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధ పడ్డామని అన్నారు. ఈ నియోజకవర్గంలో కేవలం 30 శాతానికిపైగా పోలింగ్ శాతం నమోదయింది. తమ పార్టీ మద్దతుదారులను ఓటు వేయడానికి పోలీసులు, ఇతర అధికారులు అనుమతించకపోవడమే దీనికి కారణమని సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. ఎన్నికల కమిషన్ వీటన్నింటిని పరిశీలించకపోతే మనం ఎవరిపై విశ్వాసం ఉంచాలి? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మా మద్దతుదారులను అవమానించింది. కొందరిపై దాడి కూడా చేశారు. ఓటు వేయకుండా అడ్డుకున్నారు అని అఃలేష్ ఆరోపించారు. అయితే ఎస్పీ చేసిన ఆరోపణలను యూపి ప్రభుత్వం ఇదివరకే ఖండించింది. తమ ప్రభుత్వం, రాంపూర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉప ఎన్నిక స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగిందని పేర్కొంది.

## కాంగ్రెస్ ఓటు బ్యాంకును చీల్చడానికే కెసిఆర్‌ను వాడుకుంటున్న బిజెపి

### కేసులు పెండింగ్‌లో ఉంటే ఇసి టిఆర్ఎస్ పేరును ఎలా మారుస్తుంది?: రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు యత్నిస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకనే ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలను... కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు ఖండించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ కేంద్రంలో నిర్వహించిన శిబిరాన్ని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు బ్లాక్‌డేగా... కెసిఆర్ మార్చారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. శిబిరంలో రక్తదానం చేసిన 1065 మందికి రేవంత్‌రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో... స్థానిక కార్పొరేటర్ విజయరెడ్డి కేక్‌ను కట్ చేసి సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### 100 ఎంపీ సీట్లు లక్ష్యంగా ..

≫కర్ణాటక తరహాలోనే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు కూడా బిఆర్ఎస్ తరఫున అభ్యర్థులను ప్రకటించవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికల్లో తెలుగువారు ఎక్కువగా ఉండే వివిధ రాష్ట్రాల్లో బిఆర్ఎస్ తరఫున అభ్యర్థులను ప్రకటించవచ్చునని తెలుస్తోంది. వివిధ రాష్ట్రాల సిఎంలతో, పార్టీల అధినేతలతో ఉన్న సంబంధాలను బట్టి తెలుగువారి ఓట్లను రాబట్టుకునేందుకు బిఆర్ఎస్ తరఫున అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. వంద లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేలా ప్రణాళిక రూపొందించనున్నారు. మహారాష్ట్రలో ప్రధానగా ముంబాయిలో తెలుగువారు పెద్ద సంఖ్యలో ఉంటారు. అలాగే గుజరాత్ సూరత్‌లో తెలుగువారు ఎక్కువ సంఖ్యలో ఉంటారు.

### 21 ఏళ్ల టిఆర్ఎస్ ప్రస్థానానికి ఘనంగా ముగింపు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు పునర్నిర్మాణమే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) 21 ఏళ్ల ప్రస్థానానికి ఘనమైన ముగింపు లభించింది. నాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పాటైన టిఆర్ఎస్ ఆ లక్ష్యాన్ని ముద్దాడి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లే దేశాన్నీ అభివృద్ధి చేసేందుకు భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)గా మారిపోయింది. టిఆర్ఎస్ పేరుతో రాష్ట్ర రాజకీయాల్లో 21 ఏళ్ల ప్రస్థానాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన టిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్... ఇప్పుడు బిఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాల్లోనూ సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ముందుకువెళ్తున్నారు. 21ఏళ్ల టిఆర్ఎస్ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు, తిరుగులేని విజయాలు ఆ పార్టీ ఖాతాలో ఉన్నాయి.

### బిఆర్ఎస్ జెండాలో కారు గుర్తు లేదు

బిఆర్ఎస్ జెండా కూడా గులాబీ రంగులోనే ఉంది. జెండాలో తెలంగాణ పటం స్థానంలో భారతదేశ చిత్ర పటాన్ని ఉంచారు. జై తెలంగాణకు బదులుగా, జై భారత్ అని పేర్కొనా న్నరు. జెండాలో కారు గుర్తు కనిపించలేదు. చిన్నచిన్న మార్పులతో బిఆర్ఎస్ జెండాను పాత జెండా(టిఆర్ఎస్)ను పోలే విధంగానే రూపొందించారు.

### ప్రగతిభవన్ వద్ద కెసిఆర్‌కు శోభ, కవిత స్వాగతం

టిఆర్ఎస్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీని ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ సతీమణి శోభ, వారి కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హారతి ఇచ్చి స్వాగతం పలికారు.

## మెట్రో-2కు శ్రీకారం

≫ వాతావరణం ఇక్కడ ఉంటుందన్నారు. భూకంపాలు రాకుండా భూగోళంపై సురక్షితంగా ఉండే సిటీ హైదరాబాద్ అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమైక్య పాలకుల నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్ వెనుకబడిందని, సమగ్రత అనేది లేకుండా చాలా విషయాల్లో బాధలు అనుభవించామన్నారు. ఆనాడు కరెంట్ కోసం ఇందిరా పార్కు వద్ద పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేశారన్నారు. నాడు మంచినీటి బాధలు కూడా కండ్లారా చూసినమని, నేడు పరిష్కరించుకున్నామన్నారు. హైదరాబాద్‌లో 40 అంతస్తులు, 60 అంతస్తులు ఆకాశ హర్మ్యాలు కూడా కడుతున్నారని, టిఎస్ బీపాస్‌తో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం బాగా పుంజుకున్నదన్నారు. ఎయిర్‌పోర్టులో కూడా ట్రాఫిక్ పెరిగిపోవడంతో రెండో రన్‌వే కూడా నిర్మించబోతున్నామన్నారు. నేడు రూ.6,250 కోట్లతో 31 కిలోమీటర్ల దూరం మెట్రోను మనమే కట్టుకుంటున్నామని, భవిష్యత్తులో, ఔటర్ రింగ్ రోడ్ వరకూ మెట్రో రైలు విస్తరణ చేస్తామని తెలిపారు. వరల్డ్ బెస్ట్ గ్రీన్ సిటీ, బెస్ట్ లివబుల్ సిటీ అవార్డులు కూడా వచ్చినాయని, దేశంలో నిజమైన కాస్మోపాలిటిన్ సిటీగా మారడం మనకు గర్వకారణమన్నారు.

### అదనపు సమాచారం

మైండ్ స్పేస్ జంక్షన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 31 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 26 నిమిషాల్లో ప్రయాణించేలా హైదరాబాద్ మెట్రో రైల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెట్రో నిర్మాణాన్ని చేపట్టింది. ఈ మెట్రో మార్గంలో పిల్లర్లతో పాటు రెండున్నర కిలోమీటర్ల మేర భూగర్భంలో రైలు మార్గాన్ని కూడా నిర్మించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు వెంట నిర్మించే ఈ మెట్రో మార్గంలో 120 కి.మీ. వేగంతో ప్రయాణించేలా ఎయిరో డైనమిక్ టెక్నాలజీని వినియోగించ నున్నారు. ప్రస్తుత మెట్రో స్లేసన్ల కంటే ఎయిర్‌పోర్టు మెట్రో స్టేషన్లు క్లోజ్డ్ సర్క్యూట్‌తో ఉంటాయి. రైలు వచ్చినప్పుడే ప్లాట్‌ఫాం గేట్లు తెరుచు కొంటాయి. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు 9 స్టేషన్లు ఉంటాయి. కార్గో లైన్, ప్యాసింజర్ లైన్ వేర్వేరుగా ఉంటాయి. మూడేండ్ల కాలంలో ఈ ఎయిర్‌పోర్టు మెట్రో కారిడార్ నిర్మాణ ప్రాజెక్టును పూర్తి చేస్తారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

1) CE(R&B) D&P, LWE, RSW, QC, Admn & RR నిట్ నెం.2050/38/3వ పిలుపు/CE(D&P, LWE, RSW, QC, Admn & RR)/LWE/EE/DEE/AEE2/2022-23, తేది: 07.12.2022 ద్వారా దిగువ పనులకు RCPLWEA పథకం క్రింది 2022-23 సం॥నికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. (ఎ) ములుగు జిల్లాలో (2) నెం.ల రోడ్డు పనులు (బి) ములుగు జిల్లాలో (1 నెం.) వంతెన పనులు, 2) స్వీకరణకు చివరి తేది 19.12.2022న సా.4.00 గం.లు. టెండరుదారులు https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/- చీఫ్ ఇంజనీరు (R&B) తరఫున
DIPR.No.2585-DP/CL/Advt/1/2022-23, తేది: 09.12.2022

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్
జగిత్యాల కార్యాలయం

టెండరు ప్రకటన నం. DB3/11/DPRE-J/2022-23, తేది: 01.12.2022. పనుల సంఖ్య: (10) దిగువ సంతకందారునిచే జగిత్యాల జిల్లాలో మెట్‌పల్లి వద్ద స్మశాన వాటికకు ప్రహరీగోడ నిర్మాణం. మొత్తం ECV: రూ.79.42 లక్షలు. బిడ్ ముగింపు తేదీ: 12.12.2022. తదుపరి వివరాలు జగిత్యాల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. ఇ.మెయిల్ ఐడి:prjgl@yahoo.com.

సం/-. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ జగిత్యాల జిల్లా.
DIPR.No.2578-DP/CL/Advt/1/2022-23 తేదీ: 09.12.2022


# తెలంగాణలో పెరుగుతున్న గన్ కల్చర్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతుండడం అటు పోలీసులకు ఇటు ఆయా ప్రాంతాల ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. శివా ర్లలోని నాగోల్‌లో ఇటీవల ఒక నగల దుకాణంపై కొందరు దుండగులు దాడిచేసి కాల్పులు జరిపి భారీగా దోపిడికి పాల్పడడం తెలిసిందే. అయితే ఈ కేసులో నిందితు లను పోలీసులు స్వల్ప వ్యవధిలోనే అరెస్టు చేయడం, దోపిడికి గురైన సొత్తును జప్తు చేయడం విశేషం. ఈ ఘటనకు ముందు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలోనూ తు పాకి సంస్కృతి పెచ్చరిల్లడం గమనార్హం. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రంగారెడ్డి, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలలో చోటుచేసుకున్న మూడు కాల్పుల ఘటనలో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హత్యకు గురవగా మిగతా ఘటనల్లో ఇద్దరు గాయపడ్డారు. మూడు ఘటనల్లోనూ నిందితులు వాడిన తుపాకులు బిహార్, ఉత్తరప్రదేశ్‌లోనే కొనడం గమనార్హం. మూడు ఘటనల్లో కాల్పులకు పాల్పడ్డ నిందితుల్లో ఇద్దరికి ఎలాంటి నేరచరిత్ర లేక పోగా వారంతా బొమ్మ తుపాకులు కొన్నట్లు అక్రమంగా తుపాకులు కొని దర్జాగా జేబులో పెట్టుకుని తిరగడం దేశంలోనే ఉత్తమ పోలీసింగ్ అవార్డు అందుకున్న తెలంగాణ పోలీసు విభాగానికి సవాల్‌గా నిలిచిందని చెప్పాలి.

ఉమ్మడి ఎపి హయాంలో అక్రమ తుపాకుల హల్‌చల్ వున్నా తెలంగాణలో వీటి వాడకం పెద్దగా వుండేది కాదు. రాయలసీమ, కోస్తా ఆంధ్రలో వీటి వినియోగం ఎకు వ్వగా వుండగా తెలంగాణలో కొన్నిచోట్ల మాత్రమే వుండేది. అప్పట్లో నక్సల్స్ ప్రభావితం గల ప్రాంతాలలో కొందరు నాయకుల వద్ద పనిచేసే అనుచరులతో పాటు పో లీసు ఇన్‌ఫార్మర్ల వద్ద అక్రమ తుపాకులు వుండేవి. బాబరీ మసీదు విధ్వంసం తరువాత ఐఎస్ఐ మిలిటెంట్లు తెలంగాణలో కొన్నిచోట్ల పాగా వేసిన సమయంలో వారి వ ద్ద పలుమార్లు అక్రమ తుపాకులు పట్టుబడ్డాయి. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్, బిహార్, నేపాల్ నుంచి హైదరాబాద్‌కు అప్పట్లో ఏకంగా స్టెన్ గన్‌లు, చిన్నపాటి పిస్తోళ్ల వరకు అమ్మకాలు జరిగేవి. అయితే అక్రమ తుపాకులను నిలువరించేందుకు పోలీసులు అప్పట్లో వరుసగా తనిఖీలు చేబట్టడం, లైసెన్స్ లేకుండా తుపాకులు కలిగిన వారి పై వరుసగా కేసులు నమోదు చేయడంతో ఇవి చాలా వరకు తగ్గాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అక్రమ తుపాకుల వ్యవహారం చాలావరకు తగ్గిందని పోలీసు గ ణాంకాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో వెలుగు చూస్తున్న అక్రమ ఆయుధాల వాడకం ఇందుకు విరుద్ధంగా వుండడం గమనార్హం. అయితే కొన్నేళ్లుగా రాష్ట్రంలో భూముల విలువలు కోట్ల రూపాయలకు పెరగడంతో అక్రమ తుపాకుల వాడకం పెరగసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తుపాకుల కోసం లైసెన్స్ పొందేందుకు వేలాది మంది దరఖాస్తు చేసుకున్నా ఇందులో 90 శాతానికి పైగా దరఖాస్తులను పోలీసులు తిరస్కరించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లు వున్నప్పటికీ పోలీసులు వీటిని తిరస్క రించడం గమనార్హం. సరిగ్గా ఇదే సమయంలోనే ఉత్తరాది రాష్ట్రాల నుంచి అక్రమ తుపాకులు రాష్ట్రంలో రాసాగాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో వున్న వారి లో అనేక మంది అక్రమ తుపాకులు కలిగివున్నట్లు పోలీసులకు సమాచారం వుంది. కొన్నిచోట్ల దీనిపై పోలీసులకు సమాచారం వున్నా అవి ఎవరి వద్ద వున్నాయనే తెలి యడం లేదనే వాదన వుంది. ఈ విషయంలో పోలీసుల వ్యవహార శైలిపైనా విమర్శలు వున్నాయి. ప్రతి చిన్న విషయానికి తుపాకులు వాడడం అనేది ఇప్పుడు ఫ్యాషన్ గా మారిపోవడంతో ఆయా ప్రాంతాలలో చోటుచేసుకుంటున్న కాల్పుల ఘటనలు సంచలనం రేపుతున్నాయి.

### బొమ్మ తుపాకులు కొన్నట్లుగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి గన్‌లు కొంటున్న నేరగాళ్లు

ఈ ఏడాది జనవరి నెలలో సిద్దిపేట పట్టణంలో సబ్ రిజి స్ట్రార్ కార్యాలయం వద్ద కారులో 44 లక్షల రూపాయల నగదుతో కారులో వచ్చిన వ్యక్తిపై బైకుపై వచ్చిన ఇద్దరు దుండగులు రెప్పపాటులో కాల్పులు జరిపి మొత్తం న గదును దోచుకున్నారు. ఈ ఘటనలో కారు డ్రైవర్ గాయపడ్డాడు. ఈ కాల్పులకు బరితెగించిన వారు నలుగురుగా తేలగా అందరిని సిద్దిపేట పోలీసులు పది రోజుల వ్య వధిలోనే అరెస్టు చేసి మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుతో వస్తున్న వ్యక్తి రియల్టర్ కావడం, అతని వద్ద దండిగా డబ్బులు వున్నాయనే విషయం ముందు గానే తెలుసుకున్న దుండగులు పక్కాగా వ్యవహరించినా చివరకు దొరికిపోయారు. ఈ ఘటన తరువాత రంగారెడ్డి జిల్లా కర్ణంగూడ వద్ద మట్టారెడ్డి అలియాస్ అశోక్ రెడ్డి అనే రియల్టర్ తన ప్రత్యర్థులుగా వున్న మరో ఇద్దరు రియల్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డిలను అక్రమ తుపాకుల చేత కాల్చి వేయించి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ కేసులలో నిందితులందరిని వారం రోజుల వ్యవధిలోనే అరెస్టు చేయడంతో పాటు అక్రమ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పోలీసుల వ్యవహారశైలి సవ్యంగా లేదనే ఆరోపణలు వచ్చాయి. సిద్దిపేట, రంగారెడ్డి జిల్లాలలో జరిగిన కాల్పులకు వాడిన తుపాకులు, తూ టాలు ఉత్తరప్రదేశ్‌లో ఖరీదు చేసినట్లు తేలింది.

ఈ రెండు ఘటనల తరువాత సంగారెడ్డి జిల్లాలో వంశీ అనే యువకుడిపై మరో యువకుడు తుపాకితో కాల్పులు జరిపాడు. ఈ ఘటనకు కూడా రియల్ ఎస్టేట్ వివాదంగా తేలింది. ఈ ఘటనలో గాయపడ్డ వంశీ తృటిలో తప్పించుకోగా కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని, తుపాకిని పో లీసులు జప్తు చేశారు. ఇక తాజాగా నాగోల్‌లో ఒక నగల దుకాణంపై వారం రోజుల క్రితం సాయంత్రం వేళ ఇద్దరు దుండగులు దాడిచేసి తుపాకులతో కాల్పులు జరిపి బంగారంతో పాటు నగదును దోచుకున్నారు. ఈ కాల్పుల్లో ఇద్దరు గాయపడగా నిందితులను పోలీసులు వారం రోజుల్లోనే అరెస్టు చేశారు. ఈ ఘటనలకు భిన్నంగా పా తబస్తీలో పలుమార్లు బారత్‌లలో లైసెన్స్ తుపాకులతో గాలిలో కాల్పులు జరపడం, లేదా బహిరంగంగా ప్రదర్శించడం జరిగాయి. ఈ తరహా ఘటనలపై పోలీసులు కే సులు నమోదు చేసినా ఇటువంటివి ఆగడం లేదు.

### ముదరక ముందే కఠినంగా వ్యవహరించాలి: విశ్రాంత పోలీసులు

కాగా తెలంగాణలో వరుసగా చోటుచేసుకుంటున్న గన్ కల్చర్ ఘటనలు మరింత ముదరక ముందే కఠినంగా వ్యవహరించాలని విశ్రాంత పోలీసు అధికారులు అంటు న్నారు. ఈ విషయంలో ఏమాత్రం ఉదాసీనంగా వున్నా ఇవి మరింత ప్రమాదకరంగా మారే వీలుందని వారంటున్నారు. అప్పుడు వాటిని నిలువరించడం కష్టంగా మా రుతుందని వారు చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి వస్తున్న తుపాకుల విషయంలో మరింత నిఘా వుంచడం, వీటిని అమ్ముతున్న అక్కడి నేరగాళ్లను కూడా ప ట్టుకోవడం వల్ల గన్ కల్చర్‌ను అదుపు చేయవచ్చని వారంటున్నారు.

# కొత్తగెటప్‌లో స్టార్‌హీరో..



అమీర్‌ఖాన్.. బాలీవుడ్‌స్టార్ హీరో.. ఇండియాలో తిరుగులేని స్థాయిలో అగ్రశ్రేణి హీరోగా నిల బడ్డారు ఆయన.. ఇటీవల లాల్‌సింగ్ చద్దా డిజాస్టర్ మిగిల్చింది. ఆ తర్వాత సినిమాల నుంచి కొంత బ్రేక్ తీసుకున్నారా యన.. తాజాగా ఆయన కొత్త సినిమా ఏదీ ప్రకటించలేదనే విషయం విదితమే.. ఇదిలా ఉండగా తన కుమార్తె ఒక హిందువుతో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.. అయితే వీరిది ప్రేమవివాహమట.. అందుకు ఆయన అడ్డుచెప్పకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఇదిలాఉంటే తాజాగా ఆయన ఓ హిందూ దేవాలయంలో పూజలు చేస్తున్న ఫొటోలో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి..అంతేకాదు ఆయన గెటప్ కూడ పూర్తిగా మార్చే శారు. ఆయన గెటప్ సంగతి అటుంచితే హిందువులా పూజల్లో పాల్గొనటం హాట్ టాపిక్‌గా మారింది.

# నయనతార హారర్‌థ్రిల్లర్ 'కనెక్ట్'

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ కనెక్ట్.. ఈచిత్రాన్ని రౌడీ పిక్చర్స్ పతాకంపై విఘ్నేష్ శివన్ నిర్మించారు.. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. హారర్ థ్రిల్లర్ మూవీస్‌ను రూపొందించటంలో దర్శకుడు అశ్విన్ కు మంచి పేరుంది.. నయనతార నాయికగా ఆయన రూపొందించిన మయూరి సినిమా తెలుగులో విజయం సాధించిన సంగతి తెలిసిందే.. అలాగే తాప్సీ తో ఆయన తెరకెక్కించిన గేమ్ ఓవర్ సినిమా కూడ ఘన విజయం అందుకుంది.. దీంతో కనెక్ట్ మూవీపై భారీ అంచనాలు ఏర్ప డ్డాయి.. ఈసినిమాను గ్రాండ్‌గా యూవీ క్రియేషన్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశంలో లాక్‌డౌన్ విధించటానికి 24 గటల ముందు అంటూ ట్రైలర్ ప్రారంభం అవ తుంది.. కుటుంబంతో సంతోషంగా ఉండే నయనతార జీవితం ఆమె కూతురు



అమ్ముకు ప్రేతాత్మ ఆవహించటంతో అందోళనగా మారుతుంది.. తానెంతో ప్రేమించే కూతురు విచిత్రంగా ప్రవర్తించటం, వింత శబ్దాలు చేయటంతోపాటు ఏం జరుగుతుందో ఆమెకు అర్ధం కాదు.. ట్రైలర్‌లో కన్పించి కొన్ని షాట్స్ భయపెడతాయి.. దెయ్యాలు ఊరికే వెళ్లిపోవు.. అని చెప్పటం నయనతార తన కూతురును ఆత్మ నెంచి విడదీసేందుకు ఎంతగా శ్రమించిందనేది చూపిస్తోంది.. మొత్తంగా ఈ ట్రైలర్ ఇలా ఉంటే సినిమా ఎంత గూస్ బంప్స్‌ను తెప్పిస్తుందో తెలిసిందే. ఈచిత్రాన్ని ఈనెల 22న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తోంది.. అనుపమ్‌ఖేర్‌తోపాటు సత్యరాజ్, వినయ్‌రాయ్, హనియ నవీన తదితరులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

# '18 పేజిస్' నుంచి మరోపాట రెడీ



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '18 పేజిస్'. నిఖిల్ సిద్దార్థ, అనుపమ పరమేశ్వ రన్ నటిస్తున్నారు. ఈసిని మాను బన్నీవాసు నిర్మిస్తు న్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పి స్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్‌ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ సిద్దార్థ్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్‌ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందిం చారు.. ఆయన శిష్యుడు కుమారి 21ఎఫ్ చిత్రం దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ తరుణంలో '18 పేజిస్' కోసం సిద్ శ్రీరామ్ తో తదుపరి పాటను యూనిట్ పాడించనుంది.. ఈచిత్రం కోసం శ్రీమణి రాసిన ఏడు రంగుల వాన.. అనే పాటను సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ ఏపాట పాడినా అది ట్రెండింగ్ అవుతోంది. యూట్యూబ్‌లో మిలియన్స్ వ్యూస్ చాటుతుంది.. తన పాటలు అన్నీ ఇపుడు ఉన్న యూత్‌కు ఒక స్లోపాయిజన్‌లా ఎక్కుతా యి.ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈపూర్తి పాట డిసెంబర్ 11న విడుదల కానుంది.

# రిలీజ్‌కు రెడీ .. 'రాజ్ కహాని'



భార్గవి క్రియేషన్స్ పతా కంపై భాస్కరరాజు, ధార్మికన్ రాజు, నిర్మాతలుగా రాజ్ కార్తికేయన్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటించిన చిత్రం రాజ్ కహాని... ఈసిని మాకు ప్రముఖ సంగీత దర్శ కుడు దివంగత చక్రి సోదరుడు మహిత్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. చంద్రికా అవస్తి, సోని యా సాహా, ప్రియా పాల్, సాయి, జబర్దస్త్ ఫణి నటిస్తు న్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు. హైదరా బాద్ బెంగళూరు, కర్ణాటక ప్రాంతాల్లోని పలు పర్యాటక ప్రాంతాల్లో ఈసినిమా తెరకెక్కించగా, తాజాగా ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు, హీరో రాజ్ కార్తికేన్ మాట్లాడుతూ, అమ్మప్రేమను అంతర్లీనంగా , అమ్మాయి ప్రేమను బాహ్య వలయంగా చేసుకుని అసలైన ప్రేమకు అర్ధం చెప్పే మంచి కథ ఉన్న చిత్రమన్నారు. ఈసినిమాను ప్రేక్షకలోకం తప్పకుండా ఆదరిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ మంచి కథ ఉన్న సినిమా అన్నారు. ఎంతోఎంజాయ్ చేస్తూ ఈసినిమాను చేశామన్నారు. త్వరలోనే ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. యూత్‌ను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే అంశాలు ఈసినిమాలో ఉన్నాయని తెలిపారు.




# మరోసారి అగ్గిరాజేసే యత్నం

బాలీవుడ్ యువ సంచలనం జాన్వీకపూర్ హాట్ ఫొటోలు నిత్యం యూత్‌లో హాట్ టాపిక్ ఉంటాయనే విషయం తెలిసిందే. కాగా తాజా ఈ భామ ఆ హాట్‌ను మరింత పెంచేసింది.. ఆమె ఎక్కడికి వెళ్లినా, జిమ్, యోగ సాధనలో ఉన్నా, పబ్లిక్‌గా కన్పించినా, టెంప్టింగ్ లుక్‌తో లాక్ చేయ టం పనిగా పెట్టుకుందని అందరూ అంటున్నారు. కాగా వరుస ఫొటో షూట్లతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఈ భామ.. ఇన్‌స్టా వేదికగా వేడెక్కించే ఫొటోలను ఇపుడు నెట్‌లో సంచలనం అవుతున్నాయి.. తాజాగా స్విమ్మింగ్ పూల్ నేప థ్యంలో మరోసారి అగ్గిరాజేసే ప్రయత్నం చేసేసింది.. చిలకపచ్చ రంగు టూపీస్‌బికినీ ధరించి ఫుట్‌బోర్డుపై కూర్చొని కాళ్లను నీటిలో ఆడిస్తూ కవ్వించే చూపులతో కుర్రకారుకు కిక్కెక్కించేలా చేసింది. కెమెరా వైపు టర్న్ అయి తన వీపుభాగం అందాల విందు వడ్డించేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. కాగా ఈఫొటోలకు జాన్వీ అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పెడుతున్నారు. అన్నట్టు ఈ వయ్యారి తనకు తెలుగు చిత్రాలంటే ఇష్టమని చెప్పటంతో ఆమె సౌత్‌లో ఎంట్రీ ఖాయం అనే టాక్ ఇపుడు విన్పిస్తోంది.. ఏదెలా ఉంటుందో వేచిచూడాల్సిందే మరి.

# విభిన్న పాత్రలో జగపతిబాబు



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్, శ్రీసత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై ఇపుడు బాలీవుడ్‌లో అడుగు పెడుతున్నారు. ఆయుష్ శర్మ హీరోగా కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. కాత్యాయన్ శివపురి దర్శ కత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు చేరారు.. ఇందులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ప్రకటన చేస్తూ ఆయుష్ శర్మ, జగపతిబాబు కలిసిఉన్న ఫొటోను షేర్ చేశారు.. సుశ్రీ మిశ్రా హీరోయిన్‌గా నట ిస్తున్న ఈచిత్రంలో విద్యా మాలవడే, జస్వందర్ గార్డనర్, సంగయ్, రాహుల్ టాండన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.. విశా ల్, తనిష్క్, చెట్టాస్ ఈచిత్రానికి సంగీతం అంది స్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. వచ్చేఏడాదిలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'జిటిఎ' సినిమా ట్రైలర్ రిలీజ్

చైతన్య పసుపులేటి, హీనా రాయ్ జంటగా అశ్వద్ధామ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో డాక్టర్ సుశీల నిర్మిస్తున్న చిత్రం జిటిఎ (గన్స్, ట్రాన్స్ యాక్షన్) .విభిన్నమైన కథాంశంతో ఆద్యంతం ఆసక్తిక రంగా ఈసినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు దీపక్ సిద్ధాంతన.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ వేడుక హైదరాబాద్‌లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు ఆకాష్ పూరి, నందు హాజరయ్యారు. వీరు ట్రైలర్‌ను విడుదల చేశారు. మారన్క కే రాబిన్ సంగీతం



అందిస్తునానరు.. ఇప్పటికే ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. త్వరలో విడుదల కానుంది.. దర్శకుడు దీపక్ సిద్ధాంత్ మాట్లాడుతూ, ఈసినిమా కథ చాలా విభిన్నంగా ఉంటుందన్నారు. ఈసినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. రెగ్యులర్ కమర్షియల్ అంశాలతోపాటు ఈసినిమాలో ప్రతిఒక్కటీ అలరిస్తుందన్నారు. రొటీన్‌కు భిన్నంగా ఈసినిమా ఉంటుందన్నారు. ఆకాష్ పూరి మాట్లాడుతూ, ట్రైలర్ ఈవెంట్‌కు రావటం ఆనందంగా ఉంద న్నారు. చాలా బాగుందన్నారు. దర్శకుని వర్క్ బాగా నచ్చిందన్నారు. ఈసినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు.. కొత్తదనం కథలను తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో నందు, హీరో చైతన్య తదితరులు మాట్లాడారు.

# 'ఐలవ్ యు ఇడియట్'

అవిరుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్, శ్రీమతి వసంత సమర్పణలో ఎపి అర్జున్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఐలవ్‌యు ఇడియట్.. విరాట్, శ్రీలీల హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు.. రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. సాయికిరణ్ బత్తుల, సుదర్శన్ గౌడ్ బత్తుల, ఎపి అర్జున్ నిర్మాతలు.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ప్రొడ్యూసర్ సాయికిరణ్ బత్తుల మాట్లాడారు. బెక్కెం వేణుగోపాల్‌గారి ప్రెజెన్స్‌లో మా సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు. మేం విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. మంచి చిత్రాలను ప్రేక్షకులు ఎల్లపుడూ ఆదరిస్తారని అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రాలను ఆదరిస్తారనే



నమ్మకంతో ఈసినిమాను నిర్మించామ న్నారు. సినిమా చాలా బాగా వచ్చిం దన్నారు. ప్రస్తుతం పెద్ద చిత్రాల్లో నటి స్తున్న శ్రీలీల, మా చిత్రంలో హీరోయిన్‌గా నటించారని, ఆమె అందం, అభినయం మా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటా యన్నారు. చిత్ర దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ, ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు గా ఈచిత్రం ఉంటుందన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని నిర్మిం చారన్నారు. ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.


# 'వీరమల్లు' కబుర్లు...



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో హరిహర వీరమల్లు ఒకటి.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఈచిత్రం రూపొం దుతోంది.. ఈచిత్రాన్ని విల క్షణ దర్శకుడు క్రిష్ జాగర్ల మూడి తెరకెక్కి స్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. భారీ బడ్జెట్‌తో పవన్‌కల్యాణ్ తొలి పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీంతో సినిమా పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి... తాజాగా ఈసినిమా నుంచి ఓ ఆన్ లొకేషన్ స్టిల్ సోషల్ మీడియా లో వచ్చి వైరల్ అవుతోంది.. వీరా లుక్‌లోనే పవన్ రీసెంట్‌గా రెడీ చేసిన గడ్డ గెటప్‌తో కన్పిస్తు న్నారు.. షూట్ బ్రేక్‌లో లొకేషన్‌లో ఉన్న ఇతర ఆర్టిస్టులతో పవన్ కన్పిస్తున్నారు.. తాజాగా ఈ ఫొటో తెగవైరల్ అవుతోంది.. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటోంది.

# 'మహమ్మారి'ని జయించి సెట్లోకి..

ఇండస్ట్రీలో మంచి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు . అయితే ఆమె కొన్ని నెలల క్రితం తాను బ్రెస్ట్‌క్యాన్సర్ బారినపడ్డానంటూ హీరోయిన్‌గా హంసానందిని ప్రకటించిన వైనం తెలిసిందే. అంతేకాదు ఆమె గుండుతో ఉన్న ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.. ఈ వ్యాధి తనకు జన్యపరంగా వచ్చిం దని గతంలో తనతల్లికి ఉండేదని ఆమె దీని కారణంగానే మృతి చెం దిందని చెప్పిషాకిచ్చింది.. దీన్ని జయిస్తానని అందుకు చికిత్స జరుగుతోందని కీమో థెరపీ కారణంగా జుట్టు తీసేయాల్సి వచ్చిం దని కూడ పేర్కొన్నా రామె.. ఆ తర్వాత వైద్యుల సూచనలు పాటిస్తూ ఆమె క్యాన్సర్‌ను జయించింది.. తాజాగా ఆమె కోలుకోవటంతో మళ్లీ సెట్‌లో సందడి చేయటం స్టార్ట్‌చేశారు. గతంలో మాదిరిగా జోష్‌తో హంసానందిని ఓ సినిమా సెట్‌లో సందడి చేస్తున్న వీడియో, ఫొటోలు ప్రస్తుతం అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. తన పుట్టినరజు డిసెంబర్ 8న జరుపుకుంది.. ఈ నేపథ్యంలో హంసానందిని సోషల్‌మీడియా వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్టును షేర్ చేయటంతో పాటు కొత్త సినిమా షూటింగ్ లొకేషన్‌కు సంబంధించి ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకున్నారామె.. ' సినిమా సెట్‌లోకి రావటానికి నేను మళ్లీపుట్టానని ఫీలవుతున్నానని, సినిమా టీమ్‌తో పుట్టినరోజు వేడుక చేసుకున్నాను.. కెమెరా ముందుకు వచ్చిన క్షణాన నేను మళ్లీ బ్రతికే ఉన్నానని ఫీలింగ్ కల్గిందని పేర్కొన్నారు. మీ అందరి ప్రేమ సపోర్ట్ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదని నన్ను సపోర్ట్‌చేసిన వారందరికీ హగ్గులు, కిస్సులు అని పోస్ట్‌చేశారామె.




# 'కల్యాణం కమనీయం'. రిలీజ్ డేట్

యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియభవానీ శంకర్ నాయికగా నటిస్తోంది. ఈచిత్రంతో ఆమెటాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది... పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు.. తాజాగా



కల్యాణం కమనీయం సినిమా టైటిల్ మోషన్ పోస్టర్‌తోపాటు ఫస్టులుక్‌ను విడుదల చేశారు.. ఈ టైటిల్ మోషనల్ పోస్టర్ ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. ప్లెజంట్ విజువల్స్‌కు అంతే అంద మైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో ఆకట్టుకుంటోంది.. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మిస్తూ యువ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్న యూవీ కాన్సెప్ట్స్, ఈచిత్రంతో మరోసారి హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.

# సైంటిఫిక్ థ్రిల్లర్‌గా 'ఎంతవారు గాని'



సూర్య శ్రీనివాస్, షెర్రీ అగర్వాల్ ప్రధాన పాత్రల్లో ఎన్.శ్రీనివాసన్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ రాజశేఖర్ అన్న బీమోజు, సురేంద్ర కారుమంచి, శివ, ముప్పరాజు సం యుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎంవారు గాని,.. సైంటిఫిక్ థ్రిలర్‌గా రూపొం దుతున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ హీరో అడివి శేష్ విడుదల చేశారు. టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొల్పింది.. ఈచిత్రం ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోపాటు సస్పెన్స్, రొమాన్స్ కూడ ఉంటుందని ఈ వీడియో ద్వారా వెల్ల డించారు.. యూత్ ఆడియెన్స్ అట్రాక్ట్ అయ్యే ఓ డిఫరెంట్ పాయింట్‌తో ఈసినిమా రూపొందుతోందని తెలిపారు. ఈ టీజర్ చూసిన అడివి శేష్ ఎంతో బాగా నచ్చిందని చెబుతూ, యూనిట్‌ను అభినం దించారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ తెలిపారు. ఈచిత్రానికి విజయ్ కూరాకుల సంగీతం అందిస్తున్నారు.

# ఏడవడం కాదు ఎదురు తిరిగేలా ..



తన విద్యార్థులు

**ఆటలు ఆడాలి, పతకాలు కొట్టాలి.. ఇంతవరకే ఆలోచించలేదా పిఇటి! వాళ్ల ఆరోగ్యంతోపాటు స్వీయరక్షణా ప్రధానమనుకున్నారు. జూడోలో శిక్షణిస్తూ మెరికల్లా తీర్చిదిద్దుతున్నారు. పోటీల్లో పతకాలు రాణించేలా ఆత్మవిశ్వాసాన్నీ నింపుతున్నారు. ఆరేళ్లలోనే పదుల కొద్దీ పతకాలు సాధించేలా చేశారు మంగళగిరి మీనా. తన గురించి తెలుసుకుందాం.**

మాది విశాఖపట్నం. ఇంటికి దగ్గర్లో స్వర్ణ భారతి స్టేడియంలో ఆటలు నేర్పుతోంటే.. ఒకటో తరగతిలో నాన్న నన్నూ చేర్చారు. అమ్మ హేమలత నాన్న శ్రీనివాసరావు. ఆటోడ్రైవర్. ఆయనకి కరాటేలో ప్రవేశముంది. క్రీడలంటే చాలా ఇష్టం. చాలా నేర్పుతున్నా.. నన్ను జూడో ఆకర్షించింది. పదేళ్లకే పోటీల్లోనై పాల్గొన్నా. మొదట సరదాగా నేర్చుకుంటున్నా అనుకున్నారంతా. పోటీలనే సరికి 'అమ్మాయికి పోటీలెందుకు? వేరే ఊరు పంపొద్దంటూ సలహాలు ప్రారంభమయ్యాయి. అమ్మా నాన్నల నమ్మకాన్ని నిలబెట్టాలన్న పట్టుదలతో, తొలిపోటీలోనే రజత పతకంతో తిరిగొచ్చా అప్పటిదాకా వద్దన్న వారే పొగడటం మొదలుపెట్టారు. తర్వాత జాతీయ స్థాయిలో స్వర్ణం సహా 30కి పైగా పతకాలను సాధించా.

**ఫిజిక్స్ వద్దనుకొన్నా...** చిన్నప్పటి నుంచీ కోచ్ దేవదానం.. బాగా చదివితేనే ఆటలనే వారు. దీంతో చదువునెప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. బుల్లయ్య కాలేజ్‌లో డిగ్రీ చదివా. కళాశాల తరఫున త్రోబాల్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లలో పతకాలూ సాధించా. ఫిజిక్స్‌లో పిజి చేద్దామనుకున్నా. కానీ నా మనసంతా ఆటమీదే! అందుకే కాలేజీ పిఇటి, కోచ్.. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చదవమన్నారు. అందులో ఎక్కువగా మగవారే ఉంటారని ఆలోచిస్తుంటే.. 'కొత్త దారిలో వెళ్లడానికి వెనకాడొద్దు. భవిష్యత్తు బాగుంటుందని' ప్రోత్సహించారు. అదయ్యాక కొన్నాళ్లకే ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు అనకాపల్లి జె. నాయుడి పాలెంలో పిఇటిని.

**అలా వెనుతిరగొద్దనీ..** ఉద్యోగంలో చేరిన కొత్తలో రోడ్డు మీద ఒకతనో అమ్మాయిని వేధిస్తుండటం చూశా. ఆ అమ్మాయి ఏడుస్తూ పారిపోయేది ఇలాంటి అనుభవాలు చాలామందికి ఎదురవుతూనే ఉంటాయి. అందుకే ఏడవడం కాదు.. ఎదురు తిరిగేలా చేయాలన్నిపించింది. అమ్మాయిలకు జూడోలో శిక్షణివ్వాలనుకుంటున్నా అని పైవాళ్లకు చెబితే వింతగా చూశారు. అది శారీరక, మానసిక ఆరోగ్యాలతోపాటు ఆత్మరక్షణకీ తోడ్పడుతుందని వివరించాక అవకాశమిచ్చారు. మొదట్లో అమ్మాయిలూ 'కాళ్లూ, చేతులూ విరుగుతాయి. మాకే ఇబ్బంది. వదిలేయండి మేడమ్' అనే వారు జూడోతో మానసికంగా దృఢంగా ఉంటూనే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చని చెప్పేదాన్ని. ఉద్యోగ సమయంలో ఎలా సాయపడుతుందో నన్నే ఉదాహరణగా చూపా. అంతేకాదు.. వాళ్లతో కలిసి సాధనా చేసేదాన్ని. అలా క్రమంగా మార్పు తీసుకొచ్చా. ఇతర పాఠశాల, కళాశాలల విద్యార్థులకూ ఉత్సాహం బాగా ఆడేతపన ఉన్న వాళ్లని శిక్షణ ఇచ్చి పోటీలకూ తీసుకెళ్లేదాన్ని. దానికి ఇంట్లో వాళ్లు వెనుకాడేవారు. తీసుకెళ్లడం నుంచి ఇంటి వద్ద దింపడం వరకూ నాదే బాధ్యత అని ఒప్పించే దాన్ని. అవగాహన సదస్సులూ నిర్వహించే దాన్ని ఈ ఆరేళ్లలో నా శిష్యులు ఇద్దరు జాతీయ పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయిలో 45పైనే! ఒలింపిక్స్‌లో ఆడాలి, నా విద్యార్థుల్నీ అక్కడి వరకు నడిపించాలన్నది నా కల. శిక్షణ ఇవ్వడమే కాదు.. నేనూ మరింత నేర్చుకుంటూ సిద్ధమవుతున్నా. మా వారు స్వామి శ్రీనివాస్ ఫుట్‌బాల్ కోచ్. ఆయన ప్రోత్సాహమూ ఎక్కువే. ❑

# త్వరిత యవ్వనానికి కారణం



**12-14 ఏళ్ల వయసుకి నెలసరి ప్రారంభమవ్వడం సాధారణంగా భావిస్తాం. 8-10 ఏళ్లలోపే యవ్వనంలోకి అడుగు పెడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనికి కారణమేంటీ? అలాంటప్పుడేం చేయాలి? నిపుణుల సూచనలివిగో!**

నెలసరి ప్రారంభమవడం అంటే ప్రత్యుత్పత్తి అవయవాలు అభివృద్ధి చెందుతుండటమని అర్థం. అమ్మాయిల శరీరంలో ప్రధాన మార్పులన్నీ ఈ దశలోనే మొదలవుతాయి. 12-14 ఏళ్లలోపు ప్రారంభమైతే దీన్ని సహజంగానే పరిగణిస్తారు. త్వరిత యవ్వనం కొత్తేమీ కాదు. 10లోపు పిల్లల్లో గతంలో చాలా కొద్ది మందిలో నెలసరి కనిపించేది. అయితే కొవిడ్ తర్వాత ఈ సంఖ్య రెట్టింపు, మూడొంతులు పెరిగిన దాఖలాలున్నాయి. అయిదేళ్ల వయసు వారిలోనూ కనిపిస్తుండటమే సమస్య.

**విదేశాల్లోనూ ఇదే పరిస్థితి..** కారణమేంటి? ఆటలకు దూరమవడం, టివిలు, ఫోన్లు, కంప్యూటర్లకు అతుక్కుపోవడం, చిరుతిళ్లు, ఊబకాయం.. ఇలా బోలెడు కారణాలు. నాడీవ్యవస్థపై పడే దుష్ప్రభావాలు, ఆహారం ద్వారా లోనికెళ్లే కొన్ని రకాల రసాయనాలూ కారణం కావొచ్చన్నది నిపుణుల అభిప్రాయం. లాక్‌డౌన్‌లో ఇంటికే పరిమితమయ్యాం. గోల చేస్తున్నారనో, చదువు కోసమనో గ్యాడ్జెట్లకే పరిమితం చేశాం. ఒళ్లు పెద్దగా కదలక బరువు పెరిగి, ఆ ప్రభావమూ ముందస్తు నెలసరికి కారణమవుతోందట.

**ఇది సమస్యేనా!** శరీరం త్వరగా అభివృద్ధి చెందినంత మాత్రన మనసై ఎదగాలనేం లేదు. రక్తాన్ని చూసి పిల్లలు అయోమయ పడొచ్చు. కొందరు భయపడతారు కూడా. ఒక్కసారిగా హార్మోనుల్లో వచ్చే మార్పులు వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. శరీరంలో వచ్చే మార్పుల్నీ సానుకూలంగా తీసుకోలేకపోవచ్చు. చాలామందిలో నెలసరి తర్వాత ఎత్తు పెరగడం నెమ్మదిస్తుంది. పిసిఒడి, హార్మోనుల్లో అసమతుల్యత వంటివీ కనిపిస్తున్నాయి. ఇతరులతో పోల్చుకొని కుంగిపోవడం, ప్రవర్తన సమస్యలు, ఒత్తిడి వంటివి కనిపిస్తుంటాయి. కొన్ని సార్లు డిప్రెషన్‌కూ దారి తీయొచ్చు.

**మన బాధ్యతేంటంటే..** ఆరోగ్యకరమైన జీవన శైలిని అందించగలగాలి. వాళ్లకు స్నేహితుల్లా మారాలి. శరీరంలో మార్పులపై అవగాహన కలిగించాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్.. చెప్పాలి. ఆకర్షణలు, వాటి ప్రభావం వంటివి సహజం. వాటిని గమనిస్తూ దిశానిర్దేశం చేయాలేగానీ.. నిందించడం, కొట్టడం చేయొద్దు. అవీ మానసిక సమస్యలకు కారణమవుతాయి. ఏ చిన్న సందేహమొచ్చినా వైద్యుల సాయం తీసుకోవాలి. వాళ్లన అర్థం చేసుకుంటూ ప్రోత్సమిస్తూ సరైన మార్గంలో నడిపించాలి. ఆ బాధ్యత మనదే. ❑

# మెడచుట్టూతా నిండుగా..







మెడచుట్టూతా నిండుగా.. ముంజేతుల వరకు ఎంబ్రాయిడరీ, పామ్‌పామ్, టాజిల్స్, లేస్‌లతో కలిసి సప్తవర్ణాల్లో మెరుస్తోంది పోంఛో. చలి నుంచి వెచ్చదనాన్నిచ్చేలా ఈ ఖాదీ వస్త్రశ్రేణి జీన్స్‌పై లేటెస్ట్ అవుట్‌ఫిట్‌గానూ ఒదిగిపోగలదు. రెగ్యులర్ టాప్‌గా మారి యువత అభిరుచికి అద్దం పడుతున్న ఈ పోంఛో డిజైన్స్ మీ మనసునూ.. దోచుకుంటాయి మరి.









## చెలి చిట్కా

బాదంలో విటమిన్-ఇ, మాంసకృతులు సమృద్ధిగా ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువే. బరువు తగ్గాలను కు నేవారు రోజుకు నాలుగైదు బాదం నానబెట్టి పొట్టు తీసి తినాలి. ఇవి నాలుగు తిన్నా. పొట్ట నిండిన భావన కలుగుతుంది. శక్తి కూడా అందుతుంది. ❑

## ఆరోగ్య భాగ్యం

# వాంతులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



రకాలు : 1

ట్రూ వామిటింగ్స్: శరీరం తనకు తానుగా వెలువరించేవి.

**2. ఆండ్యూస్ట్ వామిటింగ్స్ :** కావాలని కొందరూ, బ్రష్ చేసుకున్నప్పుడు వ్రేళ్లను నాలుక లోపలి వరకు చొప్పించి వాంతి చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. కొందరు ఎక్కువగా తిన్నప్పుడు, పైత్యం వాంతులు, కొత్త ఆహారం తిన్నప్పుడు, ప్రయాణాలు చేసేటప్పుడు, ఎత్తైన ప్రదేశాలు ఎక్కినప్పుడు వాంతులు అవుతాయి.

**ఇతర వ్యాధి లక్షణాలు :** వాంతులతో పాటు నోరు పొడిబారడం, తలనొప్పి, కన్‌ఫ్యూజన్, చిరాకు ఏడుస్తున్నా కన్నీళ్ళు రాకపోవడం, తలనొప్పిఉ, నీరసం, మైకం, తల త్రిప్పు విరేచనాలు, దగ్గు, ఆయాసం, కన్‌ఫ్యూజన్, పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు నొప్పి, చెమటలు పట్టడం, యూరిన్, వైరల్ ఇన్ఫెక్షన్స్, మూత్రం సరిగా రాకపోవడం వంటి ఇతర లక్షణాలుంటాయి. వాంతి తీవ్రత, శారీరక కారణాల్ని బట్టి

1. ప్రొసెటింగ్ వాంతులు (పాలు త్రాగిన తర్వాత కొంత పాలు వాంతి కావడం) 2.రిఫ్లెక్స్ వాంతులు-ఇతర శారీరక కారణాలతో వాంతి కావడం.
3. ప్రొజెక్టైల్ వాంతులు : వాంతి ఒక్కసారిగా కావడం, ఇది బ్రెయిన్ వ్యాధులు, బలవంతంగా తినిపించడం వల్ల జరుగుతుంది.

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** ఆపరేషన్స్ అయిన తర్వాత, మోషన్ సిక్‌నెస్, మైగ్రేన్ తలనొప్పి, పోషకాహార లోపం, దీర్ఘకాలిక రోగుల్లో, ఆంగ్జైటీ, స్ట్రెస్ ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** ఆస్పిరేషన్ న్యూమోనియా, ఎలక్ట్రోలైట్ వాటర్ ఇంబాలెన్స్, మెనింజైటిస్, చెవి ఇన్ఫెక్షన్స్, నీరం, తలనొప్పి, కన్‌ఫ్యూజన్, పోషకాహార లోపం, బరువు తగ్గడం, దంతాల ఎనామిల్ పొర పోవడం, చెవి ఇన్ఫెక్షన్స్ ఈసోపాజియల్ మ్యూకోసా దెబ్బతినడం, రిఫ్లెక్స్ ఈసో ఫాజైటిస్, అల్సర్స్‌ంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు:** .. చంటి పిల్లలకి 10-15 నిమిషాల బర్పింగ్ అవసరం, పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు, ఘనాహారం ఇచ్చేటప్పుడు, ఆటలాడేటప్పుడు నోట్లో ఏమి పెట్టకోకుండా, ఇన్ఫెక్షన్స్ రాకుండా చూసుకోవాలి. బెడ్‌రెస్ట్, రిలాక్స్‌గా తేలికపాటి జీర్ణ మయ్యే ఆహారం కొద్ది కొద్దిగా తినాలి. నిమ్మరసం, గ్రీన్ టీ, అల్లం టీ, పండ్లు, కిచిడీ, ఇడ్లీ, బ్రెడ్ లాంటివి తీసుకోవాలి. పండ్ల రసాలు, క్రొవ్వు, మసాలాలు, స్వీట్స్, జంక్‌ఫుడ్ తీసుకో రాదు గంజి, ఓఆర్ఎస్ త్రాగించాలి.

కారణాన్ని బట్టి చికిత్స అందిఅంచాలి. ఫుడ్ ఫాయిజనింగ్ కారణాల్ని బట్టి 24 గంటలైనా వాంతులు అవుతుంటే ఇవి ఫ్లూయిడ్స్, ఎక్కించాలి. అవసరమైతే ప్రో బయాటిక్స్ ఆంటిబయాటిక్స్ చికిత్స అందించాలి. కాఫీ, టీలు, పచ్చికూరగాయలు తీసుకోరాదు. పరిశుభ్రత అవసరం. ఆహారంలో అల్లం, పసుపు, వెల్లుల్లి, పప్పు దినుసులు, సీజినల్ ఫ్రైట్స్ తీసుకోవాలి. అవసరమైతే రక్తమల మూత్ర పరీక్షలు, స్కానింగ్, పిహెచ్ మానిటడింగ్ ఎండోస్కోప్ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారించి చికిత్స అందించాలి. ❑

# తులసి మొక్క గుబురుగా..

ఇంటి ముందు కళకళలాడే తులసి కొన్ని సార్లు వడలిపోయినట్లు కనిపిస్తుంటుంది. కొత్తగా.. తీసిన కొమ్మలను ఒకచోట మట్టిలో వేస్తే వాటి విత్తనాలతో కొత్తమొక్కలు మొలుస్తాయి. వీటిని మరొక తొట్టెలో నాటుకుంటే వెంటనే పాతది పికెసి కొత్త మొక్కను నాటుతుంటారు. ఉన్న మొక్కనే గుబురుగా, ఆరోగ్యంగా పెరిగేలా చేయొచ్చు అంటున్నారు నిపుణులు.

ఏపుగా పెరిగాక ఎండిన కొమ్మలను విడదీయాలి. పొడవుగా పెరిగిన కొమ్మల చివర్లనూ తొలగించాలి. మొదళ్లలో మట్టిని తిరగేసి, నాలుగైదు ఎండిన ఆవు పేడ పెళ్లలు, గుప్పెడు ఎర్రమట్టి, కొంచెం వేప పొడి వేయాలి. కొత్తగా వేసి ఈ మట్టి మిశ్రమాన్ని తడపాలి. తగినన్ని నీళ్లు పోసి మొక్కను ఎండపడేలా ఉంచాలి. నెల రోజుల్లోపు ఎండిన కొమ్మలు తీసిన చోట తిరిగి చిగురించడం మొదలుపెడుతుంది.



వచ్చే తులసీదళాలను పూజకు వాడుకోవచ్చు. తొట్టెలో నల్లమట్టి, ఎర్రమట్టి, పర్మికంపోస్ట్, వేపపొడిని కలిపిన మిశ్రమాన్ని మూడొంతులు నింపాలి. చిన్నచిన్న మొక్కలను అయిదింటిని తీసుకొని తొట్టె మధ్య, నాలుగు వైపులా వచ్చేలా నాటాలి. రోజూ మొదళ్లనుతడిపితే చాలు నీటిని తగినంతగా ఇస్తుంటే నెలోపు చిగుల్లు తొడిగి, తొట్టె అంతా తులసి మొక్కలతో నిండి పోతుంది. ❑

# హోమ ఫలితం దక్కాలంటే..

**పూర్వం ఒకరోజు** ఆరుగురు వేదపండితులు సమావేశమయ్యారు. 'మన ఆత్మ ఎవరు? ఏది పరబ్రహ్మం' అంటూ చర్చ మొదలు పెట్టారు. ఎంతకీ సమాధానం లభించలేదు. అప్పుడు వారంతా కలిసి ఉద్దాలక మహర్షి ఆశ్రానికి వెళ్లారు. ఆయన కూడా తనకు సంపూర్ణంగా తెలియదన్నాడు. 'వైశ్వానర ఉపాసన విద్య' (జఠరాగ్ని రూపంలో ఉండే పరమాత్మను ఉపాసించే పద్ధతి) తెలిసిన కేకయ రాజకుమారుడైన అశ్వపతి వద్దకు తీసుకువెళ్లాడు. అశ్వపతి వారిని స్వాగతించి సత్కరించాడు. విషయం విని, వారి ఉపాసన పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నాడు. ఒకాయన దేవతా లోకాన్ని, ఏలే వేదవేత్త సూర్యభగవానుణ్ని, మూడో పండితుడు వాయుదేవుణ్ని, నాలుగో విద్యాంసుడు ఆకాశాన్ని, ఐదో సాధకుడు జలదేవతను, చివరిగా ఉద్దాలక మహర్షి భూమిని పరమాత్మ స్వరూపంగా భావిస్తున్నామని చెప్పారు. అశ్వపతి అందరి మాటలూ విన్నాడు. ఆయా పద్ధతులవల్ల వారెలాంటి ప్రయోజనాలు పొందుతున్నారో చెప్పాడు. అదే సమయంలో అవి సమగ్ర ఉపాసనా మార్గాలు ఎందుకు కావో విశ్లేషిచాడు. అంతేకాదు అసంపూర్ణ పద్ధతుల్ని అనుసరించటంవల్ల ప్రతికూల ఫలితాలు వస్తాయంటూ స్పష్టంచేశాడు. అది విన్న అరుగుతూ సకాలంలో తాము ఆశ్వపతి వద్దకు వచ్చామని అనుకున్నారు అశ్వపతి ఇలా అన్నాడు. 'జ్ఞానులారా పరమాత్మతత్త్వం అనంతరం. ఆ వైశ్వానరుడి శిరస్సు స్వర్గంలోకం, ఆయన కంటిచూపే సూర్యుడు. ప్రాణశక్తే వాయువు, శరీర మధ్యభాగం ఆకాశం లేదా అంతరిక్షం మూత్రాశయం జలం, పాదాలు భూమండలం. అలా అంతటా, అన్నిటా నెలకొన్న పరమాత్మను ఏదో ఒక అంశానికే పరిమితం చేసి ఆ ఒక్క కోణంలోనే ఉపాసించడం అసమగ్రమౌతుంది. సకల లోకాల్లో, సర్వ భూతాల్లో పరివ్యాప్తమై, అనాదిగా, నిరవధికంగా ప్రకాశించే పరమాత్మని ఉపాసించడమే సంపూర్ణ ఉపాసనా విధానం. ఈ పద్ధతిని అనుసరించేవారు సమస్తాన్నీ అన్నంగా, స్వానుభూతిగా, స్వస్వరూపంగా స్వాదిస్తారు. ప్రాణ, వ్యాన, అపాన, సమాన, ఉదాన అనే పంచ ప్రాణాల రూపంలో వర్థిల్లే వైశ్వానరుడికి అన్నాన్ని ఆహుతిగా సమర్పిస్తారు. 'సమగ్రం, సంపూర్ణం అయిన ఆ వైశ్వానర ఆత్మను నేనే' అని అనుభూతి చెందుతూ చేసే ఉపాసన వల్ల అన్ని జీవులకు, ఆత్మలకు ఆహుతులు సమర్పితమై, హోమ ఫలితం చేకూరుతుంది. ఆకలి వేసినప్పుడు అమ్మకోసం ఎదురుచూసే పిల్లల్లాగా సాధకులు దీన్ని అనుసరించాలి' ఆ వివరణతో ఉద్దాలకుడి తోపాటు మిగిలినవారూ సందేహ నివృత్తి పొందారు. కేకయ రాకుమారుడి వద్ద సెలవు తీసుకుని సంతృప్తిగా, సంతోషంగా వెళ్లిపోయారు. ఇది ఛాందోగ్య ఉపనిషత్తులోని కథ.

ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com



# మూడు పప్పుల వడ..

**కావాల్సినవి:** మినపప్పు, శనగపప్పు, పెసర్లు- 50గ్రాముల చొప్పున, అల్లం-చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు- పది, ఉప్పు- తగినంత, పసుపు చిటికెడు, కారం, మెంతులు, పావు చెంచా చొప్పున, పుదీనా-పావు కప్పు, కరివేపాకు -రెండు రెబ్బలు, పచ్చి మిర్చీ-రెండు (చిన్నగా కోసుకోవాలి), ఉల్లిపాయ, ఒకటి (ముక్కలు), గరం మసాలా-పావు చెంచా, మరియాలు-పావు చెంచా.

**తయారీ :** పప్పులన్నింటినీ దాదాపు నాలుగు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత కచ్చా నచ్చాగా రుబ్బుకోవాలి. ఇందులో పై చెప్పిన పదార్థాలన్నింటిని చేర్చి, తగినంత ఉప్పువేసి బాగా కలపాలి. ఇప్పుడు పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేసి కాగనివ్వాలి. ఆ తర్వాత కొద్దిగా పిండిని తీసుకుని చేతికి నూనె రాసుకుని వడల్లా చేసి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చే వరకు చక్కగా వేయించాలి. వీటిని కొబ్బరి చట్నీతో తింటే చాలా బాగుంటాయి. సాయంత్రాలు చిన్నారులకు చేసి పెడితే ఇష్టంగా తింటారు. ❑

# సెలక్షన్‌కమిటీ ఛీఫ్‌గా వెంకటేశ్‌ప్రసాద్?

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా వైఫల్యంతో టీమ్‌ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన బిసిసిఐ ముందు చేతన్‌శర్మ సారథ్యంలోని అఖిలభారతసెలక్షన్‌కమిటీపై వేటువేసింది. ప్రపంచకప్‌కు సరైన జట్టును ఎంపికచేయలేదన్న సాకుతోరద్దుచేసింది. దరఖాస్తులు 200కుపైగా వచ్చాయి. వారిలో ఎంపికయ్యే నలుగురిపైనే ఇపుడు ఉత్కంఠ రేగుతోంది. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గ ఆఎవరన్న చర్చకూడా పతాకస్థాయిలోనడుస్తోంది. మాజీ క్రికెటర్లు నయన్‌మోంగియా, మనీందర్‌సింగ్, నిఃల్‌చోప్రాలు ఈరేసులో ఉన్నారన్న వార్తలురాగా తాజాగా టీమిండియా మాజీపేసర్ వెంకటేశ్‌ప్రసాద్‌పేరు సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఖరారుచేసినట్లు తెలుస్తోంది కర్ణాటకకు చెందిన ఈ మాజీ పేసర్ అభ్యర్థిత్వానికి క్రికెట్ అడ్వయిజరీ కమిటీకూడా మొగ్గుచూపిస్తోందని అంచనా. త్వరలోనే ఆతని పేరును బిసిసిఐ అధికారికంగాప్రకటిస్తుందని ఒక అధికారి చెప్పినట్లు క్రీడా వార్తలు వెలువడ్డాయి. ఈనెలాఖరులోనే కమిటీ ఛైర్మన్‌తోపాటు సభ్యులపేర్లుప్రకటిస్తాం. ఛైర్మన్‌రేసులో టీమిండియా మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్ ముందున్నాడు. బహుశా ఆతడికే రావచ్చు అని ఒక అధికారి తెలిపాడు. వెంకటేశ్ చీఫ్‌సెలక్టర్‌గా ఎంపికయితే ఇక బిసిసిఐలో కన్నడిగులదే రాజ్యం అవుతుంది. ఇప్పటికే బిసిసిఐ అధ్యక్షుడిగా కర్ణాటకకు చెందిన రోజర్‌బిన్నీ ఉంటే టీమిండియా హెడ్‌కోచ్‌గా అదే రాష్ట్రానికి చెందిన రాహుల్‌ద్రవిడ్ ఉన్నాడు. వీరికి జతగా వెంకటేశ్‌ప్రసాద్ చీఫ్‌సెలక్టర్గఆ వస్తే బిసిసిఐ టాప్‌ప్లేస్‌లో కర్ణాటకకు చెందినవారే ముగ్గురుంటారు. సెలక్షన్‌కమిటీలో ఛైర్మన్‌తోపాటు నలుగురు సభ్యులుండగా వీరిలో ఒకరిని టి20 ఆడిన అనుభవం ఉన్న ఆటగాడిని తీసుకోవాలనిబిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్ ఆడిన అనుభవం ఉన్న వారిని సెలక్షన్‌కమిటీలో తీసుకుంటే ఆతడు ఈ ఫార్మాట్‌కు అనుగుణంగా ఆటగాళ్లను ఎంపికచేసే ఛాన్స్ ఉంటుందని బిసిసిఐ యోచనచేస్తోంది.



# మహిళా తొలి టి20 ముంబయిలో షురూ!

**ముంబయి:** ఆస్ట్రేలియా మహిళాజట్టుతో ముంబయి వేదికగా ఆరంభం అయిన తొలి టి20లో తలపడేందుకు భారత జట్టుసిద్ధం అయింది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్న భారత బ్యాటర్ దేవికా వైద్యకు తుదిజట్టులో చోటు లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంజలి శర్వాణి భారత్‌తరపున అంతర్జాతీయ అరంగేట్రంచేస్తోంది. ఈసిరీస్‌కు ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ లానింగ్ దూరం కావడంతో మీలీ కెప్టెన్సీ బాద్యతలునిర్వహిస్తుంది. కాగా భారత పర్యటనలోభాగంగా ఆస్ట్రేలియా జట్టు ఐదు మ్యాచ్ల టి20 సిరీస్ ఆడుతుంది. ఆస్ట్రేలియా జట్టులో కెప్టెన్‌గాఆలిస్సా హీలీ, బెత్‌మూనీ, తహ్లియామెక్‌గ్రాత్, ఆష్లీ గార్డనర్, ఎల్లీస్‌పెర్రీ, గ్రేస్ హారిన్, అన్నాబెల్ సదర్లాండ్, జెస్ జోనాసెన్, అలానాకింగ్, కిమ్‌గార్త్, మేగాన్‌షూట్ ఉన్నారు. అలాగే భారత జట్టులో స్మృతి మంధాన, షెఫాలీవర్మ, జెమీమారోడ్రిగ్స్,హర్మన్‌ప్రీత్‌కౌర్, దేవికా వైద్య, రిచాగోష్, దీప్తిశర్మ, రాధాయాదవ్, అంజలి శర్వాణి, మేఘనాసింగ్, రేణుకాసింగ్ తదితులను ఎంపికచేసారు.





# నాభార్య ఎమ్మెల్యే

## సతీమణితో జడేజా ఫోటో వైరల్




**అహ్మదాబాద్, డిసెంబరు 9:** గుజరాత్ ఎమ్మెల్యేగా ఎంపికైన తన సతీమణి రివాబా జడేజాను టీమిం డియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ప్రశంసించాడు. ఇక ట్విట్టర్ వేదికగా ఆమె విజయాన్ని ప్రస్తావించిన జడేజా హాలో ఎమ్మెల్యే అంటూ అభినందించాడు. గుజరాతీలో ట్వీట్‌చేసిన జడేజా ఈ విజయానికి రివాబా పూర్తి అర్హురాలని అన్నాడు.
జామ్‌నగర్‌ని యోజకవర్గంలో పనులన్నీ వేగంగాజరిగిపోతాయని హామీ ఇచ్చిన జడేజా తన సతీమణిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ట్వీట్‌కు రివా బాతో కలిసి ఉన్న ఫోటోను ట్వీట్‌చేసిన జడేజా దానిపై ఎమ్మెల్యే గుజరాత్ అని క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈట్వీట్ వైరల్ అవు తోంది. యూఆర్‌మె ఎమ్మెల్యే అని జడేజాపాడుకుంటున్నాడంటూ అభిమానులు తమ ట్వీట్లు వెల్లువెత్తించారు.
రివాబా జడేజా తన ప్రత్యర్థిపై 15వేల పైచిలుకు ఓట్ల మెజార్టీసాధించింది. సతీమణి ఎన్నికలప్రచారంకోసం గాయం సాకుతో బంగ్లా పర్యటనకు దూరంగా ఉన్న జడేజా దగ్గరుండి రివాబాను గెలిపించుకున్నాడు.
ఆమెకు 57శాతం ఓట్లు లభించాయి జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీచేసిన ఆమ్ ఆద్మీ అభ్యర్థి కర్షన్‌భాయ్ కర్మూర్ 23శాతం ఓట్లు దక్కించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి బిపేంద్రసింహ్ జడేజాకి 15.5శాతంఓట్లువచ్చాయి.

# ఫిఫాపోటీల్లో మిస్‌క్రోయేషియా అట్రాక్షన్!



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022 తుది దశకు చేరింది. ప్రీక్వార్టర్స్ దశ ముగిసి క్వార్టర్‌ఫైనల్‌సమరానికి సిద్ధమైంది. బ్రెజిల్‌క్రోయేషియా మధ్యనేడు జరిగే మ్యాచ్‌తో క్వార్టర్‌ఫైనల్ దశకు తెరలేపనుంది. ఈమెగా టోర్నీకి ముస్లిం దేశం అయిన ఖతార్ ఆతిథ్యం ఇవ్వడంతో అభిమానులు కఠిన ఆంక్షలమధ్య మ్యాచ్‌లు చూడాలి. దాంతో అభిమానులు అందాల విందులు మిస్సయ్యాయి. ప్రతి ఫిఫా ప్రంచకప్‌మాదిరిగా ఈటోర్నిల్లో అందాల సుందరిల ఆగమనం కూడా పెరిగింది. క్రోయేషియా బ్యూటీ ఇవానా నోల్ ఈసారి ఫిఫా పోటీల్లోప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిస్ క్రోయేషియా అయిన ఇవానా నోల్ ఖతార్‌చట్టాలను లెక్కచేయకుండా తన అందాలుప్రనదర్శించింది. దాంతో ఆమె ఫిఫా వరల్డ్‌కప్ 2022 అందాలభామగా ఫ్యాన్స్ పోస్టులు పెట్టారు. స్టాండ్స్‌లోని ప్రతి ఒక్కరూ తల తిప్పుకోకుండా ఉండలేకపోయారు. ఇవానా నోల్‌స్టాండ్స్‌లో నడుస్తూండగా ఖతార్‌ఫ్యాన్స్ ఆమెను ఫోటోలుతీసారు. ఈ ఫోటోను షేర్‌చేసిన ఈక్రోయేషియా బ్యూటీ థాంక్యూ యువర్‌సపోర్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ అవుతోంది. అయితే ఖతార్‌చట్టాలు ఉల్లంఘించిందని చూపేందుకే ఈఫిర్యాదులకోసం ఈఫోటోలు తీసారని ఆదేశ వ్యాపారి ఒకరు ట్వీట్‌చేసారు. మహిళలు సాంప్రదాయ దుస్తులుమాత్రమే ధరించాలి.
జర్మనీలో జన్మించిన ఇవానానోల్ ఏడేళ్ల వయసులోనే తల్లితండ్రులతో క్రోయే షియాకు వెళ్లింది. ఆమెకు ఇన్‌స్టా ఫాలోవర్లు పదిలక్షలమంది. 2018 ఫిఫాకు వస్తేనే ఆమె అందరినీ ఆకర్షించింది. ఖతార్‌చట్టాలపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒళ్లు కప్పుకునే దుస్తులు తనకు లేవని ఖతార్‌లోప్రపంచకప్ అనగానే ఫాన్స్‌కు ఎలాంటి నిబంధనలు లేకుండా అనుమతిస్తారని భావించానని, కానీ రూల్స్ ఉన్నాయని తెలిసి షాక్ అయినట్లు తెలిపింది. డ్రెస్ కోడ్‌పాటించాలన్న నిబంధన తనకు ఆశ్చర్యంగా ఉందని ఒళ్లుమొత్తంకప్పుకునే డ్రెస్‌లు నాదగ్గరలేవని ఆమె వ్యాఖ్యలుచేసింది. అయినా వారి హిజామ్, నిఖబ్ అంటే గౌరవం ఉందని వారుకూడా ఇతరుల ఆచారాలు వ్యవహారాలను గౌరవించాలని, మామతం ప్రకారం మేం మాకు నచ్చిన దుస్తులు వేసుకోవచ్చంటూ సమర్థించుకుంది.




# మూడుదేశాలకు 'ఫిఫా' భారీ జరిమానా

**దోహా:** ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో కొన్నిదేశాలుని బంధనలు ఉల్లంఘించినట్లు ఫిఫా గుర్తించింది. ఈ క్రమంలోనే మూడుదేశాలకు భారీ జరిమానా విధిస్తున్నట్లు వెల్లడించింది. ఈ జాబితాలో సెమిఫైనల్స్‌చేరిన క్రోయేషియాతోపాటు, సెర్బియా, సౌదీ అరేబియాలున్నాయి. ఈ మూడింటిపై కలిపి లక్ష స్విస్‌ఫ్రాంక్స్ అంటే 97 లక్షలకుపైగా జరిమానా విధిస్తున్నట్లు ఫిఫా వెల్లడించింది. క్రోయేషియాపైనే ఎక్కువ ఫైన్ విదించింది. ఈ జట్టు అభిమానులు కెనడా గోల్‌కీపర్ మిల్టన్ బోర్యాన్‌ను అవహేళనచేసినట్లు ఫిఫా దర్యాప్తులో తేలింది. మిలన్ తల్లితండ్రులు క్రోయేషియాలోభాగమైన సెర్బియాకు చెందినవారు. 1995లో క్రోయేషియా దళాలు ఆప్రాంతాన్ని ఆక్రమించినపుడు ఈప్రాంత వాసులు ట్రాక్టర్లలో పారిపోయారు. ట్రాక్టర్ ఉన్న జెండాను చూపుతూ మిలన్‌నుక్రోయేషియా అభిమానులు ఎగతాళిచేసారు. దీనితో ఆజట్టుపై 50వేలస్విస్‌ఫ్రాంక్‌లు జరిమానా విధించారు. ఇకబ్రెజిల్‌మ్యాచ్‌సమయంలో సెర్బియా డ్రెస్సింగ్‌రూమ్‌లో ఒకజెండా కనిపించింది. దీనిలో కొసావో ప్రాంతంకూడా సెర్బియాలో భాగంగా ఉంది. మేం లొంగిపోవడంజరగదు అనే నినాదంకూడా ఉంది. ఈ ఫోటోలను కొసావో మంత్రి సోసల్‌మీడియాలో పోస్టుచేసారు. ఇది తెలిసిన ఫిఫా సీరియస్‌గా పరిగణించి సెర్బియా జట్టుపై 20వేల స్విస్‌ఫ్రాంక్‌లను జరిమానావిధించింది. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సక్రమంగా లేదని చెప్పిన ఫిఫా అర్జంటీనా మెక్సికోతో జరిగినమ్యాచ్‌ల్లో అతిచేష్టలకు పోయారు. ఈ క్రమంలో అంపైర్లు వారికి హెచ్చరికలుచేసారు. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సంమంజసంగా లేకపోవడంతో 30వేల స్విస్‌ఫ్రాంకుల జరిమానా విధించారు. ఇలాంటి ఘటనలు సహించేదిలేదని ఫిఫా పాలకవర్గం హెచ్చరించింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు డూప్రీజ్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిగ్నాన్ డూ ప్రీజ్ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లకు వీడ్కోలు చెప్పింది. ఇప్పటికే వన్డేలు, టెస్టులకు గుడ్‌బై చెప్పిన మిగ్నాన్ తాజాగా టి20లనుంచి కూడా తప్పుకుంటున్నట్లు వెల్లడించింది. ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన డూ ప్రీజ్ ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచైజీలీగ్‌లలో మాత్రం ఆడుతుంది. ఈ ఏడాది బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్‌గేమ్స్‌లో డుప్రీజ్ చివరిసారిగా టి20 మ్యాచ్ ఆడింది. తన టి20 అంతర్జాతీయ కెరీర్‌లో 114 టి20లు ఆడిన డుప్రీజ్ 1805 పరుగులుచేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో ఏడు అర్ధసెంచరీలున్నాయి. ఏప్రిల్‌లోనే ఆమె వన్డే,టెస్ట్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటిం చింది. కాగా 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో మిగ్నాన్ డుప్రీజ్ అరంగేట్రంచేసింది. 2011నుంచి 2016వరకూ కెప్టెన్‌గా కూడా బాద్యతలునిర్వహించింది. దక్షిణాఫ్రికా తరపున అత్యధిక వన్డేలు ఆడిన మహిళాక్రికెటర్ డుప్రీజ్‌కావడం గమనార్హం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికాలో ప్రతికూల పరిస్థితుల కారణంగా ఐటి కంపెనీ స్టాక్స్‌లో 10-27 శాతం దిద్దుబాటు ఉండే అవకాశం ఉందని క్రెడిట్ సూయిస్ నివేదిక తెలిపింది. చైనాలో కొవిడ్ ఆంక్షల సడలింపు నేపథ్యంలో ఆసియా-పిసిఫిక్ సూచీలు శుక్రవారం లాభపడ్డాయి. సెన్సెక్స్ చివరికి 389 పాయింట్లు నష్టపోయి 62,181.67పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 112.75 పాయింట్లు క్షీణించి 18,496.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.27 వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫ్లేమ్ ఎంటర్‌ప్రైజెస్‌లో 100 శాతం వాటాలను రూ.660 కోట్లకు కొనుగోలుచేయాలని వీగార్డ్ ఇండస్ట్రీస్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ షేరు 3.49శాతానికి పైగా పెరిగి రూ.258 వద్ద నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధిపై హెచ్‌సిఎల్ టెక్నాలజీ సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు శుక్రవారం 6.50శాతం క్షీణించి 1,029.80 రూపాయల వద్ద నిలిచింది.



## వర్క్ ఫ్రం హోమ్ యేడాది పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** వర్క్ ఫ్రం హోం వెసులుబాటు నుంచి ఆఫీసులకు వెళుతున్న పలు స్పెషల్ ఎకనామిక్ జోన్ల (సెజ్)లో పని చేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. దేశంలో ఐఆర్ ప్రత్యేక ఆర్థిక మంగళ్ల యూనిట్లలో ఉన్న ఐటి, ఐటి ఆధారిత కంపెనీల్లోని 100 శాతం మంది ఉద్యోగులకు ఇంటి నుంచి పూర్తి పనిని అనుమతించింది. వచ్చే యేడాది డిసెంబరు ఇంటే 2023 డిసెంబర్ వరకు ఇంటి నుంచే పనిచేసుకోవచ్చు. దీనికి సంబంధించి వాణిజ్య మంత్రిత్వ శాఖ కొన్ని షరతులతో కూడిన ఆదేశాలు జారీచేసింది. మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం ఒక యూనిట్ తన ఉద్యోగులను ఇంటి నుంచి లేదా సెజ్ వెలుపల ఏ ప్రదేశం నుండైనా పనిచేసుకోవడానికి అనుమతించవచ్చు. ప్రస్తుతానికి సెజ్‌లలో మొత్తం ఉద్యోగుల్లో సగం మంది, గరిష్టంగా ఒక సంవత్సరం పాటు ఇంటి నుంచి పని చేయడానికి అనుమతి ఉన్న విషయం విదితమే.



సెజలలోని యూనిట్ యజమానులు సంబంధిత జోన్‌ల డెవలప్‌మెంట్ కమిషనర్‌కు సమాచారం అందించి సంబంధిత ఆమోద పత్రం పొందాలి. భవిష్యత్తులో ఇంటి నుంచి పని ప్రారాంభించాలనుకునే యూనిట్లు ఇంటి నుంచి పని ప్రారంభించే తేదీకి లేదా ముందు మెయిల్ చేయాల్సి ఉంటుంది. కానీ ఎవరెవరు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారనేది బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఉద్యోగులు ఇంటి నుంచి పని చేయడానికి ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు లేదా ఇతర పరికరాలను అందించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి ఎస్ బ్యాంకు

**ముంబై, డిసెంబరు 9:** భారతీయ రిజర్వ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగి యాజమాన్య బాధ్యతలతో పాటు కొత్త పెట్టుబడులు పెట్టడంతో ఎస్ బ్యాంకు మళ్లీ పుంజుకుంటోంది. శుక్రవారం మార్కెట్లో యేడాది గరిష్టానికి చేరుకున్న స్టాక్ రికార్డుల మోత మోగిస్తోంది. స్టాక్ తాజా పెరుగుదల రెండేళ్ల గరిష్ట ధర కావడంతో ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇంట్రాడేలో 14.93శాతం పెరిగింది. గతంలో కూడా ఇదే విధంగా భారీగా లాభపడింది. దీంతో స్టాక్ ధర బిఎస్ఇలో గత ముగింపు అయిన రూ.17.75 నుంచి రూ.20.40కు చేరుకుంది. ఈ క్రమంలో మొత్తం 616.23 లక్షల షేర్లు చేతులు మారగా వాటి విలువ రూ.120.47 కోట్లుగా నిలిచింది. దీంతో కంపెనీ మార్కెట్ టర్నోవర్ దాదాపు రూ.50వేల కోట్లకు చేరుకుంది. ఎస్ బ్యాంకు రెండు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం, ఇటీఁల బ్యాంకింగ్ రంగంలోని షేర్లు భారీగా లాభపడడం వంటి కారణాలతో ఎస్ బ్యాంకు స్టాక్ భారీగా లాభపడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ఎస్ బ్యాంకులో రూ.8వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టాలని జులై రెండు ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ ప్రతిపాదించాయి. ప్రైవేట్ ఈక్విటీ మేజర్లు కార్లైల్, అడ్వెంట్ ఎస్ బ్యాంకులో 9.99 శాతం వరకు వాటాను కలిగి ఉండడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అంగీకారం తెలపడం ఇప్పుడు ఇన్వెస్టర్లకు కలిసొచ్చింది.




# ఆటోమొబైల్ టాప్ గేర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** గత నెలలో వాహన రిటైల్ విక్రయాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయని వాహన డీలర్ల పరిశ్రమ సమాఖ్య ఫాడా తెలిపింది. ప్రయాణికుల, ద్విచక్ర, వాణిజ్య వాహనాలు ఇలా అన్ని విభాగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. నవంబరులో మొత్తం వాహన రిటైల్ విక్రయాలు 26శాతం పుంజుకున్నాయని పేర్కొంది. క్రితం యేడాది ఇదే సమయంలో 18,93,647 యూనిట్లు విక్రయాలు జరగ్గా, ఈ యేడాది అది 23,80,465 యూనిట్లకు చేరినట్లు వెల్లడించింది. బిఎస్-IV నుంచి బిఎస్- VI కు మారిన 2020 మార్చి నెలకు పక్కనపెడితే, భారత వాహన పరిశ్రమ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు నవంబరులో జరిగాయి అని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. పండుగ సీజన్ ముగిసినప్పటికీ, విక్రయాలు భారీ ఎత్తున కొనసాగాయని పేర్కొన్నారు. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం అందుకు దోహదం చేసినట్లు తెలిపారు. ప్రయాణికుల వాహన విక్రయాలు 21శాతం పెరిగి 3,00,922 యూనిట్లకుచేరినట్లు సింఘానియా తెలిపారు. సరికొత్త మోడళ్ల అందుబాటులోకి రావడం, కొత్త వాహనాల విడుదల, గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడం వంటి అంశాలు విక్రయాల వృద్ధికి దోహదం చేసినట్లు పేర్కొన్నారు. కాంపాక్ట్ ఎస్‌యువి, ఎస్‌యువిల్లో పెద్ద



వేరియంట్ మోడల్ కార్ల విక్రయాలు పెరిగాయని తెలిపారు. మరోవైపు ద్విచక్రవాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 14,94,797 యూనిట్ల నుంచి 24శాతం పెరిగి 18,47,708 యూనిట్లకు చేరినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో వాణిజ్య వాహన విక్రయాలు 33శాతం పెరిగి 79,369 యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 81శాతం, ట్రాక్టర్ల అమ్మకాల్లో 57శాతం వృద్ధి నమోదైంది. వాహన తయారీ సంస్థలు ధరల్ని పెంచుతున్నాయని ఫాడా గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో కిందిస్థాయి వేరియంట్ల వాహనాలపై సంస్థలు రాయితీ ప్రకటించే అవకాశం ఉందని తెలిపింది. అలాగే సంవత్సరాంతం నేపథ్యంలో పాత స్టాక్ పూర్తి చేయడం కోసమూ కంపెనీలు ప్రయోజనాలను ప్రకటించొచ్చని అంచనా వేసింది. ఫలితంగా డిసెంబరులోనూ విక్రయాలు భారీ ఎత్తున జరిగే అవకాశం ఉందని తెలిపింది. అయితే రానున్న రోజుల్లో దిచక్ర, ఎంట్రీలెవెల్ స్థాయి వాహన కొనుగోలు భారంగా మారొచ్చని తెలిపింది.

# వాణిజ్యం

# ఎఫ్‌ఎంసిజిపై తగ్గుతున్న ఒత్తిడి: ఐటిసి సిఎండి

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఎఫ్‌ఎంసిజి రంగంపై ద్రవ్యోల్బణం పరమైన ఒత్తిడి కొద్దిగా తగ్గుతోందని ఐటిసి సిఎండి సంజీవ్ పురి తెలిపారు. ప్రస్తుతం భారీ ద్రవ్యోల్బణం కారణంగా గ్రామీణ మార్కెట్లలో అమ్మకాలు ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో మరింత మెరుగుపడనున్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల సమాఖ్య సిఐఐ నిర్వహించిన గ్లోబల్ ఎకనామిక్ పాలసీ సమ్మిట్ 2022 లో కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పురి ఈ విషయాలు వివరించారు. ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థానంలోనే ఉందని పురి చెప్పారు. గతంలో దాదాపు అయిదేళ్లలో పెరిగేంత స్థాయిలో ప్రస్తుతం చాలా మటుకు ఉత్పత్తుల ధరలు పెరిగిపోయాయని, వినియోగ ధోరణులపై ఇవి ప్రభావం చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే వర్షపాత ధోరణులను బట్టి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ మెరుగ్గానే ఉండబోతోందని చెప్పారు. మరోవైపు పెట్టుబడులకు ప్రస్తుతం స్థూల ఆర్థిక పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని పురి తెలిపారు.




## హైదరాబాద్‌కు బిల్‌గేట్స్, సత్య నాదెళ్ల

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చేయేడాది ఫిబ్రవరి 24 నుంచి 26వ తేదీ వరకు బయో ఏసియా 20వ వార్షిక సదస్సు హైదరాబాద్ వేదికగా జరగనుంది. ఈ సదస్సులో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర ఎంఎస్‌ఎంఇ విభాగంతో బయో ఏషియా భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏషియాలో అతిపెద్దదైన లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్ వేదికగా బయో ఏసియా సదస్సుకు తెలంగాణ ప్రభుత్వం యేటా నిర్వహిస్తోంది. ఆ సదస్సులో ఎంఎస్‌ఎంఇలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయిస్తారు. ఇందులో వైద్య ఉపకరణాలు, ఫార్మా స్యూటికల్స్‌తో పాటు అనుబంధ పరిశ్రమలకు చెందిన 60 ఎంఎస్‌ఎంఇలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సులో హెల్త్‌కేర్, లైఫ్‌సైన్సెస్ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలతో పాటు స్థానిక సంస్థలు భాగస్వాములుగా ఉంటున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ వెల్లడించారు. సదస్సుకు అనేక మంది నోబుల్ బహుమతి విజేతలతో పాటు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల, నోవార్టిస్ సిఇఒ వాస్ నర్సింహన్, మెడ్‌ట్రానిక్స్ సిఇఒ జపెఫ్ మార్తా వంటి ప్రముఖులు హాజరవుతున్నట్లు బయో ఏసియా సిఇఒ శక్తి నాగప్పన్ వెల్లడించారు.



## రియల్ మీ నుంచి 10ప్రో

**ముంబై, డిసెంబరు 9:** రియల్ మీ రియల్ మీ10ప్రో సిరీస్‌ను భారతదేశంలో ఆవిష్కరించింది. డేర్ టు లీప్ స్పిరిట్‌తో నంబర్ సిరీస్‌లోని ప్రతి ఉత్పత్తిలో గణనీయమైన సాంకేతిక పురోగతిని అందించడానికి కట్టుబడి ఉన్న ఎ-స్థాయి రియల్‌మీ 'స్పైర్' వ్యూహంతో రియల్‌మి తదితర దశ వృద్ధిలోకి ప్రవేశిస్తుంది. రియల్ మీ 10 ప్రొ 5జి భారతదేశపు మొదటి 2160 హెచ్‌జెడ్ పిడబ్ల్యూఎం డిమ్మింగ్‌తో ఫ్లాగ్‌షిప్-లెవల్ 120హెచ్‌జెడ్ కర్వ్ విజన్ డిస్‌ప్లేతో కూడిన సెగ్మెంట్ యొక్క మొదటి స్మార్ట్‌ఫోన్. డైమెన్సిటీ 1080 5జి చిప్‌సెట్ ద్వారా ఆధారితం, ఇది 173 గ్రాముల బరువున్న అల్ట్రా-లైట్ బాడీతో ఆకర్షనీయమైన హైపర్ స్పేస్ డిజైన్, భారత 5000ఎంఎహెచ్ బ్యాటరీ, ఫ్లాగ్‌షిప్ స్థాయి 108 ఎంపి ప్రోలైట్ కెమెరాను కలిగి ఉంది. ఇది గోల్డ్, డార్క్ మాటర్, నెవిలిబ్లూ రంగుల్లో లభ్యమవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.